# బండ నుండి నిత్యము-ప్రవహించే నీరు

ఈ ఉదయం, ప్రభువైన దేవుని సన్నిధిని బట్టి మనము కృతజ్ఞులమైయున్నాము, ఆయన మనకు చెప్పడానికి ఒక విషయమును కలిగియున్నాడని, మనము ఆయన మాటలు "విని, ఆయన ఎదుట భక్తిగౌరవముతో నడుచుకోవాలని" ఒక సందేశమును ఇవ్వడం ద్వారా ఉదయకాల కూడికను ఆయన ప్రారంభించాడు. ఆయన వాగ్దానము చేసినదానిని ఆయన చేస్తాడనే నిశ్చయత నాకున్నది. ఆయన ఎల్లప్పుడూ తన మాటను నిలబెట్టుకుంటాడు. మరియు ఈ ఉదయం నిత్యత్వమునకు ఈవలి వైపు, మనమందరము, సజీవులుగా కూడుకున్నందుకు, మనము కృతజ్ఞులమైయున్నాము, మరియు మరలా ప్రభువును ఆరాధించగలిగియుండి, మరియు ఆయన వద్దనుండి వినడానికి మనము కలిసి కూడుకున్నందుకు కృతజ్ఞులమైయున్నాము. ఆ కారణముచేతనే మనము కూడుకుంటాము, అది సరిగ్గా ఈ ఉద్దేశ్యముకొరకేయై యున్నది.

2 ఇప్పుడు, నాకు వచ్చిన ఒక ఫలానా కలనుబట్టి, నేను ఈరోజు, అనుకోకుండా, సహోదరుడు నెవిల్ దగ్గరికి దూసుకువచ్చాను. అది...నేను కలలను...నేను...నమ్ముతాను. దేవుడు కలల ద్వారా ప్రజలతో వ్యవహరిస్తాడని నేను నమ్ముతాను. మరియు మొన్న రాత్రి, నాకు చాలా అసాధారణమైన ఒక కల వచ్చింది. అదేమిటంటే, నేను ఒక కొండ ప్రక్కనుండి, ఒక ఫలానా కొండ ప్రక్కగా వెళ్తున్నాను, నేను నా——నా రాత్రి భోజనమును చేయాల్సిన ఒక భోజనశాలకు వెళ్తున్నాను. మరియు నేను గమనించినది ఏమిటంటే, నేను ఆ స్థలాన్ని సమీపిస్తుండగా, అక్కడ వారు సంగీతమును వాయిస్తున్నారు, ఒక వాయిద్య బృందమువారు, వయోలిన్లతో సంగీతమును వాయిస్తున్నారు, మరియు ప్రజలు తినుచుండగా వారిని వినోదపరుస్తూ ఉన్నారు. మరియు దాని విషయంలో నాకు నచ్చనిది ఏదో ఉన్నది గనుక, నేను దానిని దాటుకొని వెళ్ళిపోయాను. మరియు ఒక కొండ పైకి వస్తున్న ఒకరిని నేను కలిశాను. మరియు నేను చూడగా, చాలామంది ప్రజలు కొండ మీదకి ఈ భోజనశాలకు వస్తూ ఉన్నారు. అయితే నేను వారి నుండి కొంచెము దూరంగా వెళ్ళి, కుడివైపునకు, లేదా ఎడమవైపునకు తిరిగాను.

3 మరియు ఏదో ఒక విధంగా, లోయ దిగువున, నేను ఆలయమును చూడగలిగాను. నేను ఒకరి స్వరమును విన్నాను, ఇట్లు చెప్పినది, "సహోదరుడు బ్రెన్హామ్ ను ఫలానా-ఫలానా కూడలివద్ద కలుసుకో. అతడు అక్కడ ఆ కొండ దిగి వస్తున్నాడు. మరియు అతనితో ఫలానా-మరియు-ఫలానా విషయాన్ని చెప్పు." మరియు నేను ఈ ఫలానా కూడలిని చేరుకోడానికి త్వరపడ్డాను.

4 మరియు ఆ వ్యక్తి అక్కడికి వచ్చినప్పుడు, అది తన గోధుమ రంగు సూట్ ధరించిన సహోదరుడు నెవిల్ అయ్యున్నాడు, సరిగ్గా ఈ ఉదయం అతడు ఇక్కడ

కూర్చున్న విధంగానే ఉన్నాడు. మరియు అతడు ఇట్లన్నాడు, “సహోదరుడా బ్రెన్హామ్, నీవు పట్టణములో ఉండబోతున్నట్లైతే,” ఇట్లన్నాడు, “నీవు రావడం ఒక——ఒక మంచి విషయముగా ఉంటుంది, ఎందుకంటే సహోదరుడు హ్యాంక్..." ఇప్పుడు, నాకు తెలిసిన ఒకేఒక్క, హ్యాంక్ సహోదరుడు ఎవరంటే, సహోదరుడు హెన్రీ కార్ల్సన్, మేము అతణ్ణి హ్యాంక్ అని పిలుస్తాము. “నీవు కొద్ది దినములు, ఊరిలోనే లేదా పట్టణములోనే ఉండబోతున్నట్లైతే, మరి నీవు ఆలయమును ఎక్కువగా దర్శించకపోవడం, వింతగా ఉందని అతడు అనుకోవచ్చును,” అని అన్నాడు. అప్పుడు నాకు మెలకువ వచ్చింది.

5 మరియు, దాని విషయమై, నాకు కొంచెము వింతగా అనిపించింది. సంఘము కొరకు ఈ ఉదయం తాను ఏదైనా ప్రత్యేకమైనది కలిగియున్నాడేమో అని, సహోదరుడు నెవిల్ ను అడిగేవరకు, నేను వారము మధ్యలో ఆ సమయములో వచ్చి ఇబ్బంది పెట్టదలచుకోలేదు. కావున అతడు ఎప్పటిలాగే, దయగలవాడై, “వచ్చేయండి,” అని అన్నాడు. కాబట్టి, మేము వెంటనే వచ్చేశాము. నిన్న మధ్యాహ్నము ఆలస్యముగా నేను అతనికి ఫోన్ చేశాను, మరియు ఈ ఉదయం, మనలో ఎవరూ ఊహించని విధంగా వచ్చేశాము.

6 ఇప్పుడు మొదటిగా, ఒక——ఒక విధంగా నేను మీకు కొన్ని సంగతులను వివరించడం మంచిదని, నేను నమ్ముతున్నాను. నేను, చాలామందికి ఒక వింత వ్యక్తిగా, అనిపిస్తుంటాను. మరియు స్వయంగా నాకు నేనే, ఒక వింతవ్యక్తిగా అగుపిస్తుంటాను. ఎందుకంటే, నాకు సాధ్యమైనంత సమీపంగా, పరిశుద్ధాత్మయొక్క నడిపింపును వెంబడించడానికి నేను ప్రయత్నిస్తుంటాను. మరి అదే మనల్ని వింతగా చేస్తుంది, చూడండి. కొన్నిసార్లు, “నేను అటువంటి కార్యమును ఎందుకు చేశాను? నేను అసలు అటువంటి కార్యమును ఎలా చేశాను?” అని మనము——మనము కూర్చొని మరియు నిజంగా ఆలోచించేటటువంటి కార్యాలను మనము చేస్తుంటాము. మరియు సరిగ్గా మీరు చేయకూడని ఒక కార్యమును మీరు చేసారని ఆ క్షణములో మీరు అనుకోవచ్చును. అయితే మీరు కేవలం ఓపికతో ఉండి, మరియు విశ్వాసమును కలిగియుండి, దానిని చేయడానికి మిమల్ని దేవుడే నడిపించాడన్న నిశ్చయతను కలిగియుంటే, అది ఖచ్చితంగా సరిగ్గానే పనిచేస్తుందని మీరు కనుగొంటారు. చూశారా? మరియు అనేకసార్లు మనము దానిని కనుగొంటాము. మరియు సహోదరుడు నెవిల్ కూడా, అనేకసార్లు దానిని కనుగొన్నాడని నాకు తెలుసు. మరియు నాయకులు మరియు ఆత్మసంబంధమైన ప్రజలు దానిని గ్రహిస్తారు.

7 మరి కొంతకాలంగా నా జీవితంలో...నిజంగా చెప్పాలంటే, నేను బాలుడిగా ఉన్నప్పటినుండి, జఫర్సన్విల్ లో——లో నివసించాలన్న నడిపింపు నాకు అసలు ఎప్పుడూ కలుగలేదు. నేను ఇక్కడ నివసించడానికి ప్రయత్నించడమనేది, అది ఎల్లప్పుడూ పరిమళతైలములో ఒక ఈగ పడినట్లే ఉన్నది. మొదటిగా, ఇక్కడి వాతావరణము నాకు అస్సలు అనుకూలించదు. మరొక విషయం ఏమిటంటే ఇక్కడ ఆత్మీయ నిరుత్సాహము ఉన్నట్లు అనిపిస్తుంది.

8 మీరు వెనక్కి వెళ్ళి మరియు ఇక్కడ ఎక్కడైనా వెదకినట్లైతే, అది గనుక వరదలు వచ్చినప్పుడు పాడవ్వనట్లైతే, నేను మొదట పరిచర్యకు పిలువబడినప్పుడు, నేను

ఇక్కడి నుండి వెళ్ళిపోవాలని అనుకున్నానని తెలిపే, ఒక లేఖ, అక్కడ ఉంటుంది. మరియు సహోదరుడు జార్జ్ డిఆర్క్ మరియు నేను...

9 మరియు సహోదరుడు గ్రాహమ్ స్నెల్లింగ్ వాళ్ళ అమ్మ, న్యూ అల్బనీలో పెట్రోల్ బంకును నడుపుతున్న సహోదరుడు హాకిన్స్, మరియు చాలామంది ప్రజలు, ఇక్కడున్న ఒక చిన్న ప్రార్థనా కూడిక స్థలమునకు వెలుపల నన్ను కలిశారు. మరియు నేను ఇక్కడే ఉండిపోతే, ఒక—ఒక ఆలయాన్ని నిర్మించడం కోసం, తమ పిల్లల భోజన ఖర్చులను ఆదా చేసి, ఆ డబ్బును ఇస్తామని కూడా వారు చెప్పారు, తద్వారా వారిని ఒక చోటు నుండి మరొక చోటుకు తిప్పాల్సిన అవసరం ఉండదని అన్నారు.

10 ఒక బిడ్డ తన చేతిని పట్టుకొనియుండగా మరియు మరొక బిడ్డను ఆమె తన చేతితో ఎత్తుకొనియుండగా, వారు నిలకడగా ఉండి మరియు ఆరాధించడం కొరకు ఒక స్థలాన్ని కట్టడం కోసం, తన పిల్లల భోజన ఖర్చును ఆదా చేయడానికి ఆమె సిద్ధంగా ఉన్నదని, ఆ దీనమైన తల్లి చెప్పడాన్ని నేను విన్నప్పుడు, దానిని నేను తట్టుకోలేకపోయాను. కాబట్టి సహోదరుడు జార్జ్ మరియు నేను ఇరువురము కలిసి మేము ఇక్కడే ఉండి మరియు ఆలయమును నిర్మించాలని నిర్ణయించుకున్నాము.

11 మరియు ఆలయము కట్టబడినప్పుడు, అది ఎల్లప్పుడూ...నేను ఆలయమును ప్రతిష్ఠించిన ఆ ఉదయం, ఒక దర్శనము వచ్చినది, మరి అది వ్రాయబడి మరియు అక్కడ ఆ మూలరాయి మీద పెట్టబడినది, మరి పరిశుద్ధాత్మ నాతో ఇట్లు చెప్పాడు, "ఇది నీ ఆలయము కాదు." చూశారా? మరియు నా ఆలయము ఎక్కడ అని నేను అడిగాను, అప్పుడు ఆయన ప్రకాశవంతమైన నీలి ఆకాశముల క్రింద నన్ను కూర్చోబెట్టాడు. మరియు పిదప ఆయన ఇట్లు చెప్పాడు, "సువార్తికుని పని చేయుము," మరియు మొదలగువాటిని చేయుము, మీకు తెలుసు కదా. అది పుస్తకాలలో కూడా వ్రాయబడింది.

12 ఆ సంగతులన్నిటినీ కలిపి ఆలోచిస్తున్నాను. మరియు ఎక్కడైతే ఇప్పుడు సహోదరుడు ఉడ్ నివసిస్తున్నాడో, అట్టి ఆ స్థలములో ఒక రోజు నేను గడ్డిని కత్తిరిస్తున్నప్పుడు, మరి ఆ సమయములో మా అత్త-గారు అక్కడ నివసించేది; నేను ఆ వెనుకనున్న మెట్టు మీద, ఒక పాత సిమెంటు మెట్టు మీద కూర్చున్నాను, మరి అది అక్కడ మా అత్త-గారి కోసం నేను కట్టిన ఈ చిన్న స్థలమైయున్నది. మరియు ఆ సమయములో ఆమె ఒకవిధంగా సంఘముయొక్క పరిచారకురాలిగా ఉండి, దానిని చూసుకుంటూ ఉండేది. మరియు ఎవరో స్పష్టంగా మాట్లాడినట్లే, ఒక స్వరము నాతో మాట్లాడి, ఇట్లు చెప్పినది, "నీవు ఇక్కడ ఉన్నంతకాలం నేను నిన్ను ఎన్నడూ ఆశీర్వదించలేను. నీవు నీ ప్రజల నుండి మరియు ఈ స్థలము నుండి నిన్ను నీవు వేరుచేసుకోవలసియున్నది." మంచిది, నన్ను, ఒక వారము లేదా అంతకంటే ఎక్కువ రోజులు, అది నన్ను తీవ్రమైన బాధకు గురిచేసినది.

13 ఎడతెగకుండా, అన్నివేళలా, ఏదో నన్ను ఇట్లు హెచ్చరించినది, "వెళ్ళిపో, వెళ్ళిపో. పశ్చిమానికి వెళ్ళిపో. పశ్చిమానికి వెళ్తూనే ఉండు." సరి, నేను...అది ఎల్లప్పుడూ నన్ను బాధపెడుతూ ఉన్నది. మరియు ప్రతీసారి...

14 ఇప్పుడు, ఈ వారము నేను విమానంలో టూసాన్ కు వెళ్ళాలని నా మనస్సులో

స్పష్టంగా నిర్ణయించుకున్నాను, ఈ శీతాకాలం అక్కడ ఉండటానికి, అక్కడ ఒక స్థలమును అద్దెకు తీసుకోనైయున్నాను; సెప్టెంబరు ప్రారంభములో, పిల్లలను అక్కడ బడిలో చేర్పించుటకైయున్నది. నాకు ఆ స్థలము దొరికింది. అక్కడ నాకు ఒక స్థలము ప్రతిపాదించబడింది కూడా. అయితే ఏదో విషయం ఉన్నది... మరియు—మరియు ఒకవేళ నేను వెళ్ళిపోతే...

15 నేను చెప్పాలనుకుంటున్న మరొక విషయం. ఇక్కడున్న ఈ ఇల్లును, ఈ సంఘకాపరి గృహమును, ప్రస్తుతం అది ఉన్న చోట దానిని మనం కట్టడానికిముందు, అది అక్కడ కట్టబడాలని నేను కోరలేదు. నా భార్యయొక్క తల్లి వృద్ధురాలైయున్నది. మరియు ఆమె దాని గురించి ఏడ్చింది కూడా, "ఆమె వృద్ధురాలైనదని, మరియు ఆమెను సరిగ్గా చూసుకునేవారు లేకపోవచ్చని ఎరిగియుండి, నేను అసలు అమ్మని ఇక్కడ వదిలిపెట్టలేను," అని ఆమె చెప్పింది. సరి, నాకు అది అర్థమైంది. నేను అర్థం చేసుకోగలను. ఆమె తన తల్లియైయున్నది, మరియు ఆమె ఇప్పటివరకు కలిగియున్న, లేదా ఇక ఎప్పటికీ కలిగియుండబోయే ఒకేఒక్క తల్లి ఆమెయే అయ్యున్నది. కాబట్టి, నేను దానిని అర్థం చేసుకున్నాను. కాబట్టి నేను—నేను ప్రభువుకు ప్రార్థించాను, నేను ఇట్లన్నాను, "ప్రభువా, నాకు ఈ స్థలము ఇష్టం లేకపోయినా గానీ," నేను ఇట్లన్నాను, "నన్ను తృప్తిపరచుము. నీవు నన్ను ఎక్కడనుండి ఎక్కడికి వెళ్ళమని కోరినా, నేను వెళ్తాను. అయితే నేను నా భార్యను ఇక్కడనుండి దూరంగా తీసుకెళ్ళి, ఆమెకు ఎవరూ తెలియనటువంటి ఒక అపరిచితమైన ప్రాంతమునకు తీసుకెళ్ళి ఆమెను బాధపెట్టగోరడం లేదు. మరియు పిదప ఎలాగైనా, నేను ఎల్లప్పుడు వేరే స్థలములకు వెళ్ళిపోతుంటాను. ఆమెతో ఇక్కడే ఉండడానికి నాకు తృప్తినిమ్ము."

16 మరియు ఇప్పుడు, ఆమె తల్లి తీసుకొనిపోబడినప్పుడు, మరి ఆమె మహిమలోకి వెళ్ళిపోయినది, పిదప ఇప్పుడు ఇక్కడినుండి వెళ్ళిపోవాలనే ఆ ఒత్తిడి, ఇదిగో మరలా వచ్చినది, చూడండి. ఏమి చేయాలో నాకు తెలియదు.

17 మరియు ఈ మధ్యనే సహోదరులు ప్రారంభించిన ఈ సిద్ధాంతము విషయములో, పోయినసారి నేను ఇక్కడికి వచ్చినప్పుడు అది కొనసాగుతున్నంత కాలం నేను రంగం మీదకు వెళ్ళనని నేను ప్రసంగ వేదిక వద్ద నిలబడి చెప్పాను. కాబట్టి, ఆ సహోదరులు చక్కగా దానంతటినీ సరిచేసుకున్నారు. అదంతా పరిష్కరించబడినది. ఇరువై-నాలుగు గంటల్లో అదంతా ముగిసినది.

18 ఇప్పుడు అది తిరిగి నా కొరకు రంగమును తెరుస్తుంది. ఏమి చేయాలో నాకు తెలియదు. ఏ వైపుకు తిరగాలో నాకు తెలియదు. నేను ప్రభువును ఒక దర్శనము కొరకు అడిగాను. ఏమి చేయాలో నాతో చెప్పమని నేను ఆయనను అడిగాను. అయితే ఆయన నన్ను కేవలం అలాగే ఉండనిస్తున్నాడు.

19 ఇప్పుడు, నిన్న రాత్రి నేను పిల్లలందరినీ, నా భార్యను మరియు అందరినీ, ఇంటినుండి పంపిన తర్వాత, నేను ప్రభువైన దేవునికి ఒక తీర్మానమును చేసుకున్నాను. మరియు ప్రభువైన దేవునితో నేను ఇట్లు చెప్పాను, "నేను వెళ్ళే మార్గములో నీవు నన్ను ఆశీర్వదిస్తే, నేను నిన్ను సేవిస్తాను. అయితే ఎక్కడికి వెళ్ళాలో, మరియు ఎలా వెళ్ళాలో, మరియు ఏమి చేయాలో నీవు నాకు చూపించవలసియున్నది." కాబట్టి, నన్ను నేను ప్రభువునకు అప్పజెప్పుకున్నాను. పరిచర్యను మరియు సమస్తమును, నేను దానిని ప్రభువుకు అప్పజెప్పాను.

మరియు నేను ఇట్లన్నాను, "నీవు ఎక్కడ మార్గము తెరచినా, నీవు ఏమి చేసినా, ఆ మార్గములో నేను నడుస్తాను. నీవు ఒక మార్గమును కలుగజేసేవరకు, నీవు మార్గమును కలుగజేసేవరకు, కేవలం ఇప్పుడున్నట్లుగానే నేను కొనసాగుతాను." మరియు నేను మోసపరచబడకుండా ఉండునట్లు దానిని నాకు స్పష్టము చేయమని నేను ఆయనను అడిగాను, ఎందుకంటే జరుగబోతున్న ఏదో ఒక విషయముయొక్క మలుపులో మనము ఉన్నామని నేను నిజంగా నమ్ముతున్నాను.

20 ఇక్కడ సహోదరుడు నెవిల్ ద్వారా అది ప్రవచించబడటాన్ని నేను విన్నాను, లేదా దానిని చెప్పాడు మరి అది——మరి అది అతడు చెప్తున్నది ఇదివరకు వచ్చిన ఒక ప్రవచనమని నాకు తెలుసు. ఇప్పుడు, కాబట్టి, నేను మీ అందరి కొరకు ప్రార్థించాను, మరియు మీ అందరూ నా కొరకు ప్రార్థించడం నాకు అవసరము, తద్వారా నేను ఏ పొరపాటును చేయకుండునట్లు, నేను ఎక్కడికి వెళ్ళాలో, నేను ఏమి చేయాలో సరిగ్గా అక్కడికే పరిశుద్ధాత్మ నన్ను నడిపించుటకైయున్నది.

21 మీరు చూడండి, అనేకసార్లు ప్రజలు, ఒక ప్రవచనాత్మకమైన వరమంటే, దేవుడు "నేను సరిగ్గా ఇక్కడ నిన్ను తీసుకొని, మరియు దిగువున ఇక్కడ నిన్ను ఉంచుతాను. ఇప్పుడు నీవు సరిగ్గా ఇక్కడికి వెళ్ళు," అని చెప్తాడనుకుంటారు. మరి ఆయన ఆ సంగతులన్నిటినీ చెప్పడు. ఆయన చెప్పినట్లైతే, అప్పుడు మీరు ఎటువంటి జయించే శక్తిని కలిగియున్నట్లు? చూశారా? చూడండి, మీరు, ఆయన మిగతా ఎవరికంటెను మిమ్మల్ని ఎక్కువ ఒంటరిగా నిలబడనిస్తాడు. చూశారా? మీరందరూ నా దగ్గరికి వచ్చి మరియు ఫలానా విషయముల కొరకు అడుగవచ్చును, మరి ఇప్పటివరకు ఆయన మీకు జవాబునివ్వకుండా ఎన్నడూ లేడు. అది నిజము. అవును. కానీ నా కొరకు నేను ఆయనను ఏదైనా అడిగితే, మరి అనేకసార్లు ఆయన కేవలం నన్ను అలాగే వదిలేస్తాడు, చూడండి, కేవలం నన్ను అలాగే ముందుకు వెళ్ళనిచ్చి దానిలోనికి నడవనిస్తాడు.

22 ఇప్పుడు నాకు నేనుగా పరిష్కరించుకోవలసిన సంగతులను నేను కలిగియున్నాను, మరియు నేను తీసుకోవలసిన నిర్ణయములు ఉన్నాయి. మరియు ఇది చాలా కీలకమైనది, ఎంతగా అంటే నాతో మాట్లాడుచున్నది ఆయనేయన్న నిశ్చయతను నేను పొందుకునేవరకు నేను ఆ నిర్ణయమును తీసుకోలేను. మరియు నేను——నేను...ఆయన నాకు ఒక దర్శనమును ఇవ్వడు. ఆయన నన్ను కేవలం అలాగే వదిలేస్తాడు. కాబట్టి ఈ ఉదయం, నేను కేవలం, ఒక అనాధలాగా కూర్చొనియున్నాను, ఎటువైపు తిరగాలో నాకు——నాకు తెలియదు. కాబట్టి, నేను దానిని ప్రభువుకే అప్పజెప్పాను.

23 పిదప ఆ కల రావడంతో, మార్గములో ఇంకేదైనా జరిగేంతవరకు నేను ఇక్కడ ఆలయము వద్దకు తిరిగివచ్చి మరియు నెవిల్ సహోదరునికి సహాయము చేయాలని, నాకు——నాకు అనిపించింది. కాబట్టి, నేను మీతో కూడా ఉంటాను.

24 "సంఘము ఎలా అభివృద్ధి చెందుతుంది?" అని కొద్ది క్షణముల క్రితమే నేను నెవిల్ సహోదరుణ్ణి అడిగాను.

మరియు అతడు "బాగానే ఉంది," అని చెప్పాడు.

25 మరియు ఇంకను మీ మధ్య ఆత్మసంబంధమైన వరములు మరియు అటువంటివి, పనిచేస్తున్నాయని నేను విన్నాను, ప్రవచన వరములు, మరియు——

మరియు భాషలతో మాట్లాడటం, మరియు భాషలకు అనువాదమును ఇవ్వడం, మరి కొద్ది క్షణముల క్రితమే మనము దానిని విన్నాము. మరియు ఆ కార్యములు ఎంతో ఎక్కువగా, సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేస్తాయి.

26 కానీ నేను ఇట్లనుకున్నాను, బహుశా ఈ రాత్రి నేను, సహోదరుడు నెవిల్ గనుక...పరిశుద్ధాత్మ గనుక ఏదైనా ఒక భిన్నమైనదాని వద్దకు మనల్ని నడిపించకపోతే, ఈ రాత్రి నేను ఒక...మీరంతా, ఈ ఉదయం మీరు వెళ్ళడానికి ముందు, మీరు ఒక ప్రశ్నను వ్రాసి మరియు వాటిని ఇక్కడ ఉంచవలసిందిగా కోరుతున్నాను, మీ మనస్సులో ఉన్న ఏదైనా ప్రశ్నను వ్రాయండి, తద్వారా సంఘము ఏమి ఆలోచిస్తున్నదో మేము కనుగొనుటకైయున్నది. ప్రజల హృదయములలో ఏమున్నదో కనుగొనడానికి అది సంఘకాపరులకున్న ఒక మార్గమైయున్నది. మరియు మీలో ప్రశ్న ఉన్న ప్రతీ ఒక్కరూ, దానిని వ్రాసి మరియు దానిని ఇక్కడ ఉంచండి. ఈ ఉదయము దానిని వ్రాయడానికి మీ దగ్గర ఒక కాగితము లేనట్లైతే, ఈ రోజు రాత్రి, త్వరగా దానిని వ్రాసి ఇవ్వండి. తద్వారా, నేను వాటిని పరిశీలించి మరియు లేఖనానుసారంగా మీకు సమాధానమిచ్చుటకు, వాటి కొరకు, అవసరమైనంత ఎక్కువ సమయమును నేను కలిగియుండగోరుతున్నాను.

27 పిదప ప్రభువు చిత్తమైతే, అది దేవుని చిత్తమైనట్లైతే, ప్రకటనలోని... ఏడు ముద్రలపై నేను మీతో మాట్లాడగోరుతున్నానని, ఈ మధ్యనే నేను ఇక్కడ ఒక ప్రకటన చేశాను. ఇప్పుడు మనము...ఆ ముద్రలను చూడటానికి, ప్రకటన గ్రంథము 6వ అధ్యాయము నుండి, ఆ—ఆ 19వ అధ్యాయము వరకు అవసరమౌతుంది గనుక, ఈ సంవత్సరము నేను ఆ ముద్రలన్నిటినీ మాట్లాడలేకపోవచ్చును. కానీ వాటిలో మొదటి మూడు లేదా నాలుగు ముద్రలను మాత్రం, ఒక్కో రాత్రిలో ఒక్కో ముద్ర చొప్పున వివరించవచ్చని, నేను అనుకుంటున్నాను.

28 ఇప్పుడు, చూడండి, ప్రకటన గ్రంథములో మనము ఎక్కడైతే ఆగామో, సంఘము మహిమలోకి కొనిపోబడిన ఆ చోట, మనము గ్రహించినట్లైతే, పిదప ఆ మిగతాదంతా అసలు సంఘముతో కాదు గానీ, యూదులతో వ్యవహరించడమైయున్నది. అది యూదా దేశముతో వ్యవహరించడమైయున్నది. కాబట్టి సంఘము ఎత్తబడటం జరిగిన దగ్గర నుండి, మనము వెనక్కి రావలసియున్నది, మరియు...ఆ ముద్రల సమయములో ఏమి జరుగుతుందన్నదానిని, మరియు అన్యసంఘము యొక్క సమయాన్ని మనము ఇక్కడ చూస్తాము. మరి సంఘము వెళ్ళిపోయియుండగా; మరియు ఇశ్రాయేలు దేశముతో వ్యవహరించడం జరుగుతుంది, మరి అది తిరిగి వచ్చి మరియు అది వారిని విడిచి వెళ్ళిన సమయమునుండి ఇశ్రాయేలును, ఆధునిక కాలమునకు తీసుకువస్తుంది; మరియు రాబోవు మెస్సీయాను, వారు మెస్సీయాను స్వీకరించేదానిని చూపిస్తుంది.

29 ఇప్పుడు, మీకది అర్థమైందా? సంఘము పైకి తీసుకొనిపోబడినది. దేవుడు మొదటిగా సంఘముతో వ్యవహరించాడు, సంఘ కాలములు. మనము వాటిని చూశాము. పిదప సంఘము మహిమలోనికి తీసుకొనిపోబడినది. అప్పుడు పరిశుద్ధాత్మ తిరిగివెళ్ళి మరియు ఒక దేశముగా, ఇశ్రాయేలును పట్టుకుంటాడు.

మరియు పెండ్లి విందు జరుగుతుండగా, దానిని ఇంతవరకు తీసుకొనివస్తాడు, మరియు పిదప ఆ సమయముయొక్క ముగింపున వారిని మరలా తిరిగి తీసుకొనివస్తాడు. సమయం వచ్చినప్పుడు, దానిని గీసి మరియు దానిని బోధించగలుగుటకు, నేను నా నల్ల బోర్డును ఇక్కడ పెడతాను. పిదప ప్రభువు వధువుతో తిరిగివస్తాడు, మరియు ఇశ్రాయేలు ఆమెను చూస్తుంది. మరియు, ఓ, అది ఎంత అద్భుతమైన సమయముగా ఉంటుందో!

30 ఇప్పుడు, మనము దీనిని సరిగ్గా ముడివేయడానికి ముందు, వేదపండితులకు మరియు అనేకులకు, మరియు కాలములగుండా ఉన్న ఉపదేశకులకు, మరియు చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రజలకు మరియు దీనిని వినడానికి వస్తున్న ప్రజలకు అడ్డంకిగా ఉన్న ఒక గొప్ప పాఠము ఉన్నది, అది, దానియేలు డెబ్బది వారములు అయ్యున్నది. మనము...వధువును మరియు ఇశ్రాయేలును దానియేలు డెబ్బది వారములతో ముడివేయకుండా మనము ప్రకటనలో ఇంకెంతమాత్రము ముందుకు వెళ్ళలేము. మరియు ప్రభువు చిత్తమైతే, ఈ డెబ్బది వారముల మీద మాట్లాడటానికి, భవిష్యత్తులో ఆయన నాతో మాట్లాడితే...లేదా డెబ్బది వారములు కాదు గానీ, చివరి ఏడు ముద్రల మీదనైయున్నది. అప్పుడు వచ్చే ఆదివారము, నేను దానియేలు డెబ్బది వారములను తీసుకోడానికి ప్రయత్నిస్తాను, ప్రభు చిత్తమైతే, వచ్చే ఆదివారము. మరియు పిదప, ఆయన మనల్ని నడిపిస్తే, వేరే వాటిమీద ప్రారంభించడానికి, అది మనకు దారిని తెరుస్తుంది. సరి, అక్కడనుండి మనము కనుగొంటాము.

31 సహోదరుడు నెవిల్ మరియు నేను కలిసి దీనిమీద పనిచేస్తుంటాము, మరియు ప్రజలయొక్క ప్రయోజనం కొరకు మేము చేయగలిగే ప్రతిదానిని చేస్తుంటాము.

32 ఇప్పుడు, తిరిగి వచ్చిన ప్రతిసారి, మేము రోగుల కొరకు ప్రార్థిస్తాము, దానిని చేయడానికి మేము ఎల్లప్పుడూ సంతోషిస్తాము. మరియు నేను దాదాపు ప్రతీ కూడికలో దానిని చేస్తాను, ప్రజలు అనారోగ్యముతో ఉన్నారంటే, వారి కొరకు ప్రార్థిస్తాను.

33 ఇకమీదట ఎటువంటి వివేచనను కలిగియుండాలని నేను కోరడంలేదు. చూడండి, ఇప్పుడు ఏమి జరిగిందో వినండి. నేను ప్రయత్నించాను. మరియు నేను తప్పులు చేశానని నాకు తెలుసు; కానీ నేను దేవునికి, అన్నివేళలా, దేవునికి ఎంతో దగ్గరగా జీవించడానికి ప్రయత్నించాను, మరి ఆ విధంగానే ఈ దర్శములు కలుగుతాయి, అవి ఆ విధంగానే కలుగుతాయి. చివరికి ప్రజలు తమ వస్తువులను పోగొట్టుకున్నప్పుడు, మరి నాకు ఫోన్ చేసి, అవి ఎక్కడున్నాయో అడగడానికి, ప్రభువుకు ప్రార్థించమని నన్ను కోరుతారు. ఎలాగంటే యెష్షయి గాడిదలను పోగొట్టుకున్నప్పుడు, మరి ప్రవక్త ఎక్కడున్నాడో కనుగొనడానికి ఆ అబ్బాయిలు వెళ్తారు, మరియు ఆ గాడిదలు ఇంటికి తిరిగి వెళ్ళినవని అతడు వారితో చెప్తాడు. అటువంటివి జరుగుతాయి, అది పూర్తిగా మంచిదే. కానీ అది చాలా ఎక్కువైపోయింది, అనేకమంది ప్రజలు...కేవలం ఇటువంటి ఒక ప్రాంతములో మాత్రమే కాదు గానీ; అది ప్రపంచ-వ్యాప్తంగా జరుగుతున్నది, చూడండి. కాబట్టి అది అసలు, అది నన్ను అసలు ఎంతో చీల్చివేస్తుంది, మరియు ఎల్లప్పుడూ ఒత్తిడికి గురిచేస్తుంది, చివరికి అది ఎటువంటి స్థితికి వచ్చిందంటే...

34 మరదియే, ఆ సహోదరులు, నేను శరీరధారియైన ప్రభువైన యేసుక్రీస్తును అనే ఆ సిద్ధాంతమును ప్రారంభించేలా చేసినది. మరియు అది అసలు పరిచర్యను ముక్కలు ముక్కలుగా చీల్చివేస్తుందని, మరియు క్రీస్తుమీదకు మరియు ప్రతిదానిమీదకు నిందను తెస్తుందని మనకు తెలుసు. చూశారా? కాబట్టి ఆ కారణంచేతనే, వెంటనే దానిని ఆపివేయడానికి, అది దేవునియొద్ద నుండి వచ్చినది కాదని, అది దయ్యము నుండి వచ్చినదని వారికి చూపించడానికి, నేను వారికి ఒక పెద్ద కుదుపును ఇవ్వాల్సివచ్చినది. చూశారా? మరియు వారు మంచి ప్రజలైయున్నారు. మరియు ఆ ప్రజలు దేవుని ఆత్మచేత తిరిగి జన్మించినవారని అది చూపించినది, ఎందుకంటే, లేఖనము ద్వారా వారు సత్యాన్ని చూసినప్పుడు, వారు ఖచ్చితంగా, చూడండి, వెంటనే, దేవునియొద్దకు తిరిగివచ్చారు. కాబట్టి, ఆ ప్రజలతో ఏదో చేయడానికి ప్రయత్నించినది సాతానుడే అని అది చూపించినది; వారంతా దైవభక్తిగల, క్రైస్తవ ప్రజలైయున్నారు.

35 మరియు వారిలో అనేకులు, "సహోదరుడా బ్రెన్హామ్, మాకు ముందెన్నడూ ఉన్నదానికంటే ఇప్పుడు నీపై ఇంకా ఎక్కువ నమ్మకం కలిగింది" అని చెప్పేలా చేసింది.

36 ఎందుకంటే చూడండి, ఏంటి, దేవుడు నాకు అనుగ్రహించిన ఆ వరముతో, దానితో నేను ఏమి చేసియుండగలిగేవాణ్ణి? దేశాన్ని, లేదా, ప్రజలను నా కాళ్ళ దగ్గర పడవేసుకొనియుండవచ్చును. మనము *ఒక దేశము* అని చెప్పేది, బయట ఇక్కడున్న ఈ "కాస్మోస్" కాదు, ఆ—ఆ ఫిరంగులకు బలయ్యేవారు మరియు అటువంటివారు కాదు. నా భావము ఏమిటంటే క్రైస్తవులు, నిజమైన విశ్వాసులు, వారే మీగడవంటివారు... మనము ఒక దేశము గురించి మాట్లాడినప్పుడు, మనము "తిరిగి-జన్మించిన ప్రజల" గురించి బోధిస్తాము, దేశము అని మనం మాట్లాడేది, వారి గురించేయైయున్నది. మనము జీవిస్తున్న ఈ లోకములోని మురికితో మరియు చెత్తతో ఎంతగానో నిండిపోయి, బయట ఇక్కడున్న అందరి గురించి కాదు, వారు—వారు కేవలం తిరిగి భూమిలోకి వెళ్ళబోతున్న ధూళియైయున్నారు. నేను తిరిగి-జన్మించిన క్రైస్తవుల గురించి మాట్లాడుతున్నాను, నిజమైన క్రైస్తవులైన ప్రజల గురించి మాట్లాడుతున్నాను.

37 ఒక విషయము గురించి ఒక వ్యక్తి మరలా నాతో వాదన పెట్టుకోవాలని నేను ఎదురుచూస్తున్నాను. ఈ మధ్యనే ఒకతను నా దగ్గరికి వచ్చి, ఇట్లన్నాడు, "క్రీస్తు తన ఉమ్మిని, నేల మీద ఊసి, మరియు దానితో ఒక కేకువలె చేసి మరియు దానిని ఎవరో కన్ను మీద కొట్టడం, అసలు ఆ ఆలోచనే ఎంత చెండాలంగా ఉన్నదో." ఇంకా ఇట్లన్నాడు, "అతడు తన నోటినుండి వచ్చే ఉమ్మిని, ఊయడమనేది, అది ఎంత చెత్తగా, మురికిగా ఉన్నదో! మట్టిలో ఉమ్మివేసి, మరియు మట్టి కేకులను చేసి మరియు దానిని ఒక వ్యక్తియొక్క కన్నుల మీద పెట్టడం, అది ఎంత అపరిశుభ్రమైనదో."

నేను ఇట్లన్నాను, "కానీ అతడు కంటిచూపుతో తిరిగి వచ్చాడు." చూడండి, విషయం అదే.

38 మరియు అదే వ్యక్తి! వారు పైన ఇక్కడ, నేను ఉండే స్థలము దగ్గర, ఒక నగ్నత్వపు శిబిరమును, మీకు తెలుసు కదా, ఒక స్విమ్మింగ్ పూల్ ను

ఏర్పాటుచేశారు. మరియు——మరియు అక్కడికి వెళ్ళి మరియు ఆ పూల్ లో ఈత కొట్టడానికి ఆ వ్యక్తి తన పిల్లలలో ప్రతీ ఒక్కరికి టికెట్టు తీసుకున్నాడు. మరియు ఆ పూల్ లోనికి, అతడు మరియు అతని భార్య కూడా వెళ్తారు. నా సహోదరీలారా, నన్ను మన్నించండి. కానీ ఆ స్త్రీలు దానిలో ఈత కొడుతుంటారు, ప్రతీ రోజు, వారు దాదాపు వంద, లేదా, రెండువందల మంది వెళ్తుంటారు; స్త్రీలు వెళ్తుంటారు, ఆ చెత్త మరియు అటువంటివన్నీ ఉంటాయి, మరియు ఈనాటి స్త్రీలు ఎలాగుంటారో తెలుసు కదా, మరి ఆ నీళ్ళలో స్నానము చేస్తూ, ఆ చెత్త మరియు మురికి వారి నోటిలోకి వెళ్తుండగా, దానిని మింగుతూ ఊస్తూ ఉంటారు. అతడు నాతో వాదనకు రావాలని నేను కోరుతున్నాను, చూడండి.

39 వారు ఇట్లన్నారు, "ఒకవేళ——ఒకవేళ క్రీస్తు గనుక ఈనాడు జీవిస్తున్నట్లైతే, అటువంటి ఒక అపరిశుభ్రమైన పని చేసినందుకు వారు అతణ్ణి అరెస్టు చేసియుండేవారే."

40 మరి దాని సంగతేమిటి? నేను ఏమి చెప్తున్నానో మీరు పట్టుకుంటున్నారని నేను నిశ్చయంగా చెప్పగలను. వారు నేరుగా ఆ పూల్ లోకి వెళ్తారు, మరియు వారిలో అనేకమంది ఆ రోగాలతో, సిఫిలిస్ వ్యాధితో, గనోరియా వ్యాధితో, మరియు మిగతా రోగాలన్నిటితో, నేరుగా దానిలోకి వెళ్తారు. మరియు కేవలం నోటితో ఉమ్మివేస్తూ, మరియు అటువంటివన్నీ చేస్తూ, మరియు దానిలో ఆ విధంగా స్నానమాడుతూ ఉంటారు. మరి అది పరిశుభ్రతా, అవునా?

41 కాబట్టి, ఓ, మై, సహోదరుడా, సహోదరీ మనము జీవిస్తున్న ఈ దినము ఎటువంటిది కదా! ప్రభువు రాకడకు సమయమైనది! మరియు సంఘముకు ఒక్కటే నిరీక్షణ ఉన్నది, మరియు అది ప్రభువుయొక్క రాకడయైయున్నది.

42 మంచిది, నేను ఆ సంగతులను ఆపలేను; ఆపవలసిన అవసరమూ లేదు. అవి ఇక్కడ జరుగుతాయని బైబిలు ముందుగానే చెప్పినది. నేను వాటిని ఆపలేను. అయితే తీర్పు సమయము వచ్చినప్పుడు, నేను వాటికి వ్యతిరేకంగా ఉన్నానని, నా స్వరము పరలోకములోని రికార్డులో ఉండాలని నేను కోరుతున్నాను. నేను వాటికి వ్యతిరేకంగా ఉన్నాను.

43 ఈ బైబిలు గ్రంథము దేవునియొక్క వాక్యమైయున్నదని నేను ఇంకను నమ్ముతున్నాను. అలాగైతే దానికి విరుద్ధంగా ఉండి, దానిని ఆపగలిగేది, ప్రపంచములో ఏదియు లేదు. అయితే ఇక్కడున్న ఈ బైబిలు, ఇది సత్యమైయున్నది, ఇది దేవుని వాక్యమైయున్నది. కాబట్టి మనం మన——మన——మన తెరచాపలను లాగి, విశ్రాంతి అనబడే ప్రశాంతమైన ఒడ్డున లంగరు వేసుకుందాము. మరియు——మరియు రేపు మనము ఇంకెక్కడికైనా ప్రయాణము చేద్దాము, కానీ ఇప్పుడైతే మనము లంగరు వేసుకొని మన పరలోకపు తండ్రి తన వాక్యము ద్వారా మనతో మాట్లాడుతుండగా, ఆయన స్వరమును విందాము, ఈ రోజు, ఆయన మాట్లాడుతాడని మనం నమ్ముతున్నాము.

44 మరియు ఈ రాత్రి, ఇప్పుడు, మీరు దేని గురించి ఏ చిన్న ప్రశ్నను కలిగియున్నారో దానిని వ్రాసి ఇవ్వండి. ఇప్పుడు, ఒకరికి హాని కలిగించేలాంటిది కాదు. మీరు అలా చేసినట్లైతే, అప్పుడు అది...అసలు ముందుగా నేనే, దానికి జవాబునివ్వను, చూడండి. కానీ మీరు, వేరే-ఏదైనా అడగండి, ఉదాహరణకు

ఇటువంటిది, "సరి, ఇప్పుడు, నేను ఒక ఫలానా పని చేస్తే, మరి మనం దీనిని చేయాలని దేవుడు చెప్తున్నాడా?" లేదా, మీకు తెలుసు కదా, మీ హృదయములో ఉన్న చిన్న ప్రశ్నలను అడగండి. లేదా, "సహోదరుడా బ్రెన్హామ్, మాలో వరములు పనిచేస్తున్నాయి, మరి మేము దానిని ఈ విధంగా ఉపయోగించాలా లేదా ఆ విధంగా ఉపయోగించాలా? లేదా, మేము ఏమి చేయాలి?" లేఖనములోనుండి నేను మీకు జవాబు ఇవ్వగలిగే వంటివి అడగండి, మీరు చూడండి. ఏదైనా చిన్నది వ్రాయండి. నేను సంతోషిస్తాను. మరియు ఏమీ లేకపోతే, అప్పుడు ప్రభువు చిత్తమైతే, నేను ఏదో ఒక విధమైన అంశమును తీసుకొని, మరియు ఈ రాత్రి మీకు బోధిస్తాను. ఇది ఆదివారమైయున్నది, మరియు నేను...

45 పోయిన ఆదివారము నేను సహోదరుడు కాబల్ వాళ్ళ ఇంటికి బయలుదేరాను. మరియు నాకు ఈ చర్చీ గంట శబ్దం వినిపించింది, మరియు నేను అసలు పెరడులో అటు ఇటు తిరిగాను. నేను ఉండలేకపోయాను. అంతే. మీరు ఇక్కడ ఉండటం నాకు వినిపించినది, కాబట్టి నేను—నేను—నేను ఇక్కడికి రావాల్సివచ్చినది.

46 కాబట్టి ఇప్పుడు మనం మన తలలు వంచి మరియు ఒక చిన్న ప్రార్థనలో, మన సృష్టికర్తతో మాట్లాడుదాము. ఎవరైనా ఒక ప్రత్యేక విన్నపమును కలిగియున్నారా? కేవలం మీ చేతులను పైకెత్తండి, కేవలం ఇట్లు చెప్పండి, "నేను..." కేవలం దానిని తెలియజేయండి. మీ హృదయములో ఏమున్నదో దేవుడికి తెలుసు. ఇప్పుడు కేవలం మీ విన్నపమును మీ మనస్సులో ఉంచుకోండి.

47 మహా పరిశుద్ధుడవైన దేవా, నీ మనస్సులోని ఆలోచనల ద్వారా, నీ నోటి మాట ద్వారా భూమ్యాకాశములను సృజించినవాడా, నీవు మా కొరకు చేసిన సమస్తమునకై నీకు కృతజ్ఞతలు చెల్లించడానికి, మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా, మేము నీ సన్నిధిలోనికి వస్తున్నాము. మరియు ప్రభువా, మేము ఎక్కడ నిలబడియున్నాము అనేదానిని ఎరిగియున్నందుకు, ఈ ఉదయం మేము ఏ స్థానములో ఉన్నాము అనేదానిని, కాలముయొక్క చరిత్రను, మరియు రాబోయే భవిష్యత్తును ఎరిగియున్నందుకు, ఈ ఉదయం, మేము నీకు ఎంతో కృతజ్ఞులమైయున్నాము. మేము దేవుని కృప ద్వారా, కల్వరి రక్తములో కడుగబడ్డామని, ఈ రోజు ఎరిగియున్నాము, ఆయన ఈ రోజు వచ్చునట్లైతే ఆయనను కలుసుకోవడానికి, మేము మా హృదయములలో విశ్వాసముతో, సిద్ధంగా ఉన్నామని ఎరిగియున్నాము. "ప్రభువైన యేసూ, రమ్ము," అని మేము చెప్తాము.

48 మరియు పాపము కుప్పగా పెరిగిపోవడాన్ని మేము చూస్తున్నాము, ఎంతగా అంటే లోకము పాపముయొక్క ప్రభావము క్రింద తూలుతున్నట్లు అగుపిస్తున్నది. మద్యపానం మరియు జూదమాడటం, మరియు విచ్చలవిడితనం, మరియు దిగంబరత్వము, మరియు, ఓ దేవా, ప్రజలయొక్క అసభ్యత, మురికి మరియు చెత్త ఎంతగా పెరిగిపోయిందో. మరియు వారు, ప్రభువా, వారు కేవలం గ్రహించగలిగితే బాగుండును! ఆ చిన్న భక్తిహీనమైన వస్త్రములతో ఆ విధంగా వస్త్రధారణ చేసుకొని, మరియు వీధులలోకి వచ్చే ఆ ప్రజలు, వారు కేవలం పురుగులని మరియు ధూళియని, వారెంతగానో మహిమపరుస్తున్న ఆ శరీరమును బహుశా ఒక వారములో పురుగులు తింటూ ఉండవచ్చని వారు

గ్రహిస్తున్నారా? పసరపురుగులు దానిని తినివేస్తాయని వారు గ్రహిస్తున్నారా, మరియు వారి అంతరాత్మ ఆవలిన ఒక నిత్యత్వములో దేవుడు లేక, క్రీస్తు లేక, ఒక నిరీక్షణ లేక, తీవ్రమైన నిరాశలో మునిగిపోతూ, కేవలం ఆయనయొక్క రాకడలో నిర్మూలించబడటానికి వేచియుంటుందని గ్రహిస్తున్నారా? ఓ దేవా, వారు ఎదుర్కోబోతున్న ఈ ప్రమాదము గురించి మేము ప్రతీ ఆత్మను హెచ్చరించునట్లు, మాకు హెచ్చరిక స్వరములను అనుగ్రహించుము.

49 ఈ రోజు మాతో ఉండుము. మేము "జ్ఞానము కలిగిన నిర్మాణకులుగా," ఉంటామని, మేము "ఈ సమూహమునకు కాపరులుగా" ఉంటామని, ఒకసారి ప్రసంగిలో సొలోమోను చెప్పినట్లు, మాకు "బుద్ధిగల మాటలను" దయచేయుము. మరియు, ప్రభువా, చెప్పడానికి మేము పదములను వెదకుచుండగా, అవి——అవి మహోన్నత కళాఖండములుగా ఉండి ఈ ఉదయం ఇక్కడ ఎంతో అవసరతతో ఉన్న హృదయాన్ని పట్టుకుంటాయని మేము ప్రార్థిస్తున్నాము.

50 ఈ రోజు మేము వచ్చి మరియు ఈ వేడి గదిలో కూడుకున్నది, కేవలం కనబరచుకోడానికి కాదు, కానీ మేము నిన్ను ప్రేమిస్తున్నాము గనుక, మరియు నీ మాటలను వినాలని కోరుతున్నాము గనుక మేము ఇక్కడికి వచ్చాము. మేము ప్రేమించే మా ప్రియుడవు నీవే, మరియు నీ నుండి వచ్చే మాటలను వినాలని మేము కోరుకుంటున్నాము. ఇదివరకే మేము విన్నవాటిని బట్టి మేము కృతజ్ఞులమైయున్నాము. అది మా మనసులలో ఎంతోకాలం ఉండిపోతుంది. ఇప్పుడు మీదటికి, మేము నీపై ఆధారపడుచుండగా, ఈ రోజు నీవు మా కొరకు కలిగియున్న భాగమును మాకు దయచేయుము. మేము దీనిని యేసు నామములో, మరియు ఆయన నిమిత్తము అడుగుచున్నాము. ఆమేన్.

51 ఇప్పుడు అది...[ఒక సహోదరి భాషలలో మాట్లాడుచున్నది, ఒక సహోదరుడు అనువదించుచున్నాడు——సంపా.]

52 ఆత్మ నుండి వచ్చిన ఈ హెచ్చరికలను బట్టి మనము కృతజ్ఞులమైయున్నాము, బహుశా ఈ రోజు పరిశుద్ధాత్మ మనతో మాట్లాడబోయే మాటలను గమనించమని అవి మనకు చెప్తూ మరియు మనల్ని హెచ్చరిస్తున్నాయి. మరియు ఆయన మనకొరకు అసలు ఏమి దాచియుంచాడో మనకు తెలియదు, అయితే ఆయన తీసుకురాబోతున్నది తప్పకుండా ఏదో ఉండవలసియున్నదని మనము ఎరిగియున్నాము. బహుశా మీ మనస్సులో ఏదైనా ప్రశ్న ఉండవచ్చును, మరి ఆయన దానిని అక్కడనుండి మాట్లాడవచ్చును. ఆయన దానిని ఈ ఉదయం వర్తమానము ద్వారా చెప్పవచ్చును. ఆయన దానిని ఈ రాత్రి కూడికలో మాట్లాడవచ్చును. ఆయన, ఈ రోజంతటిలో, వారు ఆ మాటలను గ్రహించాలని, ఎవరినో హెచ్చరించడానికి ఆయన ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది.

53 ఇప్పుడు వ్రాయబడిన వాక్యమును తెరవడానికి, ఆదివారపు బడిపాఠము కొరకు, మనము నిర్గమకాండములోనికి వెళ్దాము.

54 మీరు బాప్తిస్మపు కార్యక్రమమును కలిగియున్నారా? [సహోదరుడు నెవిల్ ఇట్లు చెప్తున్నాడు, "లేదు, ఈ సాయంకాలము ఆరు గంటలవరకు లేదు."——సంపా.] లేదు. ఈ మధ్యాహ్నము ఆరు గంటలకు బాప్తిస్మపు కూడిక ఉంటుంది.

55 మనము నిర్గమకాండము 17వ అధ్యాయమునకు వెళ్ళి, మరియు ఆ——ఆ 5వ వచనముతో ప్రారంభిద్దామని, నేను నమ్ముతున్నాను, నిర్గమకాండము 17వ అధ్యాయములోని 5వ మరియు 6వ వచనములు.

*అందుకు **యెహోవా**, నీవు ఇశ్రాయేలీయుల పెద్దలలో కొందరిని తీసికొని, ప్రజలకు ముందుగా పొమ్ము; మరియు నీవు నదిని కొట్టిన, నీ కఱ్ఱను, నీ చేతపట్టుకొని పొమ్ము.*

*ఇదిగో, అక్కడ హోరేబులోని బండమీద...నేను నీకు ఎదురుగా నిలిచెదను; మరియు...నీవు ఆ బండను కొట్టగా, ప్రజలు త్రాగుటకు దానిలోనుండి నీళ్ళు బయలుదేరునని, మోషేతో సెలవిచ్చెను. మరియు మోషే ఇశ్రాయేలీయుల పెద్దల కన్నుల యెదుట అట్లు చేసెను.*

56 ఇప్పుడు నేను దీనిని ఒక చిన్న ఆదివారపు బడిపాఠము అని చెప్పాల్సివస్తే, నేను దీనిని ఈ ఉదయకాలపు పాఠమునకు ఒక అంశముగా తీసుకోగోరుతున్నాను, *బండ నుండి నిత్యము-ప్రవహించే నీరు.*

57 ఇశ్రాయేలు ఎల్లప్పుడూ సంఘానికి ఒక చారిత్రాత్మికమైన మాదిరిగా ఉండియున్నదని మనకు తెలుసు. ఎందుకంటే, వారు ఐగుప్తు నుండి బయటకు వచ్చేవరకు ఇశ్రాయేలీయులు దేవుని ప్రజలైయున్నారు, మరియు పిదప వారు మిగతా ప్రపంచము నుండి వేరుచేయబడ్డారు గనుక వారు దేవునియొక్క సంఘమయ్యారు.

58 మరియు మనము కూడా ఈ మిగతా ప్రపంచమంతటి నుండి వేరుచేయబడినప్పుడు, అప్పుడు మనము సంఘము అవుతాము. అయితే మనము ఈ మిగతా ప్రపంచముతో అల్లుకుపోయి ఉన్నంతకాలము, మరప్పుడు మనము సంఘములో లేనట్లే. ఇప్పుడు అది చాలా లోతుగా వెళ్తుందని, దాని స్థానమునకు చేరుతుందని నేను నమ్ముతున్నాను. చూడండి, మనము లోకము నుండి వేరవ్వనంతవరకు మనము సంఘము కాదు. మనల్ని మనం వేరుచేసుకొని, అపవిత్రమైన ప్రజల మధ్యనుండి బయటకు వచ్చి, వారితో వ్యవహరించకుండా, వారి పాపములలో పాలివారము కాకుండా ఉండటం. అవిశ్వాసులతో విజోడుగా ఉండకండి, కానీ మిమ్మల్ని మీరు లోకపు కార్యముల నుండి వేరుచేసుకోండి.

59 మరి ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్నప్పుడు, వారు దేవుని ప్రజలైయున్నారు. పిదప వారు బయటకు పిలువబడినప్పుడు, లేదా బయటకు వస్తూ, నిర్గమమును కలిగియున్నప్పుడు, అప్పుడు వారు సంఘము అని పిలువబడ్డారు, ఎందుకంటే వారు మిగతా ప్రపంచం నుండి తమనుతాము వేరుచేసుకున్నది అప్పుడేయైయున్నది.

60 మరియు అసలు సంఘము అన్న పదానికే "బయటకు పిలువబడినవారు," అని అర్థము. నిర్గమము, "బయటకు వచ్చుట." క్రైస్తవులుగా, మనలో ప్రతీ ఒక్కరము, మన జీవితములో ఒక నిర్గమమును కలిగియున్నాము. మనం ఒకప్పుడు ఎవరితోనైతే సహవాసం చేశామో అటువంటి మన సహచరుల నుండి బయటకు పిలువబడి, ప్రజల నుండి బయటకు పిలువబడి, మరియు ఒక ప్రత్యేకమైన ప్రజలముగా మారిన ఒక సమయమును మనము కలిగియున్నాము,

భిన్నముగా ప్రవర్తించినట్టి మరియు భిన్నముగా మాట్లాడినట్టి ఒక ప్రత్యేకమైన ప్రజలతో నడవటానికైయున్నది. అది మన జీవితంలో ఒక నిర్గమమైయున్నది.

61 దేవుడు వారిని బయటకు పిలిచినప్పుడు, ఇశ్రాయేలు మనకు చక్కని మాదిరిని ఇచ్చినది. వారు ఒక నిర్గమమును కలిగియున్నారు, మరియు ఈ——ఈ లోక ప్రజల మధ్య నుండి బయటకు వచ్చారు, మరియు దేవునికి, ప్రత్యేకపరచబడిన దేశముగా, ఒక ప్రత్యేకమైన ప్రజలుగా మారినారు. వారు కరుణాపీఠము యొక్క నీడల్లో నడిచారు. వారు ఆ గొప్ప అగ్నిస్తంభము ద్వారా జీవించారు మరియు నడిచారు. మరియు దేవుడు వారిని ఐగుప్తు నుండి, ఆయన వాగ్దానము చేసిన దేశమునకు తీసుకువచ్చాడు.

62 మరియు, ఈ నిర్గమములో, వారికి ఒక ఆత్మీయ నాయకుడు ఇవ్వబడినాడు, ఒక నాయకుడు, మరది మోషేయైయున్నాడు, ఒక గొప్ప అభిషేకించబడిన ప్రవక్త మరి అతడు ఒక——ఒక గొప్ప వ్యక్తియైయున్నాడు. అతడు ఒక దైవభక్తిగల వ్యక్తియైయున్నాడు, అతడు ఒక దైవభక్తిగల మనిషిగా పుట్టాడు. అతడు తన తల్లిగర్భములో ఉండగనే, ఆ సమయము కంటేముందే దేవుడు అతణ్ణి పిలిచాడు; ఆ తరమునకు ఒక నాయకుడిగా ఉండటానికి, ప్రజలకు ఈ నిర్గమాన్ని తీసుకురావడానికి, దేవుడు అతణ్ణి జగత్తుపునాదికి ముందే నియమించాడు.

63 ఇక్కడ కొంత కాలం క్రితం, ఇక్కడ ఆలయములోని చిన్న పిల్లలతో నేను మాట్లాడాను, మరియు వారి కొరకు ఒక చిన్న ప్రసంగమును చెప్పాను; మరియు ప్రజలను విడిపించే విషయంలో, ఏదైనా చేయడానికి, యోకెబెదు, ఆమె ఎలా ప్రార్థించినదో, ఆమె మరియు మోషే తండ్రియైన అమ్రాము ఎలా ప్రార్థించారో చెప్పాను, లేదా ఒక చిన్న ఉదాహరణను ఇచ్చాను. మరియు దేవుడు నిలబడి, లేదా ఒక దేవదూత నిలబడి, ఉత్తరము వైపుకు చూపిస్తూ, మరియు ఏమి జరగబోతున్నదో అతనికి చెప్పినటువంటి దర్శనమును అమ్రాము చూశాడు. మరియు ఆ చిన్న మోషే జన్మించాడు. మరియు వారు రాజుయొక్క ఆజ్ఞలకు గానీ, బెదిరింపులకు గానీ భయపడలేదు. దేవుడు తన హస్తమును మోషే మీద ఉంచాడని వారు ఎరిగియున్నారు, మరియు అది దానిని స్థిరపరచినది. అది నిజము. రాజు ఏమి చెప్పినా గాని, రాజకీయ ప్రపంచము ఏమి చెప్పినా గాని, ఏది ఏమి చెప్పినా గానీ, దేవుడు తన హస్తమును మోషే మీద ఉంచాడని వారికి తెలుసు. కాబట్టి వారు అతణ్ణి, నేరుగా మొసళ్ళ మధ్య వదిలిపెట్టడానికి కూడా భయపడలేదు; మరి ఎక్కడైతే ఆ చిన్న హెబ్రీ పిల్లలను ఆ మొసళ్ళకు ఆహారంగా వేసారో, అక్కడ అవన్నీ వారిని తిని బలిసిపోయి ఉన్నాయి. మరి అయినను మోషే నేరుగా ఒక చిన్న పెట్టెలో పెట్టబడి మరియు నేరుగా ఆ మొసళ్ళ మధ్యకు, సరిగ్గా వాటి మధ్యకు పంపబడ్డాడు. ఎందుకంటే, వారు దేనికీ భయపడలేదు, దేవుడు మోషేపై తన హస్తమును ఉంచాడని వారికి తెలుసు.

64 మంచిది, ఇప్పుడు, మనము కూడా అదే విషయాన్ని తెలుసుకోగలిగితే ఎంత మేలు, అదేమిటంటే మన గొప్ప నాయకుడైన, పరిశుద్ధాత్మ, మరి దేవుడు ఆయనను పంపించాడు, మరియు ఆయనే మన నాయకుడు, మరియు లోకము ఏమి చెప్పినాగాని, మరియు వారు మనల్ని చూసి ఎంతగా నవ్వి మరియు మనల్ని ఎంతగా ఎగతాళి చేసినాగాని, మనము మన నాయకుడినే వెంబడిస్తాము! మనకు నాయకుడిగా ఉండటానికి దేవుడు పరిశుద్ధాత్మను పంపాడు. చూశారా?

“కొంతకాలమైన తర్వాత లోకము నన్ను మరి ఎన్నడునూ చూడదు. మరి అయినను మీరు నన్ను చూతురు, ఏలయనగా నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతోను, మీలోను, ఉందును.” కాబట్టి, మన గొప్ప నాయకుడైన, పరిశుద్ధాత్మ మనతో ఉన్నాడు. మరియు మనమిప్పుడు ఈ నాయకుడిని వెంబడిస్తూ మరియు ఆయన చేయమని చెప్పినట్లే చేయవలసియున్నాము. మరి ఈ నాయకుడు మనల్ని ఎన్నడూ త్రోవ తప్పించడు, ఆయన మనల్ని ఎల్లవేళలా సరిగ్గా లేఖనముయొక్క త్రోవలోనే నడిపిస్తాడు. కానీ ఆయన దేనికోసమో ఒక వైపుకు, మరియు మరి దేనికోసమో ఈ వైపుకు ఎన్నడూ వెళ్ళడు. ఆయన సరిగ్గా తిన్నగా లేఖనములయొక్క దారిలోనే నిలబడతాడు.

65 మరియు మోషే ఇశ్రాయేలీయులను తీసుకువెళ్ళాల్సిన ఒక మార్గమును కలిగియున్నాడు, మరియు పిదప నేరుగా ఎర్ర సముద్రమును దాటించి, నేరుగా అరణ్యం గుండా, నేరుగా యొర్దానును దాటించి, నేరుగా వాగ్దాన దేశములోకి నడిపించవలసియున్నాడు. దారి తప్పినది మోషే కాదు. దారి తప్పినది దేవుడు కాదు. దారి తప్పినది ప్రజలే, మరదే సమస్యకు కారణమైనది. కాబట్టి, ఇప్పుడు మనము ఈ సంగతుల గురించి ఆలోచిద్దాము. (నన్ను మన్నించండి.)

66 మోషే, ఒక అభిషేకించబడిన నాయకుడైయున్నాడు. చివరకు, దేవుడు మాత్రమే చేయగల, సూచనలు మరియు అద్భుతముల ద్వారా, అతడు ప్రజలకు చూపించినప్పుడు, వారిని ఈ దేశము నుండి వారికి వాగ్దానము చేయబడిన ఆ చక్కని దేశమునకు తీసుకెళ్ళడానికి, ఈ మోషేయే అభిషేకించబడినవాడని వారికి సంతృప్తి కలిగేంతగా, ఇశ్రాయేలు పెద్దల ముందు, మరియు ఇశ్రాయేలీయుల ముందు, అతడు ఈ సూచక్రియలను మరియు అద్భుతాలను ప్రదర్శించాడు. పిదప దేవుని పేరట మోషే చేసిన ఈ గొప్ప కార్యములను వారు చూసినప్పుడు, వారు అతణ్ణి వెంబడించుటకు ఇష్టపడ్డారు. మరియు అతడు వారిని బయటకు తీసుకెళ్ళాడు, ఎర్రసముద్రము గుండా, ఆరిన నేల మీదుగా, దానిని దాటించి, మరియు అరణ్య ప్రయాణములోనికి నడిపించాడు, పరీక్షల సమయమని దాని అర్థం.

67 ఒక వ్యక్తి క్రీస్తును తన రక్షకునిగా అంగీకరించినప్పుడు, ప్రతీది బహిర్గతం అవుతుంది. అయితే, ఈ మనుష్యుడు పరిశుద్ధాత్మ బాప్తీస్మములోనికి రాగలుగుటకు ముందు, ఈ వ్యక్తి, మొదటిగా అతడు ఒక శుద్ధీకరణ ప్రక్రియను కలిగియుండవలసియున్నది. అతడు తన జీవితములో ఒక పరీక్షా సమయమును కలిగియుండవలసియున్నది. మీరంతా దానిని కలిగియున్నారు. అతడు ఈ పరీక్షా సమయమును కలిగియుంటాడు. “దేవుని యొద్దకు వచ్చు ప్రతీ కుమారుడు, మొదటిగా శిక్షించబడతాడు, గద్దించబడతాడు, క్రమశిక్షణలో పెట్టబడతాడు. మరియు ఒకవేళ మనం ఆ శిక్షావిధికి తట్టుకోలేకపోతే, అప్పుడు మనము దేవుని పిల్లలము కాదని అది నిరూపిస్తుంది; మనం అక్రమ సంతానమే గాని, దేవుని పిల్లలము కాదు,” అని బైబిలు చెప్పినది. అయితే, “దేవుని ప్రేమించువారికి సమస్తమును మేలు కొరకు సమకూడి జరుగుతాయి,” అని ఎరిగియుండి మనము గనుక ఆ శిక్షావిధికి తట్టుకున్నట్లైతే, అప్పుడు మనము దేవుని కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము, పిదప మన విమోచనా దినము వరకు ఆయన మనల్ని పరిశుద్ధాత్మతో ముద్రిస్తాడు. చూడండి, మరదే మనము ఎదుర్కోవలసినట్టి

ఆ శిక్షావిధి, ఆ ఒత్తిడి, ఆ కార్యమైయున్నది.

మరియు ఇశ్రాయేలు, ఒక చారిత్రాత్మికమైన సాదృశ్యముగా, ఈ శిక్షావిధిని తీసుకోవలసియున్నది.

68 ఇప్పుడు, వారు ఐగుప్తులో ఉండగా, మరి దేవుడు మోషేను పంపించాడు. మరియు అతడు కర్రను చాపగా, ఈగలు మరియు పేన్లు నేల మీదికి వచ్చాయి. అతడు సూర్యుని వైపు చాపగా, మరి అది అస్తమించినది. అతడు దానిని నీళ్ళ మీద చాపగా, అది రక్తముగా మారినది. అంతెందుకు, ఇశ్రాయేలీయులు కనానులో ఉన్నప్పుడు...గోషెనులో—గోషెనులో ఉన్నప్పుడు, ఒక మహిమకరమైన సమయాన్ని కలిగియున్నారు; సూర్యుడు ఎన్నడూ అస్తమించలేదు, తెగుళ్ళు వారిని తాకలేదు; ఏంటి, వారు కేవలం ఒక మహిమకరమైన సమయమును కలిగియున్నారు!

69 సరిగ్గా మీరు రక్షింపబడిన మొదట్లో మీరు కలిగియున్నట్లేయైయున్నది. ప్రతీది, పక్షులు భిన్నంగా పాడినాయి, మరియు ప్రతియొక్కరూ మాధుర్యంగా ఉన్నారు. మరియు, ఓ, మై, మీరు రక్షింపబడిన మొదట్లో ప్రతీది ఎంత అద్భుతంగా ఉన్నాయో కదా! ఆ తర్వాత పరీక్షా సమయము వస్తుంది, శిక్షణయైయున్నది, శుద్ధీకరించబడే సమయం, లోకపు కార్యముల నుండి మిమ్మల్ని మీరు శుద్ధీకరించుకోవడమైయున్నది, "మిమ్మల్ని సులువుగా చిక్కునబెట్టే ప్రతీ భారమును ప్రక్కన పెట్టుట." మీరు, ఒక పురుషుడు, మీ ధూమపానమును ఆపివేయాల్సివచ్చింది, మీ మద్యపానమును ఆపివేయాల్సివచ్చింది, మీరు వినోద కేంద్రాలకు వెళ్ళడాన్ని ఆపివేయాల్సివచ్చింది, రాత్రంతా-సాగే మీ పేకాట పార్టీలను ఆపివేయాల్సివచ్చింది. ఆ కార్యములన్నిటి నుండి, యేసుక్రీస్తు యొక్క రక్తమునందలి విశ్వాసము ద్వారా, మీరు వాటన్నిటినుండి మిమ్మల్ని మీరు శుద్ధిచేసుకోవాల్సివచ్చింది. మిమ్మల్ని మీరు శుద్ధిచేసుకోవడం! స్త్రీలైన మీరు మీ తలవెంట్రుకలను పెంచుకోవాల్సివచ్చింది, పొడవైన దుస్తులను ధరించాల్సివచ్చింది, మరియు మీరు ఇదివరకున్న దానికి భిన్నంగా ప్రవర్తించాల్సివచ్చింది. శుద్ధీకరించుకునే సమయం! అనేకసార్లు వారు తిరుగుబాటు చేసి మరియు వెనుకకు వెళ్ళిపోతారు; మంచిది, అది దేవుని బిడ్డ కాదు, చూడండి. ఒక దేవుని కుమారుడు నేరుగా కల్వరి వైపు చూసి, మరియు అది అతని మంచికే అని గ్రహిస్తాడు.

70 కావున పిదప కాలం గడుస్తున్నా కొద్దీ, మరప్పుడే ఇశ్రాయేలులో, గొప్ప పతనం సంభవించినది. ఇటువంటి గొప్ప కష్ట-కాలములో, ప్రజలు ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు, విశ్వాసము నుండి తొలగిపోవడం మొదలైనది. పిదప వారు ఇట్లు సణిగారు, "సరి, మేము ఆ వెనుక ఐగుప్తులోనే ఉంటే బాగుండునని కోరుతున్నాము. చవిసారములు లేని ఈ ఆహారము మా ప్రాణములకు అసహ్యమైనది." మరో మాటలో చెప్పాలంటే, ఇప్పుడు నేను దానిని చారిత్రకంగా తీసుకున్నట్లైతే, వారు అన్నది అదేయైయున్నది.

71 ఇప్పుడు ఆధునిక దినములో, అది ఎలాగుంటుందంటే, "ఓ, ప్రతి బుధవారం రాత్రి, ప్రార్థనా కూటము! ప్రతీ ఆదివారం ఉదయం, తిరిగి సంఘానికి వెళ్ళాలి! మనము ఏమి వింటాము? అదే విషయాన్ని వింటాము; బోధకుడు నిలబడి బోధిస్తాడు; పాటలు పాడతారు; తిరిగి వెళ్ళిపోతారు." చూడండి, అప్పుడు నీవు

కేవలం ఒక విధి నిర్వహణగా వెళ్తున్నావు. నీవు ఒక ఆరాధికుడవు కావు. ఒక ఆరాధికుడు అక్కడికి ఆరాధించడానికి వెళ్తాడు, తన దేవుని యెదుట తననుతాను వ్యక్తపరచుకోడానికి, ఆయన మంచితనము నిమిత్తము దేవుడిని స్తుతించడానికి వెళ్తాడు; ప్రతి మాటను, అతడు దానిని పట్టుకొనియుంటాడు.

72 సరిగ్గా ఒక ప్రేమ వ్యవహారము వలె ఉన్నది. మీరు యవ్వనస్తులుగా ఉన్నప్పుడు, అది కేవలం ఒక విధి నిర్వహణ అని ఎరిగియున్నావు గనుక నీవు ఒక అమ్మాయితో వెళ్తున్నట్లే, లేదా నీవు ఒక అబ్బాయితో వెళ్తున్నట్లే అది ఉంటుంది. "అమ్మ నన్ను ఈ అబ్బాయితో అనుబంధం ఏర్పరచుకోమని కోరుతుంది, కానీ నేను అతడిని భరించలేను." అతడు నిన్ను చూడటానికి వచ్చినప్పుడు నీకు ఎటువంటి సంతోషము కలుగదు. లేదా, ఒక అమ్మాయి విషయంలో అబ్బాయి అయినా, అబ్బాయి విషయంలో అమ్మాయి అయినా ఆ విధంగానే జరుగుతుంది. నీవు ఆమెతో వెళ్తే, ఆమె నీకు విసుగు తెప్పిస్తుంది; అమ్మ నిన్ను ఆమెతో అనుబంధం ఏర్పరచుకోమని కోరుతుంది ఎందుకంటే ఆమె అమ్మకు నచ్చేలాంటి అమ్మాయియైయున్నది. చూడండి, ఆమె నీకు విసుగు తెప్పిస్తుంది; అక్కడ అసలు ప్రేమే లేదు. కానీ నీవు అస్సలు పట్టించుకోవు, నీవు తయారవ్వాలని అనుకోవు, నీవు కనీసం ఆమెను చూడటానికి వెళ్ళాలని కూడా అనుకోవు. మరియు అది ఒక...ఏంటి, అది ఒక భయంకరమైన విషయమైయున్నది. మరియు అతడు నిన్ను చూడటానికి వస్తున్నప్పుడు, మై, అతడు త్వరపడి, తిరిగి ఇంటికి వెళ్ళిపోతే బాగుండు అని నువ్వు కోరుకుంటావు.

73 "ఈయన ఇంతసేపు ఎందుకు ప్రసంగిస్తున్నాడు? ఈ విషయమంతా ఏమిటి, మరియు ప్రతీది దేని గురించి?" అని అంటున్నప్పుడు మీ విషయం కూడా అలాగే ఉన్నది. చూడండి, మీరు ప్రేమలో లేరు.

74 అయితే ఈ ఉదయమున "ప్రతీ వాక్యమును హత్తుకొనుటను గూర్చి," ఆత్మ మీకు హెచ్చరికను ఇచ్చినట్లు, చూడండి, మీరు నిజంగా ప్రతీ వాక్యాన్ని హత్తుకున్నప్పుడు మాత్రం వేరేగా ఉంటుంది. ఆయన మీతో మాట్లాడుతున్నది దానిగురించే అయ్యుండవచ్చును. హత్తుకొనియుండుట! దేవునియొక్క ప్రతీ మాట, మరది నిత్యజీవమైయున్నది. ఎటువంటి పరిస్థితిలోనైనా, సంఘానికి వెళ్ళడమనేది సంతోషంగా ఉంటుంది. వేడియైనా, చలియైనా, మనల్ని పట్టించుకోకపోయినా, ప్రజలు గొణుగుతున్నా, మొరుగుతున్నా, వారేమి చేస్తున్నా, ప్రభువుయొక్క వాక్యమును వినడానికి అది ఇంకనూ సంతోషాన్ని కలిగిస్తుంది. అప్పుడు మీరు క్రీస్తుతో ప్రేమలో ఉన్నారు, చూడండి, మీరు సంఘానికి వెళ్ళడానికి ఇష్టపడతారు.

75 "మంచిది, ప్రియా, ఇదిగో మరలా ఆదివారము ఉదయం వచ్చేసింది, మనం మన పిల్లల్ని తయారు చేసి మరియు అక్కడికి వెళ్ళాల్సియున్నదని నేను అనుకుంటున్నాను. మై, అది బోరుకొడుతుంది!" చూడండి, మీరు ప్రేమలో లేరు.

76 కానీ మీరు గనుక నిజంగా ప్రేమలో ఉంటే, మీరు అసలు ఆదివారము ఉదయం వరకు వేచియుండలేరు, మీరు అసలు వారితో అక్కడ కూడుకోవాల్సిందే. మరియు మనము, మరియు వెళ్ళడానికి...దేవుని ప్రజలు, వారు మీకు విసుగు పుట్టించరు. ఏమిటి, వారు—వారు సహోదరులు మరియు సహోదరీలైయున్నారు. నేను చెప్తుండే విధంగా, "మీరు ఒక చల్లటి ఉదయమున

తీపి జొన్న పాకం ఉండేంత చిక్కగా ఉంటారు." అది—అది కారిపోదు, అది కలిసియుంటుంది, మీకు తెలుసు కదా, గట్టిగా అత్తుక్కొనియుంటుంది. ఇప్పుడు, అది ఒక మొరటు మాటయైయున్నది, కానీ నా ఉద్దేశ్యమేమిటో మీకు తెలియజేయడానికి ప్రయత్నిస్తున్నాను, మీరు చూడండి. మీరు అత్తుక్కొనియుంటారు. మరియు వాతావరణం చల్లబడుతున్నా కొద్దీ, అది అంత గట్టిగా అత్తుక్కుపోతుంది. మరియు మన విషయం కూడా ఆ విధంగానే ఉండవలసియున్నది. ఎంత చల్లగా మారితే...

భూసంబంధమైన స్నేహితులు విడిచిపెట్టినను,
ఆయనను ఇంకా దగ్గరగా హత్తుకొనియుంటాను!

77 మరియు మనము ఒకరినొకరము ప్రేమించుకుంటున్నప్పుడు, అది మనము ఏదో అయ్యున్నందుకు కాదు; కానీ మనము ప్రేమించేది, మనలో ఉన్న క్రీస్తునైయున్నది, మీరు చూడండి. మనము ప్రేమించేది, మనలో ఉన్న దేవుడినైయున్నది. ఇప్పుడు కూడివచ్చుటకు మనము ఎంతగానో ఇష్టపడతాము. మనము ఆ పాత గీతమును పాడుతుండేవారము:

క్రైస్తవ ప్రేమయందు మన హృదయములను
పట్టియుంచే ఆ ధన్యకరమైన బంధము దీవించబడును
  గాక;
ఏకమనస్సుగలవారి సహవాసము
అది పైనున్న దానిని పోలియున్నది. (చూడండి?)

ఏకమనస్సుగలవారి సహవాసము
పైనున్న దానిని పోలియున్నది.

మన తండ్రియొక్క సింహాసనము యెదుట,
మన ప్రగాఢమైన ప్రార్థనలను మనము కుమ్మరిస్తాము;
మన భయనిరీక్షణలు, మరియు మన ఆశయాలు, ఒక్కటే,
మన ఆదరణ మరియు మన చింత ఒక్కటే.

78 చూశారా? అవును, అయ్యా! ఒకరు ఒక ఆశీర్వాదమును పొందుకున్నప్పుడు, మనందరము దాని విషయమై సంతోషిస్తాము. ఒకరు బాధతో ఉన్నప్పుడు, మనము అతనితో కూడా బాధపడతాము. మనమందరము కలిసియుండాలని మనము—మనము కోరుకుంటాము. ఇప్పుడు మనము ఆ విధంగానే ఉండవలసియున్నాము.

79 ఇశ్రాయేలు ఆ విధంగానే ఉండవలసియున్నది. కానీ అది వారికి భారంగా అనిపించినది, "ఓ, ఈ పాత చవిసారము లేని ఆహారము!" దేవదూతల ఆహారము, "మంచిది, ఈ పాత చవిసారము లేని ఆహారముతో మాకేం పని? చవిసారము లేని ఈ ఆహారము మా ప్రాణములకు అసహ్యమైనది! మరియు ప్రతీది తప్పుగా జరుగుతున్నది. మరియు—మరియు ప్రతి రాత్రి కురిసే ఈ మన్నా కోసమైతే, అంతెందుకు, మేము దానికంటే ఐగుప్తులోని తెల్ల గడ్డలను మరియు కూరాకులను తినేవాళ్ళము." మీరు చూడండి, వారి హృదయములు ప్రయాణము కొరకు సిద్ధంగా లేవు.

80 మరియు ఒక పురుషుడైనా లేదా ఒక స్త్రీయైనా సంఘానికి వెళ్ళడం గురించి గొణగడం మొదలుపెట్టారంటే, చర్చికి వెళ్ళుటకు వారికి అంతగా విసుగొచ్చిదంటే, వారు ప్రయాణము కొరకు సిద్ధంగా లేరు. అది నిజము. ఎక్కడో ఏదో తప్పున్నది.

81 ఓ, మీరు దేవుడిని ప్రేమించినప్పుడు, మరియు మీరు పరలోకమునకు వెళ్తున్నారని అనుకుంటున్నప్పుడు, మరియు మీరందరూ కలిసి వెళ్ళబోతున్నప్పుడు:

> నిత్యముగనుండు బాహువు మీద ఆనుకొనియుండగా,
> ఎటువంటి సహవాసము, ఎటువంటి ఒక దైవిక ఆనందము;
> ఓ, నా ప్రభువు అంత సమీపముగా ఉండగా ఎటువంటి ధన్యకరమైన సమాధానము,
> ఆయనయొక్క నిత్యముగనుండు హస్తము మీద ఆనుకొనుచున్నాను.

ఎటువంటి- - -మనము ఆ గీతములను పాడతాము.

> మనం మన పరస్పర బాధలను పంచుకుంటాము,
> మన పరస్పర భారములను మోస్తాము;
> మరియు అనేకసార్లు ఒకరికొరకు ఒకరము
> కన్నీళ్ళను విడుస్తాము.
>
> మనము వెళ్ళిపోతున్నప్పుడు,
> అది మనకు అంతరంగ వేదనను కలుగజేస్తుంది;
> అయితే మనము ఇంకనూ హృదయములో ఐక్యమైయుండి,
> మరియు తరువాతి కూటములో మరలా కలుసుకుంటామని ఆశిస్తాము. (అవును, అయ్యా, ఇంకను హృదయములో ఐక్యమైయుండి!)

82 ఇప్పుడు మీరు ప్రయాణము కొరకు సిద్ధమవుతున్నారు, చూడండి, మీరు వాగ్దాన దేశములోనికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు. పరీక్ష సమయాలు, మరదే ప్రమాదకరమైన ప్రాంతమైయున్నది; అరణ్యము, పరీక్ష కాలములు.

83 ఇశ్రాయేలీయులు, వారి పరీక్ష సమయములో, ఒకరితో ఒకరు గొడవపడుతూ మరియు వాదించుకోవడం, మరియు ఆ ఆహారమును అసహ్యించుకోవడం వంటివి చేశారు. మరియు వారు ఐగుప్తుకు తిరిగి వెళ్ళాలని కోరుకున్నారు.

84 మరియు పిదప వారు తమ నాయకుడి గురించి సణగడం మొదలుపెట్టారు. ఓ, తాను ఒక నాయకుడని అతడు చూపించిన తర్వాత; మరియు అతడు నాయకుడని దేవుడు ఋజువు చేసిన తర్వాత కూడా, అతడు వారిని దూరంగా నడిపిస్తున్నాడేమోనని వారు భయపడ్డారు. "మంచిది, మనము కొద్దిగా మూఢత్వముతో ప్రవర్తించామేమో. మరియు——మరియు బహుశా మనము, తప్పు దారిలో కాలు వేశామేమో," లేదా, అటువంటిదేదో అనుకున్నారు, చూడండి, వారు దేవునికి వ్యతిరేకముగా మరియు మోషేకి వ్యతిరేకముగా గొణుగుతూ ఉన్నారు, దేవునికి మరియు ఆయనయొక్క నాయకుడికి వ్యతిరేకంగా గొణుగుతూ ఉన్నారు.

85 ఇప్పుడు మనము, "ఆ వాక్యముకు అర్థం ఇదేనో, కాదో నాకు తెలియదు," మరియు, "పరిశుద్ధాత్మ గురించి నాకు తెలియదు; దాని విషయములో నాకు కొంచెం అనుమానము ఉన్నది. నమ్మని ఇతరులు నాకు తెలుసు," అని చెప్పే స్థితికి వచ్చినప్పుడు, మంచిది, ఐగుప్తుకు వెళ్ళండి. చూశారా?

86 కానీ మీరు గనుక నిజంగా దారిలో ఉండాలని నిశ్చయించుకున్నట్లైతే, సరిగ్గా ఈ నాయకునితో, అనగా పరిశుద్ధాత్మతో నిలిచియుండండి, సరిగ్గా వాక్యముతో నిలిచియుండండి. మరియు మీరు ఆత్మతో నిలిచియున్నట్లైతే, అది మిమ్మల్ని వాక్యములో ఉంచుతుంది. అది నిజము. అది మిమ్మల్ని నేరుగా ఆ వరుసలో, వాక్యపు దారిలో తీసుకెళ్తుంది. మరియు దానికి భయపడకండి. అది దేనినీ గాయపరచదు, అది కేవలం మీరు గాయపరచబడితే మీకు సహాయం చేస్తుంది. అది గాయములన్నిటినీ మాన్పివేస్తుంది, పరిశుద్ధాత్మ మాన్పివేస్తుంది.

87 ఇప్పుడు మనము ఇట్లు కనుగొంటాము, ఈ దారిలో, వారు ఈ విధంగా మారినప్పుడు, వారు హోరేబు అనే ఒక చోటుకు వచ్చారు. మరియు హో-రే-బు, హోరేబు, అప్పుడు మనము ఇట్లు కనుగొంటాము...మనం ఆ పేరును విడమరచి చూద్దాము. హోరేబు అనే ఆ—ఆ పేరుకు ఒక "ఎండిపోయిన స్థలము" లేదా ఒక "ఎడారి" అని అర్థము.

88 మరియు సంఘములో మనము ఒకరితో ఒకరము సహవాసము నుండి తొలగిపోయినప్పుడు, మరియు పరిశుద్ధాత్మతో సహవాసము నుండి తొలగిపోయినప్పుడు, అది మనల్ని ఒక ఎండిపోయిన స్థలము వద్దకు, ఒక ఎడారి వద్దకు తీసుకువస్తుంది, సజీవమైనది ఏదియు లేదు, ప్రతి దానిమీద ముల్లులు ఉన్నాయి. చూడండి, ఒక—ఒక ఎడారిలో, ఒక చిన్న క్యాక్టస్ మొక్క ఆ ముల్లును కలిగియుంటుంది. అది ఏమిటో మీకు తెలుసా? అది కొంచెం కూడా నీరు అందనటువంటి ఒక చిన్న ప్రశస్తమైన మృదువైన ఆకు అయ్యున్నది, అది ఎంతగా చుట్టుకొనిపోయిందంటే అది ఒక ముల్లైపోయినది. మరియు ఆ విధంగా మీరు ఎవరినైనా చూసినప్పుడు బహుశా అది ఒక ప్రశస్తమైన అంతరాత్మయై యుండవచ్చును, దానికి సరిగ్గా నీరు పెట్టబడియుంటే, ఒక చిన్న ఆకుగానో లేదా మరిదేనిగానో ఉండియుండేది. కానీ దానికి బదులు, అది ఒక ముల్లువలె మారేంతగా అది చుట్టుకునిపోయింది, కేవలం ప్రతిదానిని గుచ్చుతూ ఉన్నది, మీకు తెలుసు కదా, తప్పును కనుగొంటూ ఉన్నది. దానికి అవసరమైన ఒకే ఒక్కటి నీరుయైయున్నది. అంతే. దానికి కేవలం దానికి కేవలం ఒక—ఒక ఉజ్జీవము, లేదా ఒక బ్రద్దలు చేయబడటం, దేవుని నుండి ఒక తాజా కుమ్మరింపు అవసరమైయున్నది. మీరు కేవలం దానికి నీరు పెట్టినట్లైతే, అది—అది దానంతటదే విచ్చుకుంటుంది.

89 అయితే, ఆ స్థలములో నివసించేవారు ఆ స్థలముయొక్క పరిస్థితులతో బాధపడాల్సివస్తుంది. మరియు ఎక్కడైతే ప్రతీది మాటలతో గుచ్చుతూ మరియు వాదన చేస్తూ, మరియు గొడవపడుతూ మరియు ఆ విధంగా ఉడికిపోతూ ఉంటుందో, అటువంటి ఒక వాతావరణములో జీవించడానికి ఇష్టపడేవారు, సరి, మీరు కేవలం ఆ వాతావరణం క్రింద జీవిస్తారు, అంతే. కానీ మనం అక్కడ జీవించాల్సిన అవసరము లేదు, మనం అక్కడ ఉండాల్సిన అవసరము లేదు.

90 ఇప్పుడు, దేవుడు ప్రజలతో నిరుత్సాహపడినది ఈ హోరేబు వద్దనేయైయున్నది, ఎందుకంటే వారు తిరుగుతూ తిరుగుతూ ఈ స్థలములోకి వచ్చి మరియు ఇటువంటి స్థితిలోకి వచ్చారు. మరియు వారు మార్గములో నడవడంలేదు గనుక, ఆయన వారిని నేరుగా దాని దగ్గరకు నడిపించాడు. వారు అసలైన దారి నుండి ప్రక్కకు తొలిగి, ఈ ప్రక్క దారిలోకి వచ్చారు. మరియు అప్పుడు దేవుడు ఒక భయంకరమైన విషయాన్ని చేయడానికి అది కారణమైనది. ఆయన---దేవుడు మోషేని తాను దేశానికి తీర్పునిచ్చిన తీర్పు కర్రను తీసుకొని, మరియు నీళ్ళను తీసుకురావడానికి, ఆ బండను కొట్టేలా చేశాడు.

91 ఇప్పుడు, మనము గనుక దానిని చూడగలిగితే ఇక్కడ ఒక అందమైన పాఠ్యము ఉన్నది, చూడండి. మరియు మనము వరుసలోనుండి తప్పిపోయి, లోకబద్ధులమైపోయి, మరియు అటువంటి కార్యములను చేస్తుంటాము గనుక, దేవుడు లోకముయొక్క తీర్పులను తీసుకొని మరియు వాటితో కల్వరి వద్ద తన స్వంత కుమారుడిని కొట్టడానికి అది కారణమైనది, తద్వారా, మనము స్వతంత్రులమగుటకైయున్నది. నా భావము ఏమిటో మీరు చూస్తున్నారా?

92 ఇప్పుడు, వారు అక్కడికి వచ్చిన తర్వాత, ఈ ప్రజలను నీటి దగ్గరకు తీసుకురావడానికి, ఈ ఎండిపోయిన స్థలము ఒక కల్వరిగా చేయబడినది. మరియు అక్కడ దేవుడు మోషేకు చెప్పాడు, ఆయన ఇట్లన్నాడు, “ఈ కర్రను మరియు పెద్దలను తీసుకొని వెళ్ళుము, మరియు నీ యెదుట బండ మీద నేను నిలబడతాను.” మరియు ఈ బండ క్రీస్తేయున్నాడు. మరియు మోషే, తాను దేనితోనైతే ఇశ్రాయేలు జనాంగము మీదకు తీర్పును తెచ్చాడో అదే కర్రతో, అతడు అదే కర్రను తీసుకొని దేవుని తీర్పులను ఆ బండ మీద కొట్టాడు. చూశారా? అతడు ప్రజల పాపములను ఈ కర్ర మీదకు తీసుకున్నాడు. మరి, అసలైతే అతడు ఆ ప్రజలను కొట్టవలసియున్నది. ప్రజలను కొట్టడానికి బదులు, అతడు ఆ బండను కొట్టాడు. మరియు ఆ బండ, దేవుని కార్యము ద్వారా, రక్షణను, అనగా నశించిపోతున్న ప్రజలకు నీటిని తీసుకొనివచ్చినది. అది మరణమవుతున్న ప్రజలకు జీవమును తీసుకొనివచ్చినది. మరియు దేవుడు తీర్పు కర్ర అనే తన——తన దండమును తీసుకొని, మరియు నా పాపములను మరియు నీ పాపములను ఈ కర్ర చుట్టూ చుట్టడం ద్వారా దానినే చేశాడు; మరి అది మనల్ని తాకవలసియున్నది, కానీ అది క్రీస్తును తాకినది; తద్వారా ఆయననుండి జలములు వచ్చినవి, దాని అర్థం “ఆత్మయైయున్నది,” మనకు జీవమునివ్వడానికి, పరిశుద్ధాత్మ ఆయననుండి వచ్చినది. ఇప్పుడు మనము నిత్యజీవమును కలిగియున్నాము. ఇప్పుడు, ఆ బండ క్రీస్తైయున్నాడు. ఇప్పుడు మనము దీనిని గమనించాలి.

93 ఈ బండను గూర్చి అనేక మేధస్సంబంధమైన చిత్రపటములను నేను చూశాను. ఈ మధ్యనే, చాలా విమర్శనాత్మకంగా ఉన్న ఒకదానిని నేను చూశాను, ఎంత దారుణమంటే అక్కడ ఒక కొండ శిఖరముపైన ఒక——ఒక చిన్న బండ ఉన్నది. మరియు——మరియు మోషే ఈ బండను కొట్టినట్లుగా ఉన్నాడు, మరియు ఇశ్రాయేలీయులు అక్కడ ఒక టీ కప్పుతో ఉన్నారు, ఈ బండ నుండి పడుతున్న ఒక చిన్న చిలకరింపు జల్లును వారు తీసుకొని త్రాగుతున్నారు. ఇప్పుడు అది కేవలం ఎవరిదో ఆలోచనయైయున్నది.

94 కానీ ఈ బండ దాని నీళ్ళను ప్రవహింపజేసినప్పుడు, అక్కడ ఇరువై లక్షల కంటే ఎక్కువమంది ప్రజలు ఉన్నారు, అంతే కాకుండా ఎద్దులు, ఒంటెలు, మరియు మిగతావన్నీ దాని నుండి తొట్ల కొలది నీళ్ళు తాగాయి. అక్కడనుండి బయటకు ప్రవహించినది ఒక దూసుకొస్తున్న ప్రవాహమైయున్నది!

95 ఈనాడు వారు క్రీస్తును, పరిశుద్ధాత్మను కూడా ఆ విధంగా చేయడానికే ప్రయత్నిస్తున్నారు. "అది కేవలం ఒక చిన్న చిలకరింపని అంటారు." చూడండి, కేవలం దేవుడనేవాడు ఒకడు ఉన్నాడని మిమ్మల్ని నమ్మించడానికి చాలినంత మాత్రమే చూపిస్తున్నారు. లేదండి.

96 అది సమృద్ధియైన నీరుయైయున్నది! "నా గిన్నె నిండి పొంగి పొర్లుచున్నది," అని దావీదు అన్నాడు. అది పరిశుద్ధాత్మయొక్క ప్రవాహమైయున్నది.

97 ప్రజలు దానికి భయపడుతున్నారు. కొంతమంది ప్రజలు, "మంచిది, నేను దీనిని చేస్తానేమో లేదా దానిని చేస్తానేమో అని, లేదా నేను మరీ లోతుగా వెళ్ళిపోతానేమోనని నాకు కొంచెం భయంగా ఉంది. మరీ ఎక్కువ దూరం వెళ్ళినవారిని నేను మీకు చూపించగలను" అని అంటారు. కానీ కావలసినంత దూరం వెళ్ళనివారిని మీరెన్నడూ చూపించరు. చూశారా? అవును, అవసరమున్నంత దూరం వెళ్ళని ప్రజల సంగతేమిటి?

98 ఇప్పుడు, శరీర సంబంధమైనదానిలోకి వెళ్ళి, మరియు తప్పుడు మార్గములోకి వెళ్ళిపోయిన కొందరు మనకు ఉన్నారు. మరియు—మరియు దేవుడు కాదు గానీ, ఆ ప్రజలు...మంచి నాయకత్వము లేకపోవడము, మరియు మొదలగునవి, వారిని తప్పుడు మార్గములోకి వెళ్ళేలా చేశాయి, మరియు వారు మూఢభక్తిలోకి వెళ్ళిపోయారు. మరియు పిదప లోకమంతయు, దయ్యము వారిని వేలెత్తి చూపిస్తుంది, "దానిని చూడండి! దానిని చూడండి!"

99 మంచిది, ఈ ఉదయం నేను నిలబడి మరియు అసలు కనీసం ప్రారంభించని ఈ కోట్ల కోట్ల మందిని చూపించనివ్వండి. వారి సంగతేమిటి? చూశారా, వారి స్థితిని చూడండి. ఈనాడు ఐచ్‌మెన్ లాంటి వ్యక్తిని చూడండి, అత్యంత గొప్ప... వారు, "పెంతెకొస్తులు నైతికత లేనివారు మరియు మొరటువారు, మరియు వారు చదువులేనివారు," అని మొదలగునవి అంటుంటారు. ఐచ్‌మెన్ ను చూడండి, ప్రపంచంలోనే అత్యంత ఉన్నతమైన విద్యగలవారిలో ఒకడు. మరి అతడు, ఆరు మిలియన్ల పిల్లలను మరియు స్త్రీలను మరియు పురుషులను చంపాడు, ఆరు మిలియన్ల ప్రాణములు. అటువంటి ఒకరిని చూపించాలని మీరు కోరరు.

100 అయితే కనీసం, సరిగ్గా చదవలేని ఒక సామాన్యుడు, బహుశా బైబిలులోని ఒక పేరును తప్పుగా పలికియుండవచ్చును, మరియు, లేదా ఏదో తప్పుగా చెప్పియుండవచ్చును లేదా ఏదైనా తప్పుగా చేసియుండవచ్చును, లేదా ఏదైనా పొరపాటు చేసియుండవచ్చును, దానికి పత్రికావాళ్ళు దానిని అంతటా వ్రాయాలనుకుంటారు, మరియు, "వారు నమ్మదగినవారు కాదు," అని అంటారు.

101 మరి ఆ ఒక్క పొరపాటు వల్లే వారిని నమ్మకూడదన్నప్పుడు, ఈ రోజు వారు కలిగియున్న విద్యావ్యవస్థను, మేధావుల విషయాలను మాత్రం ఎందుకు నమ్మాలి? అడాల్ఫ్ హిట్లర్ ను చూడండి. ఈనాడు ప్రపంచములోని మేధావులను చూడండి.

వారి వైపు చూడండి. "ఒకరికి వర్తించే ప్రమాణమే మరొకరికి వర్తిస్తుంది," అన్న ఆ పాత సామెత వాస్తవమే.

102 మీరు చేయాల్సిన విషయం ఏమిటంటే, పరిశుద్ధాత్మ ద్వారా, ఏది మంచో ఏది చెడో విభజించడానికి, మరియు ఏది ఒప్పో ఏది తప్పో తేల్చడానికి సమర్థులైయుండాలి.

103 ఇప్పుడు, వారు కలిగియున్న ఈ కల్వరి యొద్ద, ప్రజల కొరకు జీవజలములు ప్రవహించాయని మనము కనుగొన్నాము.

104 ఇప్పుడు, కొంతమంది హృదయాలలో మరియు మనస్సులలో ఒక ఆలోచన ఉంది, ఇశ్రాయేలీయులందరూ నీరు త్రాగి, మరియు పిదప వారు తమ ఒంటెలను సిద్ధం చేసుకుని, మరియు వారి గుర్రాలకు సామానును మరియు మొదలగువాటిని కట్టి, మరియు తమ పిల్లలను తీసుకొని వేరే ప్రాంతానికి ప్రయాణమై వెళ్ళిపోయారని, మరియు నీటిని ప్రవహింపజేస్తున్న ఆ బండను, అక్కడే వదిలేశారని అనుకుంటారు. కానీ అది తప్పు.

105 ఆ బండ వారిని వెంబడించినది, మరియు ఆ నీళ్ళు వారిని వెంబడించాయి. ఇప్పుడు మొదటి కొరింథీ, 10వ అధ్యాయములో, అని నేను నమ్ముతున్నాను, మరియు 11వ వచనములో, మీరు దానిని కనుగొనగలరు, అదేమిటంటే "ఆ బండ ఇశ్రాయేలీయులను వెంబడించినది." ఆ దినము నుండి వారు ఎక్కడికి వెళ్ళినా, ఆ బండ వారితో వెళ్ళినది, మరియు ఆ నీళ్ళు వారిని వెంబడించాయి.

106 మరియు ఒకప్పుడు కొట్టబడిన ఆ బండ, ఒకప్పుడు కల్వరి నుండి కుమ్మరించబడిన ఆ నీరు, మనము ఎక్కడున్నా గానీ మనతోపాటు వస్తుందని ఎరిగియున్న ఈనాటి విశ్వాసికి, అది ఎటువంటి ఒక అందమైన సాదృశ్యము, ఒక——ఒక అందమైన పట్టు మరియు ఒక లంగరైయున్నది కదా! ఓ, మై! అది ఒక ఫలానా స్థలములోనికి తిరిగి వెళ్ళి, మరియు, "మంచిది, అక్కడ, మొన్నటి దినమున మాకు నీళ్ళు వచ్చాయి," అని చెప్పడం కాదు. ఈనాడు, సరిగ్గా ఇక్కడే, మనము నీటిని కలిగియున్నాము, ఎందుకనగా ఆ బండ క్రీస్తే! మరియు క్రీస్తు నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్నాడు.

107 చూడండి, ఆ బండ ఇశ్రాయేలును వెంబడించినది. వారు ఎన్నడూ ఆ బండను వెంబడించలేదు, కానీ ఆ బండ వారిని వెంబడించినది. ఆమేన్. ఇశ్రాయేలీయులు వారి ప్రయాణమును కొనసాగించారు. వారు చేయవలసిన ఒకేఒక్క పని ఉన్నది, అది, నేరుగా వాగ్దాన దేశములోనికి, ఆ తిన్నని మార్గములో ఉండటమే. మరియు ఆ బండ మరియు నీరు వారిని వెంబడించినవి.

*...వారిని వెంబడిస్తున్న ఆ బండ:...*

మొదటి కొరింథీ మీకు దానిని చెప్తుంది, 10వ అధ్యాయము. మంచిది.

*...ఆ బండ క్రీస్తే.*

108 దేవుడు ప్రజలయొక్క తీర్పులను తీసుకొని మరియు వాటిని క్రీస్తు మీద మోపాడు, మరియు ఆయనను కొట్టాడు. అప్పటి నుండి, ఆ బండలో ఒక చీలిక ఉండటాన్ని, మీరు గమనించారా? మోషే ఎక్కడైతే కొట్టాడో, అక్కడ ఆ బండలో ఒక చీలిక ఉన్నది. మరియు ఆయన కొట్టబడినప్పుడు, క్రీస్తుకు ఒక చీలిక కలిగినది,

“మన అతిక్రమ క్రియలను బట్టి ఆయన గాయపరచబడ్డాడు, మరియు ఆయన పొందిన దెబ్బలచేత మనము స్వస్థపరచబడియున్నాము.” ఆ జీవము నుండి ఈనాడు మనం ఎంతగానో ఆనందిస్తున్న జీవజలములు ప్రవహిస్తున్నాయి!

109 ఇప్పుడు, ఈ జీవమును పొందుకోడానికి, గుర్తుంచుకోండి, క్రీస్తుయొక్క జీవము సంఘముతో నిలిచియుంటుంది. హల్లెలూయా! ఓ, మరో పది నిమిషాలవరకు మనము అక్కడే మన ఆలోచనలను లంగరువేసియుంచితే బాగుంటుంది! క్రీస్తు సంఘమును విడిచిపెట్టడు. “నేను యుగసమాప్తి వరకు, సదాకాలము మీతో కూడా ఉంటాను.” క్రీస్తు ప్రజలను విడిచిపెట్టడం కాదు గానీ, ప్రజలే క్రీస్తును విడిచిపెడతారు. ప్రజలు తమ అవిశ్వాసము వలన, దానిని విడిచిపెడతారు. క్రీస్తు ప్రజలను విడిచిపెట్టడం కాదు, వారే క్రీస్తును విడిచిపెడతారు.

110 ఊట ఇశ్రాయేలీయులను విడిచిపెట్టడం కాదు, ఇశ్రాయేలీయులే ఊటను విడిచిపెట్టారు. చూశారా? ఏలయనగా, “ఆ బండ మరియు నీళ్ళు ఇశ్రాయేలీయులను వెంబడించినవి,” అని బైబిలు తేటగా తెలియజేస్తున్నది. వారిని వెంబడించినది! వారు ఎక్కడికి వెళ్ళినాగాని, అది కూడా, అక్కడికి వెళ్ళినది.

111 ఓ, ఈ ఉదయము, మనకు సమయముంటే, యెహోషువ గ్రంథము 1వ అధ్యాయమును, నేను తీయగోరుతున్నాను, అక్కడ ఆయన ఇట్లు చెప్పాడు, “నీవు అడుగుపెట్టు ప్రతి స్థలమును, నేను నీకు ఇచ్చియున్నాను. నీవు ఎక్కడికి వెళ్ళినను, ప్రభువైన నీ దేవుడు నీకు తోడైయున్నాడు. నీవు ఏ మనుష్యునికి భయపడకుము. ధైర్యముగా ఉండుము! నీవు ఎక్కడ అడుగు పెట్టినా గానీ, అది ఎక్కడైనా గానీ, సరిగ్గా అక్కడ నేను నీతో ఉన్నాను.” దేవుడు యెహోషువాతో వెళ్ళుట!

112 అదే దేవుడు ఈ ఉదయం తన సంఘముతో వెళ్తున్నాడు. ఆవలిన ఈ ఊటనుండి మనము త్రాగుదాము. మీరు ఎక్కడ అడుగుపెట్టినా గానీ, మీకు నీటినివ్వడానికి మరియు మీకు జీవమునివ్వడానికి, సరిగ్గా అక్కడే దేవుడు మీకు తోడైయుంటాడు. “నేను యుగసమాప్తి వరకు, సదా మీతో కూడా ఉంటాను.” నిన్నా, నేడు, మరియు నిరంతరము ఒక్కటేరీతిగా ఉన్న క్రీస్తు. దేవునియొక్క నియమములు.

113 ఇప్పుడు మీరు ఇట్లంటారు, “అలాగైతే, సహోదరుడా బ్రెన్హామ్, మేము చేయవలసిన కార్యములను మేమెందుకని చేయడంలేదు? సంఘములో మన వరములు మరియు కార్యములు వాటి స్థాయికి, అనగా అవి ఉండవలసిన స్థానానికి ఎందుకు రావడం లేదు? మన సంఘము అది ఉండవలసిన స్థానములోనికి ఎందుకు ఎదగడం లేదు?” ఇశ్రాయేలీయుల వలెనే, ప్రజలు కూడా శోధన సమయం వచ్చినప్పుడు వెనుకబడిపోతారు. దేవుడు తమను విడిచిపెట్టాడని వారు అనుకుంటారు.

114 అయితే, గుర్తుంచుకోండి, ఆ బండ ఎన్నడూ ఇశ్రాయేలును విడిచిపెట్టలేదు. ఇశ్రాయేలు బండను విడిచిపెట్టినది, ఆ బండ ఎల్లప్పుడూ తమతో ఉండటాన్ని అది మరచిపోయినది. అది సరిగ్గా అక్కడే ఉన్నది, నేరుగా వారితో మార్గాంతము వరకు వెళ్ళినది. “అది వారిని వెంబడించినది.” అది మాట్లాడలేనంత దూరములో లేదు. అది వినలేనంత దూరంగా ఏమీ లేదు. లేదా, అది కనబడలేనంత దూరంలో లేదు.

115 మరియు క్రీస్తు కూడా అంతే! ఈనాడు సంఘముతో, ఆయన మాట్లాడలేనంత దూరములో లేడు. మీలో కొందరు భక్తిలో దిగజారిపోయారు, మరియు తప్పుడు కార్యమును చేశారు, మరియు మీరు ఆ ఆనందమును కోల్పోయారు, మరియు మీ జలములు ఎండిపోయినవి. ఆయన ఇంకనూ మీతో మాట్లాడేంత సమీపములో ఉన్నాడు. ఆయన మిమ్మల్ని వెంబడిస్తాడు. మీరు చేసే ప్రతీ కదలిక మరియు మీరు చేసే ప్రతీ కార్యము ఆయనకు తెలుసు. మీరు ఆయనను రంగము మీదికి పిలువడాన్ని వినాలని ఆయన పరితపిస్తున్నాడు.

116 మరియు ఈనాడు ఈ గొప్ప పెంతెకొస్తు కదలిక, మీరు ఆయనను రంగము మీదికి పిలవడం కోసం దేవుడు వేచియున్నాడు. మీరు ఆయనతో మాట్లాడలేనంత దూరంలో లేరు. మనము తప్పు చేసి, మరియు పాపము చేసి, మరియు అయనకు మన వీపులు త్రిప్పుకున్నా గానీ, మరియు——మరియు చేయకూడని కార్యములు చేసినా గానీ, మరి అయినను ఆయన మనతో ఉన్నాడు. క్రీస్తు మనతో ఉంటానని చెప్పాడు.

117 బైబిలు ఇట్లు చెప్పినది, "ఇశ్రాయేలు పిల్లలను ఆ నీళ్ళు వెంబడించాయి." వారికి దాహం వేసినప్పుడు, నీళ్ళు వారికి సమీపంగా ఉన్నాయని వారికి తెలుసు.

118 ఇప్పుడు, ఈ కార్యములు నియమముల ద్వారా నియంత్రించబడతాయి. దేవునియొక్క వ్యవస్థ అంతా నియమములపై ఏర్పాటు చేయబడినది. ఇప్పుడు మనం...మనం ఒక నిమిషం ఆగుదాము.

119 మనం ప్రపంచమును పరిశీలించుదాము. అది తిరుగుతుంది, ప్రతీ ఇరవై-నాలుగు గంటలకు అది పూర్తిగా పరిభ్రమిస్తుంది, ఎంతో పరిపూర్ణముగా, అది... మన విజ్ఞానశాస్త్రమంతటితోను, పరిపూర్ణమైన సమయాన్ని చూపించగల ఒక గడియారాన్ని మనమెన్నడూ తయారు చేయలేకపోయాము. వారు తయారుచేసే అత్యుత్తమ గడియారాలు కూడా, అప్పుడప్పుడు, ఒక సంవత్సర కాలంలో, కొన్ని నిమిషాలు ముందుకో వెనుకకో అవుతుంటాయి. కానీ ఈ ప్రపంచం మాత్రం ఒక్క క్షణము కూడా తప్పకుండా సరైన సమయానికి భ్రమిస్తుంది. అది ఎంత పరిపూర్ణముగా ఉందంటే, ఇప్పటి నుండి ఇరవై ఏళ్ళ తర్వాత లేదా యాభై ఏళ్ళ తర్వాత, సూర్యుడు మరియు చంద్రుడు ఒకదానినొకటి ఖచ్చితంగా ఏ సమయానికి దాటి వెళ్తాయో, నేటి శాస్త్రవేత్తలు మరియు ఖగోళ శాస్త్రజ్ఞులు చెప్పగలరు. అది దాని ఇరవై-నాలుగు గంటల చక్రాన్ని పూర్తి చేసినప్పుడు, మరియు ఒక ఋతువు కోసం అది దాని కక్ష్యలో తిరిగినప్పుడు, అది ఒక్క క్షణమును కూడా తప్పిపోదు. హల్లెలూయా! అది పరిపూర్ణముగా ఉన్నది, ఎందుకంటే అది దేవునియొక్క నియమము ప్రకారంగా నడుస్తుంది.

120 ఆ సముద్ర కెరటం ఎప్పుడు వెనక్కి తగ్గుతుందో, వారికి నిమిషంతో సహా ఖచ్చితంగా తెలుసు, ఎందుకంటే చంద్రుడు ఏ సమయానికి అస్తమిస్తాడో వారికి తెలుసు. మరియు దేవుడు ప్రతిదానిని ఒక నియమము ద్వారా క్రమములో పెట్టాడు. మరియు ఆ చంద్రుడు క్రిందికి వెళ్ళినప్పుడు, దానితోపాటు ఆ కెరటం కూడా వెనక్కి వెళ్ళిపోతుంది. ఆ చంద్రుడు పైకి వచ్చినప్పుడు, దానితోపాటు ఆ కెరటం కూడా ముందుకు వస్తుంది. మరియు సమయాన్ని బట్టి, ఆ చంద్రుడు ఎప్పుడు క్రిందికి వెళ్తాడో, వారికి ఖచ్చితంగా తెలుసు. వారు దీనిని రాబోయే

సంవత్సరాల కోసం ఒక ఖగోళ క్యాలెండర్‌లో ప్రచురించగలరు, మరియు ఆ కెరటం ఎప్పుడు తగ్గడం ప్రారంభిస్తుందో, నిమిషంతో సహా, మీకు చెప్పగలరు. ఖచ్చితంగా, ఎందుకంటే చంద్రుడు వెళ్ళే విధానం అదేయైయున్నది, ఎందుకంటే అది దేవునియొక్క నియమ క్రమములో పెట్టబడినది.

121 ఈ మధ్యనే ఒక రోజు, నేను మిషిగన్ సరస్సు దగ్గర నిలబడియున్నాను. మరియు పిదప కెనడాకు వెళ్ళే దారిలో, నేను సుపీరియర్ సరస్సు వద్దకు, ఆ పెద్ద జలాశయము వద్దకు వెళ్ళాను. నేను అక్కడ నిలబడి, మరియు, "ఇక్కడ ఈ పెద్ద జలాశయపు వరుసలో ఇక్కడనుండి అక్కడికి ఇది ఎన్ని మైళ్ళ వెడల్పు ఉంటుంది కదా?" అని అనుకున్నాను. పిదప నేను మిషి-..., లేదా, సుపీరియర్ సరస్సును దాటిన తర్వాత, నేను మిషిగన్ లోకి వస్తాను, మరి అది కూడా దాదాపు అంతే పెద్ద జలాశయమైయున్నది. మరియు అక్కడనుండి, సుపీరియర్ సరస్సు నుండి మిషిగన్ సరస్సు వద్దకు, మిషిగన్ సరస్సు నుండి ఒంటారియో సరస్సు వద్దకు, మరియు అసలు...హ్యూరాన్ సరస్సు, మరి ఆ సరస్సులన్నీ కలిసియున్నవి. ఆ సరస్సులో ఎన్ని బిలియన్ల రెట్లు బిలియన్ల రెట్లు బిలియన్ల రెట్లు, లెక్కలేనన్ని తొట్లు నిండా నింపగల తాజా నీరు ఉన్నదో!

122 మరియు అక్కడ నెవాడాలో, మరియు ఆరిజోనా, న్యూ మెక్సికో, తూర్పు కాలిఫోర్నియాలో, లక్షలాది ఎకరాలు ఎండిపోయి, మండిపోతున్న భూమి ఉన్నది. అది ఎంత సారవంతమైనదంటే, ఒకవేళ ఆ నీరు ఎప్పుడైనా ఆ భూమిపైకి రాగలిగితే, ఈ దేశం ప్రపంచానికే ఆహారాన్ని అందించగలదు, ఎవ్వరూ ఆకలితో అలమటించరు, మరియు సముద్రంలో పారవేసేంత ఎక్కువ ఆహారము మిగిలిపోతుంది. అది నిజము! లక్షల టన్నుల కంటే ఎక్కువ ఆలుగడ్డలను మరియు క్యాబేజీలను, మరియు చిక్కుళ్ళను మరియు——మరియు ఆకుకూరలను, మరియు ముల్లంగిని మరియు సెలెరీ అనే ఆకు కూరలను, మరియు దోసకాయలను, ఇంకా మరెన్నిటినో పండించడానికి సరిపడ లక్షల ఎకరాల భూమి ఉన్నది. ఆ భూమి వాటిని పండిస్తుంది, అది——అది కేవలం నీటి కోసం అల్లాడుతోంది.

123 మరియు ఇక్కడ పైభాగంలో నీరు ఉంది, మరియు క్రింద ఇక్కడ భూమి ఉంది. ఇప్పుడు మనము దానిని చూడగలము, మరియు అది దానిని చేస్తుందని మనకు తెలుసు, ఎందుకంటే నీటిని పరీక్షిస్తే అది స్వచ్ఛమైనదని తెలుస్తుంది, మరియు ఆ నేలను పరీక్షిస్తే అది సారవంతమైనదని తెలుస్తుంది. ఇప్పుడు, మనం ఎంతగా కోరుకున్నప్పటికీ, ఆ రెండింటిని ఎప్పటికీ కలపలేము. కానీ, ఒక నియమము ఉన్నది, మరి ఆ నియమము గురుత్వాకర్షణ శక్తియైయున్నది. ఇప్పుడు, మనం గురుత్వాకర్షణ నియమానికి అనుగుణంగా పనిచేస్తే, ఆ సరస్సులలోని నీటిని తీసుకుంటూ, ఆ భూమిలోని ప్రతీ అణువుకు నీరు పెట్టగలుగుతాము. అయితే దాని కోసం మనం గురుత్వాకర్షణ నియమానికి అనుగుణంగా పనిచేయాల్సియుంటుంది. మనము ఊరకే కోరుకొని దానిని జరిగించలేము. మనము కేకలు వేసి దానిని జరిగించలేము. మనము అరచి దానిని జరిగించలేము. దానిని అక్కడికి తీసుకురావడానికి, మనము గురుత్వాకర్షణ నియమానికి అనుగుణంగా పనిచేయవలసియున్నది. దేవుడు ప్రతిదానిని ఒక నియమములో ఉంచుతాడు.

124 ఇక్కడ, నేను ఆలోచిస్తూ ఉన్నాను, నేను దీనిని మీకు ఎప్పుడైనా చెప్పానా లేదా నాకు జ్ఞాపకము లేదు. ఒక సంవత్సరం క్రితం, నేను కెంటకీలో, సహోదరుడు ఉడ్ తో కలిసి, ఉడతలను వేటాడుతూ ఉన్నాను. మరియు మేము...ఉడతలు కొద్దిగా తక్కువగా ఉన్నాయి, మరియు కాబట్టి వేట గురించి కనుక్కోడానికి, మేము ఒక వ్యక్తి ఇంటికి వెళ్ళాము. ఒక వ్యక్తికి అనేక ఎకరాల భూమి ఉన్నది, మరియు ఈ భూమి మీద చెట్లు దట్టంగా ఉన్నాయి. అయితే, "ఆ వ్యక్తి ఒక నాస్తికుడు. అతడు—అతడు ఒక అవిశ్వాసి," అని సహోదరుడు ఉడ్ నాతో చెప్పాడు. కాబట్టి తనకు అతడు తెలుసని, అందువలన అతడు...లేదా తన తండ్రికి అతడు తెలుసని, ఇతడు వెళ్ళి మరియు వేటాడుకోడానికి మేము అనుమతి పొందుకోగలమేమో అని అడుగుతానని చెప్పాడు.

125 మేము ఆ పెద్దమనిషి ఇంటికి వాహనములో వెళ్ళాము. అతడు మరియు ఇంకొక వ్యక్తి, ఆ ఇద్దరికీ డెబ్బై ఎన్నో సంవత్సరాలుంటాయి, వారు ఒక యాపిల్ చెట్టు క్రింద కూర్చొనియున్నారు. మరియు మిస్టర్. ఉడ్ ఈ వ్యక్తి దగ్గరికి వెళ్ళాడు, మరియు అతడు, "మీ స్థలములో నేను కొద్దిగా వేటాడుకోవచ్చా?" అని అతణ్ణి అడిగాడు. మరియు అతడు, "సరే" అని అన్నాడు, "అలాగే వేటాడుకో" అని చెప్పాడు. ఇంకా అతడిట్లన్నాడు, "నీవు ఏ ఉడ్ వి? నీవు జిమ్ ఉడ్ వాళ్ళ అబ్బాయివా?"

అందుకితడు, "అవును" అని చెప్పాడు.

126 అతడు ఇట్లు చెప్పాడు, "మంచిది, ఆ జిమ్ యధార్థవంతుడు, మరియు ఆ విధంగా ఉండేవాడు." అతడు ఇట్లన్నాడు, "నా స్థలములో, నీవు నీకు ఎక్కడ కావాలంటే అక్కడ వేటాడుకోవచ్చు. ఇక్కడ నాకు ఇన్ని వందల ఎకరాలు ఉన్నాయి, స్వేచ్ఛగా వేటాడుకో. ఆ కొండ లోయలలోకి వెళ్ళు, నీకు నచ్చిన చోటుకి వెళ్ళు. మీ ఇంటిలాగానే అనుకో."

127 నేను కారులో కూర్చొనియున్నాను, ఎందుకంటే మేము ఒక నాస్తికుని సహాయము అడుగబోతున్నట్లైతే, ఒక బోధకుడికి మరియు ఒక నాస్తికునికి కుదరదేమో అని నేను అనుకున్నాను.

128 కాబట్టి కొంతసేపటికి, సహోదరుడు ఉడ్ ఇట్లన్నాడు, "మంచిది, ఇప్పుడు, నేను నాతోపాటు నా సంఘకాపరిని తీసుకెళ్ళవచ్చా? అతడు నాతో కూడా వస్తే ఏం పర్వాలేదని నేను అనుకుంటున్నాను."

129 మరియు ఈ వృద్ధుడు వెనుకకు తిరిగి, మరియు అతడు ఇట్లన్నాడు, "ఉడ్, నీవు వెళ్ళిన చోటుకెల్లా, నీతోపాటు ఒక బోధకుడిని తీసుకొనివెళ్ళేంతగా నీవు దిగజారిపోయావని నీవు నాతో చెప్తున్నావా?"

130 మరియు అది, ఆ తర్వాత, నేను కారు దిగి బయటకు వెళ్ళడం మంచిదని నేను అనుకున్నాను. కాబట్టి నేను కారులోనుండి దిగాను, మరియు కొన్ని నిమిషములు ఆ పెద్దమనిషితో మాట్లాడాను. మరియు బోధకులు వారికి ఏమీ తెలియని దాని గురించి మాట్లాడుతున్నారని అతడు అనుకున్నాడు గనుక, అతనికి వారితో పెద్ద పనిలేదని అతడు నాకు వెంటనే తెలియజేశాడు.

131 అతడు ఇట్లన్నాడు, "వారు వారికి తెలియని ఏదో ఒకదాని గురించి కేకలు వేసి చెప్తుంటారు. మంచిది," అతడు ఇట్లన్నాడు, "ఒక వ్యక్తి నాతో మాట్లాడినప్పుడు,

అతడేమి మాట్లాడుతున్నాడో అతడు ఎరిగియుండాలని నేను కోరుతాను." ఇప్పుడు, అది మంచి జ్ఞానమైయున్నది. అది మంచి జ్ఞానమైయున్నది. అతడు ఇట్లన్నాడు, "ఇప్పుడు, ఒక వ్యక్తి నాతో మాట్లాడితే, అతనికి ఏమీ తెలియనటువంటి ఏదో-ఒక ఊహాగానం మీద, అతడు మాట్లాడాలని నేను కోరను. అతడు తనకు బాగా తెలిసినదానినే మాట్లాడాలని నేను కోరుతాను." మంచిది, నేను దానిని గౌరవించాను. ఆ వృద్ధుడైన పెద్ద మనిషిలో నేను దానిని గౌరవించాను.

132 మరియు కాబట్టి నేను ఇట్లన్నాను, "సరే, అవును, ప్రతీ వ్యక్తికి తన స్వంత అభిప్రాయము ఉంటుంది."

133 మరియు అతడు ఇట్లన్నాడు, "కొన్ని సంవత్సరాల క్రితం, ఒక బోధకుడు ఈ ఊరికి వచ్చాడు, యాక్షన్ వద్ద ఒక కూడికను కలిగియున్నాడు." మరియు అతడు ఇట్లన్నాడు, "ఈ బోధకుడు, ఈ ఊరిలో క్రొత్తవాడైయ్యుండి, ఒక రాత్రి, జనసమూహములో కూర్చొనియున్న ఒక——ఒక స్త్రీతో, 'నీవు నీ జేబులో ఒక చేతిరుమాలును కలిగియున్నావు. మరియు నీవు శ్రీమతి. ఫలానా-ఫలానా అయ్యున్నావు. మరియు ఇక్కడున్న ఈ కొండ పైన వ్యాధితోనున్న ఒక సహోదరి నీకున్నది. ఆమె పేరు ఫలానా-ఫలానా అయ్యున్నది. ఆమె కడుపులో క్యాన్సరుతో, మరణమగుచున్నది,' అని చెప్పాడు. మరియు ఇంకా, 'ఈ చేతిరుమాలును తీసుకెళ్ళి మరియు దానిని మీ సహోదరి మీద ఉంచు, మరియు, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, ఆమె చనిపోదు గానీ, ఆమె బ్రతుకుతుందని" ఆమెతో చెప్పు' అని అన్నాడు."

134 అతడు ఇట్లన్నాడు, "ఇదే స్త్రీ మా స్నేహితురాలైయున్నది." మరియు ఇట్లన్నాడు, "మేము ఈ స్త్రీ వద్దకు ఈ చేతిరుమాలును తీసుకెళ్ళాము, లేదా, ఈ వ్యక్తి తెచ్చాడు, అహ్, ఆ వ్యక్తి..." మొదట అతడు ఇట్లన్నాడు, "ఈ స్త్రీ, ఆ ఉదయము నేను మరియు నా భార్య అక్కడికి వెళ్ళాము, మరియు ఆమెను చూసుకున్నాము. మరి ఆమె ఎంతో దయనీయమైన స్థితిలో ఉన్నది! చాలా కాలం క్రితమే, వైద్యులు ఆమె విషయంలో చేతులెత్తేశారు. ఆమె పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే ఆమెను మేము ఒక దుప్పటితో కదిలించాల్సివచ్చింది, ఆమె క్రింద మలపాత్రను పెట్టుటకు ఆమెను అలాగే లేపి, ఆమెను తిరిగి పడుకోబెట్టాల్సివచ్చింది. దుప్పటితో ఆమెను జరపాల్సివచ్చింది, ఆమె అంత దారుణమైన స్థితిలో ఉన్నది." అతడు ఇట్లు చెప్పాడు, "ఒక రాత్రి, అక్కడ, అక్కడనుండి ఎవరో చనిపోయినట్లుగా ఒక శబ్దం వచ్చింది."

135 మరది అక్కడున్న బెన్ అయ్యున్నాడు, ఆ చేతిరుమాలును, దానిని అక్కడికి తీసుకెళ్తున్నాడు. బెన్, అది నీవేనని నేను నమ్ముతున్నాను, అవునా? [సహోదరుడు బెన్ బ్రాయంట్, "ఆమేన్. ఆమేన్" అని చెప్తున్నాడు.——సంపా.] అది అక్కడున్న బెన్ సహోదరుడు, ఆ చేతిరుమాలును అక్కడికి తీసుకెళ్ళే విషయమైయున్నది, ఎందుకంటే అతడే ఆమెను అక్కడ దిగబెట్టాడు.

136 మరియు ఇతడు ఇట్లు చెప్పాడు, "ఆ మరుసటి ఉదయం, ఆమె వేయించిన యాపిల్ కేకులను తింటున్నది." మరియు ఇట్లన్నాడు, ఆమె తన స్వంత పని మాత్రమే కాదు గానీ, ఆమె పొరుగువారి పని కూడా చేస్తుంది. ఆమె ఎంతో బాగైపోయినది!" అతడింకా ఇట్లన్నాడు, "ఇప్పుడు నేను తరచుగా ఆలోచించాను. నేను గనుక ఆ బోధకుడిని ఎప్పుడైనా కలిస్తే, అతడు దేని గురించి

మాట్లాడుతున్నాడో అతనికి తెలుసు," ఇట్లన్నాడు, "నేను——నేను అతనితో మాట్లాడగోరుతున్నాను."

137 సహోదరుడు ఉడ్ నా వైపు చూశాడు, మరియు నేను అతని వైపు చూశాను. దుమ్ముపడి, చమటతో తడిచిపోయి, మురికైపోయి అక్కడ నిలబడియున్నాము, ఆ అడవులలో డేరాలు వేసుకొనియున్నాము, మరియు——మరియు ఉడతల రక్తం మా మీదంతా ఉన్నది. మరియు కావున నేను ఇట్లన్నాను, "మంచిది," నేను ఇట్లన్నాను, "ఆ...మీరు ఈ వ్యక్తితో మాట్లాడగలిగితే మరి అతడు దానిని ఎలా చేశాడో అతడు మీకు చెప్తాడని మీరంటున్నారా?"

అందుకతడు, "అవును, అయ్యా, నా ఉద్దేశ్యం అదే" అని అన్నాడు.

నేను ఇట్లన్నాను, "సరి, అది——అది ఒక మంచి విషయమైయున్నది."

138 నేను అతని యాపిల్ పండ్లలో ఒకదానిని తింటున్నాను. ఆకురాలే కాలములో, ఆగస్టులో, మీకు తెలుసు కదా, ఆ చిన్న పసుపురంగు కందిరీగలు వాటి మీద వాలుతున్నాయి. అయితే నేను ఈ యాపిల్ ను తీసుకున్నాను, మరియు నేను దానిని తిన్నాను. మరియు నేను ఇట్లన్నాను, "ఆ యాపిల్ చాలా బాగుంది." నేనింకా ఇట్లన్నాను, "ఆ చెట్టు ఎంతకాలం నుండి అక్కడున్నది?"

139 "ఓ," అతడు ఇట్లన్నాడు, "నేను ఆ చెట్టును అక్కడ, ముప్పై లేదా నలభై, లేదా ఇంకా ఎన్నో సంవత్సరాల క్రితమే నాటాను."

140 "అవును, అయ్యా." నేను ఇట్లన్నాను, "నేను నిన్ను కేవలం ఒక ప్రశ్నను అడగాలనుకుంటున్నాను." నేను ఇట్లన్నాను, "అసలు ఏ విధంగా...మరి ఆ యాపిల్ పండ్లు ఆ చెట్టు మీదనుండి రాలిపోయి యుండటాన్ని నేను చూస్తున్నాను, మరియు దాని ఆకులు రాలిపోతున్నాయి, మరియు ఇక్కడ ఇప్పుడింకా ఆగస్టు మాసము మధ్యలో ఉన్నది." మరియు నేను ఇట్లన్నాను, "మనకు ఒక్కసారి కూడా చల్లని వాతావరణం రాలేదు, మంచైనా లేదా ఇంకేదైనా లేదు, మరైనను ఆ చెట్టు మీదనుండి ఆకులు రాలిపోతున్నాయి. అది ఎందుకని జరుగుతున్నది?"

అందుకతడు, "ఆ గుజ్జు ఆ చెట్టును విడిచివెళ్ళినది" అని చెప్పాడు.

"ఓ," నేను ఇట్లన్నాను, "అది ఎక్కడికి వెళ్ళినది?"

అందుకతడు, "దిగువున వేర్లలోకి వెళ్ళినది" అని చెప్పాడు.

మరియు, "పిదప అది ఆ దిగువున ఎంత కాలం ఉంటుంది?" అని నేను అడిగాను.

"వసంత కాలంవరకు ఉంటుంది," అని అతడు చెప్పాడు.

141 మరియు నేను ఇట్లన్నాను, "పిదప అది పైకి తిరిగి వస్తుంది, మరియు మీకు ఒక నీడ కొరకు క్రొత్త ఆకులను, తినడానికి క్రొత్త యాపిల్ పండ్లను తీసుకువస్తుంది."

అతడు ఇట్లన్నాడు, "అది సరియే. ఖచ్చితంగా సరియే."

142 నేను ఇట్లన్నాను, "మంచిది, అయ్యా, నేను నిన్ను ఒకటి అడగాలనుకుంటున్నాను. దేని గురించి మాట్లాడుతున్నారో ఎరుగని వీరి

గిరించి నీవు మాట్లాడుతున్నావు కదా." నేను ఇట్లన్నాను, "ఏ జ్ఞానము ఆ గుజ్జును ఆ చెట్టునుండి వెళ్ళిపోయేలా చేస్తుందో నీవు నాకు వివరించగలవా? చలికాలమంతా అది అక్కడే ఉన్నట్లైతే, ఆ చెట్టు చనిపోతుంది. అది ఆ చెట్టు చనిపోయేటట్లు చేస్తుంది. జీవకణము ఆ గుజ్జులోనే ఉన్నది." కాబట్టి నేను ఇట్లన్నాను, "అది ఆ చెట్టుని చనిపోయేటట్లు చేస్తుంది. ఏ జ్ఞానము ఆ గుజ్జును ఆ చెట్టులోనుండి బయటకు వచ్చి, దిగువున వేర్లలోనికి వెళ్ళి, మరియు వసంత కాలం వచ్చేవరకు అక్కడ ఉండి, మరియు పిదప మరలా పైకి వచ్చి మరియు మరికొన్ని యాపిళ్ళను తెచ్చేలా చేస్తుంది?" నేను ఇట్లన్నాను, "ఒక బకెటులో నీళ్ళను నింపి మరియు దానిని ఒక స్తంభం మీద పెట్టండి, మరియు ఆగస్టులో, అది ఆ స్తంభము అడుగునకు వెళ్ళి మరియు వసంతకాలములో తిరిగి పైకి వస్తుందేమో చూడండి. గమనించారా?" నేను ఇట్లన్నాను, "ఒక నియమము ఉన్నది, ప్రకృతియొక్క నియమము ఉన్నది. ఏదో జ్ఞానము ఈ నియమమును క్రమములో పెట్టినది. అంత మాత్రమే కాదు గానీ, అదే జ్ఞానము ఆ నియమమును పనిచేయునట్లు చేయవలసియున్నది, అది ఆ గుజ్జును చెట్టు వేరులోనికి వెళ్ళి, మరియు తిరిగి వచ్చేటట్లు చేస్తుంది."

అందుకతడు ఇట్లన్నాడు, "నేను దాని గురించి ఎప్పుడూ ఆలోచించలేదు."

143 నేనిట్లన్నాను, "మీరు___ఆ గుజ్జును ఆ కొమ్మల్లోనుండి, దిగువున వేర్లలోకి వెళ్ళి మరియు తిరిగి వచ్చేలా చేసిన జ్ఞానము ఏమిటో, మీరెన్నడైనా కనుగొనగలిగితే చాలు, మరి ఆ జ్ఞానమే ఆ రాత్రి, 'వెళ్ళి, ఆ స్త్రీ మీద ఆ చేతిరుమాలును ఉంచుము,' అని నాతో చెప్పినది."

అతడు ఇట్లన్నాడు, "మరియు ఆ బోధకుడవు నీవేనా?"

నేను ఇట్లన్నాను, "అవును, అయ్యా, అది నిజమే."

144 పోయిన సంవత్సరము నేను వెళ్ళాను (అతడు చనిపోయాడు), మరియు అతని భార్య ఆ పెరడులో కూర్చొనియున్నప్పుడు, అదే చెట్టుకు కాసిన, యాపిల్ పండ్ల పొట్టు తీస్తూ ఉన్నది. సహోదరుడు___ముందు వారు మమ్మల్ని అక్కడనుండి పంపివేయాలనుకున్నారు, మేము ఎవరో వారికి తెలియలేదు. మరియు నేను వెళ్ళి మరియు దాని గురించి ఆమెతో చెప్పాను, మాకు అతని నుండి అనుమతి ఉందని చెప్పాను. మరియు దాని గురించి మాట్లాడాను, "అతడు చనిపోడానికి ముందు అతడు క్రీస్తును గూర్చి పూర్తి ఒప్పుకోలును చేశాడు," అని వారు చెప్పారు.

145 మీరు చూడండి, ఆ చెట్టు, ఏ జ్ఞానము దానిని క్రిందకు పంపిస్తుంది? అది ఒక నియమమైయున్నది. అది దేవుడు క్రమములో పెట్టిన ఒక నియమమైయున్నది. మరియు ఆ నియమము ఆ విషయాన్ని గూర్చి జాగ్రత్తవహించే దేవుని నియమమైయున్నది. ఆమేన్.

146 మీకు తెలుసా, మీరెంతగా కేకలు వేసి, మరియు "ఈ ఎండాకాలము, సూర్యుడు అస్సలు ప్రకాశించబోవడంలేదు," అని ఎంతగా చెప్పినా——ఎంతగా చెప్పినా నేను లెక్కచేయను. ఎలాగైనా, అది ప్రకాశిస్తుంది. "నేను——నేను——నేను రాత్రిని అస్సలు రానివ్వను," అని మీరెంతగా చెప్పినా లెక్కలేదు. ఎలాగైనా, అది వస్తుంది. ఎందుకంటే మనం దేనిమీదైతే జీవిస్తున్నామో,

ప్రపంచం అని పిలువబడుతున్న అట్టి ఈ స్థలము, ఇది దేవుని నియమముచేత నియంత్రించబడుతుంది.

147 ఇప్పుడు, సహోదరులారా మరియు సహోదరీలారా, నేను మిమ్మల్ని ఒకటి అడగాలనుకుంటున్నాను. మరి, మనము దేవుని ఆత్మచేత తిరిగి జన్మించినట్లైతే...దేవుడు చిన్న బలహీనమైన భాగములను మరియు పెద్ద బలమైన భాగములను కలిగియుండడు, ఆయన మొత్తంగా దేవుడైయున్నాడు! మరియు కేవలం ఒక నీడయంత స్వల్పముగా, దేవుడు మీలో ఉన్నా గానీ, అది ఒక నూతన భూమిని సృష్టించడానికి చాలినంత శక్తియైయున్నది. అది ఒక క్రొత్త చంద్రుడిని మరియు ఒక క్రొత్త సౌర మండలాన్ని సృష్టించడానికి చాలినంత శక్తియైయున్నది. అది దేవుడైయున్నాడు, మరియు అది బలమైనది! మరియు సరిగ్గా ఇప్పుడు ఇక్కడున్న ప్రతీ విశ్వాసి నిత్యజీవమును కలిగియున్నాడు, మరి అది, మీలో ఉన్న దేవుని ఆత్మయైయున్నది; అది మృతులను లేపగలిగేంత శక్తియైయున్నది, రోగులను స్వస్థపరిచే శక్తియైయున్నది, అది కక్ష్యలను స్థానములో నిలబెట్టే శక్తియైయున్నది. అయితే మీరు, అది ఒక నియమముచేత నియంత్రించబడుతుంది, అది మీలో ఉన్న ఆ ఆత్మయైయున్నది. మీరు దేవుని కుమారులు మరియు కుమార్తెలైయున్నారు. మీరు మీలో కలిగియున్న అదే ఆత్మ, పునరుత్థాన దినమున మిమ్మల్ని లేపుతుంది.

148 యేసు, ఆయన ఇక్కడ భూమి మీద ఉన్నప్పుడు, ఆయన మరణించినప్పుడు, ఆయన అంతరాత్మ పాతాళములోనికి దిగివెళ్ళినది, "మరియు చెరలో ఉన్న ఆత్మలకు ప్రకటించినది, చెరలో ఉన్న ఆత్మలు, అవి నోవాహు దినములలో దీర్ఘశాంతము ఇంకను కనిపెట్టుచుండగా పశ్చాత్తాపపడనివైయున్నవి." ఆయన శరీరము సమాధిలోనికి వెళ్ళినది. అయితే ఆయన చనిపోకముందు, ఆయన తన ఆత్మను దేవుని చేతులకు అప్పజెప్పాడు. ఆయన ఆత్మ దేవుని దగ్గరకు వెళ్ళినది, ఆయన అంతరాత్మ పాతాళములోనికి వెళ్ళినది, మరియు ఆయన శరీరము సమాధిలోనికి వెళ్ళినది. మరియు లేఖనము నెరవేరే వరకు యేసు పునరుత్థానమవ్వకుండా అడ్డుకోబడ్డాడు. ఆయన తిరిగి రాలేడు, ఎందుకంటే ఆయన మూడు దినములు మరియు మూడు రాత్రులు సమాధిలో ఉండవలసియున్నాడు. అయితే లేఖనము నెరవేర్చబడినప్పుడు, ఈ అడ్డు తొలగించబడినది; ఆయన ఆత్మ ఆయనయొక్క అంతరాత్మ వద్దకు దిగివెళ్ళినది, ఆయన అంతరాత్మ ఆయన శరీరము వద్దకు వెళ్ళినది, మరియు ఆయన తిరిగి లేచాడు.

149 మరియు మనము చనిపోయినప్పుడు, మన అంతరాత్మలు దేవుని బలిపీఠము క్రిందకు వెళ్తాయి; మరి కొన్ని ఉదయముల క్రితం, మీకు తెలిసినట్లుగా, ఒక దర్శనములో, దానిని చూడటానికి నాకు భాగ్యము ఇవ్వబడినది, "మన ఆత్మలు దాని దయచేసిన దేవునియొద్దకు పోవును, మరియు మన శరీరములు భూమియొక్క మన్నులోనికి చేరును" అని బైబిలు గ్రంథము చెప్తున్నది. కానీ ఏదో ఒక రోజు, లేఖనము నెరవేర్చబడినప్పుడు, మన ఆత్మలు దేవునియొద్ద నుండి పంపబడి, అంతరాత్మను తీసుకుంటుంది, మరియు అంతరాత్మ శరీరమును తీసుకుంటుంది. మరియు మనల్ని పైకి లేపే శక్తి, సరిగ్గా ఇప్పుడే మనలో ఉన్నది! ఇప్పుడు మనము పరలోకస్థలములలో ఉన్నాము. ఇప్పుడు మనము

పునరుత్థానపు శక్తిలో ఉన్నాము.

150 దానికి ఒక నియమము లేదంటే, దేవుని కుమారులు మరియు కుమార్తెలు బయట ఇక్కడ తమ కొరకు ఒక ప్రపంచమును సృష్టించుకొని మరియు వెళ్ళి దానిలో ఒక వ్యక్తిగత జీవితమును జీవించేవారే. మీరు దానిని చేయడానికి తగిన శక్తిని మీయందు కలిగియున్నారు. దేవుని శక్తియొక్క నీడనైనా మీరు మీలో కలిగియున్నట్లైతే, మీరు దానిని చేయడానికి శక్తిని కలిగియున్నారు. దేవుడు సర్వశక్తిమంతుడు. నా భావము ఏమిటో చూస్తున్నారా? మీలో ఉన్న శక్తి దానిని చేస్తుంది, మీరు ఒక ప్రపంచాన్ని ఉనికిలోకి పలికి మరియు వెళ్ళి దానిలో జీవించగలరు. హల్లెలూయా! విషయం అదేయైయున్నది.

151 ఇప్పుడు సంఘములో ఉన్న శక్తి అదేయైయున్నది, అయితే అది ఒక నియమము ద్వారా నియంత్రించబడుతుంది. మరియు ఆ నియమము "కొన్ని ఆజ్ఞలను పాటించేది కాదు." అది ఒక విశ్వాస నియమమైయున్నది. యేసు ఇట్లు చెప్పాడు, "నమ్మినవారికి సమస్తము సాధ్యమే." మరియు మీరు దానిని నమ్మగలిగితే, దేనిని నమ్మడానికి దేవుడు మీ ఆత్మను నడిపిస్తాడో, అది మీదే అవుతుంది. విశ్వాసము ద్వారా, మీరు మీ పాదములను మోపగలిగిన ప్రతి స్థలమును, దేవుడు మీకు అనుగ్రహిస్తాడు. ఆమేన్! అది మీదే, మీరు దానిని స్వాధీనపరచుకుంటారు, మీరు గనుక ఈ విశ్వాస నియమానికి తాళపుచెవిని కనుగొంటే అది మీకు దానిని తెరుస్తుంది. నా భావమును మీరు గ్రహిస్తున్నారా? ఆ శక్తి నియంత్రించబడేది...మీరు ఒక దేవుని కుమారుడైతే, మీరు ఒక దేవుని కుమార్తెయైతే, అది మిమ్మల్ని ఎన్నడూ విడిచిపెట్టదు. అది ఎల్లప్పుడూ మీతోనే ఉంటుంది. అయితే, మీ విశ్వాసము దానినుండి దూరం అవుతుంది, కానీ అది ఇంకనూ అక్కడే ఉంటుంది. హల్లెలూయా!

152 మీరు రక్షించబడినప్పుడు, ఈ భూమియొక్క బురద నుండి పైకి లేవడానికి దేవుడు మీకు విశ్వాసాన్ని ఇస్తాడు. మీ విశ్వాసము ఈ లోకపు కార్యాలను జయిస్తుంది. మీ విశ్వాసము ఏమిటి? మిమ్మల్ని ఒక దేవుని కుమారునిగా చేయడానికి, దేవుడు మీలో చేసిన ఆ కార్యముపై మీకున్న విశ్వాసమైయున్నది. మీరు అబద్ధాలు చెప్పడం మానేస్తారు, మీరు దొంగతనం చేయడం మానేస్తారు, మీరు త్రాగడం మానేస్తారు, ఎందుకంటే మీ విశ్వాసం మిమ్మల్ని వాటికంటే పైకి లేపుతుంది. ఆమేన్. మీరు అలా చేయకపోతే, మీకు అసలు విశ్వాసము లేనట్టే. "మరియు మీరు విశ్వాసము ద్వారా, కృపచేతనే రక్షించబడియున్నారు."

153 మీ విశ్వాసం ఎంతగా విడుదల చేయబడితే, మీరు అంతటి శక్తిని కలిగి ఉండగలరు, ఎందుకంటే ఆకాశమును మరియు భూమిని సృష్టించగల శక్తి మీలోనే నివసిస్తుంది. దేవుడు మీలో నివసించుచున్నాడు, మరియు మీరు దేవుని కుమారులు మరియు కుమార్తెలైయున్నారు. ఆమేన్! విషయం అదేయైయున్నది. అయితే, అది మీ విశ్వాసమైయున్నది. యేసు ఇట్లన్నాడు, "మీ విశ్వాసము చొప్పున, మీకు కలుగునుగాక. మీరు నమ్మగలిగితే, సమస్తమును సాధ్యమే. నిశ్చయముగా, మీరు ఈ పర్వతముతో 'కదలిపొమ్ము,' అని చెప్పి, మరియు సందేహము లేకుండా, మీరు చెప్పినది జరుగునని నమ్మితే చాలు!"

154 అటువంటప్పుడు మనలో నివసిస్తున్న ఈ గొప్ప విమోచకుడైన క్రీస్తునందు, సంఘమును ఎన్నడూ విడిచిపెట్టని ఈ కొట్టబడిన బండయందు, విశ్వాసము

కలిగియున్న మనము ఎటువంటి ప్రజలమై ఉండాలి? “ఇదిగో నేను యుగసమాప్తి వరకు, సదాకాలము మీతో కూడా ఉన్నాను,” కల్వరి నుండి సంఘములోనికి కుమ్మరించబడిన రక్షణయు శక్తియు గల ఆ గొప్ప ప్రవాహముయొక్క నిత్యమైన-సన్నిధి; జీవముగల దేవునియొక్క నిత్యమైన-సన్నిధి, ఆ గొప్ప ప్రవాహము, మన ప్రయాణములో మనతో కూడ వచ్చే ఆ కొట్టబడిన బండ.

155 ఇశ్రాయేలు తమ విశ్వాసాన్ని కోల్పోయారు. వారు త్రోవ తప్పిపోయారు. వారు మాంసము వండుకొను కుండల కొరకు పరితపించడం మొదలుపెట్టారు. వారు గనుక విశ్వాసముతో నిలిచియుండి, మరియు దేవుడు వారిని దేశములోనికి తీసుకెళ్ళబోతున్నాడని నమ్ముతున్నట్లైతే, వారిని ఆటంకపరిచేది ఏదీ ఉండేది కాదు. వారు ఇదివరకే సముద్రాలను తెరిచారు, వారు తమ శత్రువుల మీదకు తెగుళ్లను రప్పించారు, వారు తమ వెనుక వారి శత్రువులను సిలువ వేసి, మరియు ఆ దేశములోనికి ప్రవేశించారు, మరి అయినను వాగ్దానములోనికి వెళ్ళడానికి విశ్వాసమును కలిగిలేరు.

156 యెహోషువా మరియు కాలేబులు ఆ విశ్వాసమును కలిగియున్నారు! వారు ఇట్లన్నారు, “మనకు ఎదురయ్యే దేనినైనా జయించుటకు మనమెంతో సమర్థులమైయున్నాము.”

157 సంఘముతో ఉన్న సమస్య అదే. మనము ప్రతి వ్యాధిని జయించగలము. మనం మనలో శక్తిని కలిగియున్నాము. మనము దేవునియొక్క కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము, మన ఎదుట ఏదియు నిలబడజాలదు. ఒకటే విషయం ఏమిటంటే, ఆయన దానిని నమ్మేవారిని కనుగొనగోరుతున్నాడు, దేవుడు ఇదివరకే మీ కొరకు చేసిన కార్యమును నమ్మేవారిని కనుగొనగోరుతున్నాడు. మనము అయ్యుంటాము కాదు; మనము ఇప్పుడు అయ్యున్నాము! మరియు ఆ ఆత్మయొక్క నిత్యముగ-నుండు సన్నిధి మనతో ఉన్నది. ఆమేన్! విషయం అదేయైయున్నది.

158 *బండ నుండి నిత్యము-ప్రవవహించే నీరు* అని, ఈ ఉదయం ఆ అంశము గురించి నేను చెప్పినప్పుడు నా భావము అదేయైయున్నది. బండనుండి నిత్యము-ప్రవహించే నీరు సరిగ్గా ఇప్పుడు ఇక్కడ ఉన్నది, కల్వరి వద్ద కొట్టబడిన ఆ బండనుండి నిత్యము-ప్రవహించే నీరు ఇక్కడున్నది. కల్వరి వద్ద ఆ పరిశుద్ధాత్మ ఆయనలోనుండి బయటకు వచ్చినప్పుడు, పెంతెకొస్తు దినమున మరలా సంఘము మీదకు వచ్చినది, అదే పరిశుద్ధాత్మ ఈ ఉదయం ఇక్కడ ఉన్నది. మరియు అది మనకు ఒక వాగ్దానమును ఇచ్చినది!

159 ఆ కారణమును బట్టియే, రోగుల ఎదుట నడుస్తున్నప్పుడు, ఆవలిన ఆయన నాకు ఆజ్ఞాపించినదానిని, నేను నమ్ముతాను; దేవుడు ఆలాగున చెప్పాడు! ఆ విధంగానే దర్శనములు కలుగుతాయి; దేవుడు దానిని వాగ్దానము చేశాడు! దేవుడు అబద్ధమాడజాలడు.

160 దానిని నమ్మండి! మీరు దానిని నమ్మవలసియున్నది. ఆ అవరోధాన్ని తొలగించి, మిమ్మల్ని దానిలో ప్రవేశింపజేయడానికి దానిని తెరవగలుగుటకు, అక్కడ ఏదో ఉండవలసియున్నది. ఈనాడు మనకు కావలసింది మరింత శక్తి కోసం ప్రార్థించడం కాదు. మీరు ఒక క్రొత్త భూమిని సృష్టించగలుగుటకు

చాలినంత శక్తిని కలిగియున్నారు. ఆ శక్తిని ఉపయోగించడానికి తగిన విశ్వాసము ఇప్పుడు మీకు అవసరమైయున్నది. ఆ జీవితాన్ని నియంత్రించడము, మరియు ఒక దైవభక్తిగల జీవితాన్ని జీవించడము మీకు అవసరమైయున్నది, ఎంతగా అంటే మీరు దేవుడిని ఏదైనా అడిగినప్పుడు, మీరు ఎరిగియుంటారు! దాని విషయంలో, మనకు దేవునియందు నమ్మకం ఉంది. మనకు తెలుసు, మనము ఆయన ఆజ్ఞలను నిర్వర్తించినట్లైతే, మనము ఆయనతో నడిచినట్లైతే, ఆయన మన నుండి ఏ మేలును బిగబట్టియుంచడు. దేవుడు మనతో నడుచుట. ఓ, మై!

161 వారు చేయవలసినది ఒకేఒక్కటి ఉన్నది. వారు చేయవలసినది ఒకేఒక్కటి ఉన్నది, అదేమిటంటే, తిన్నగా మార్గంలో కొనసాగడమైయున్నది. ఇటువైపుకు తొలగిపోవడం, మరియు అటువైపుకు తొలగిపోవడం కాదు; కానీ మార్గంలోనే నిలకడగా కొనసాగాలి! సంఘానికి కూడా చేయవలసిన పని ఒకేఒక్కటి ఉన్నది, మార్గంలోనే నిలిచి ఉండడం! వారికి ఒక అగ్నిస్తంభం ఉన్నది, ఆ అగ్నిస్తంభాన్ని వెంబడించడం ద్వారా, వారు సరైన మార్గంలో కొనసాగవలసియున్నారు. వారిని నడిపించినది అదేయైయున్నది. వారు చూడగలిగిన వారి లక్ష్యం, ఆ అగ్నిస్తంభమేయైయున్నది. అది మోషే ద్వారా పనిచేయడాన్ని వారు చూశారు, మరియు ఆయనే తమ నాయకుడని వారు తెలుసుకున్నారు.

162 ఈనాడు మనము వాక్యమును కలిగియున్నాము. మనము వాక్యమును వెంబడిస్తున్నాము. మరియు వాక్యము విశ్వాసులలో పనిచేయడాన్ని మనము చూస్తున్నాము, మరప్పుడు, అది ఆ విధంగానే ఉన్నదని మనకు తెలుసు. దేవుడు మనతో పనిచేస్తూ, వెంబడిస్తున్న సూచనల ద్వారా వాక్యమును నిర్ధారిస్తున్నాడు! మనము వాక్యముతోనే నిలబడతాము. వాక్యమే ఫలితాలను ఉత్పత్తి చేస్తుంది.

163 వారు మోషేతో నిలిచియున్నారు. ఎందుకంటే, ఆ అగ్నిస్తంభము, మరి మోషే దానిని వెంబడించాడు. మరియు వారు వెంబడించారు. మోషేను ఎదిరించడం మొదలుపెట్టినప్పుడు, మరియు దేవునికి విరోధముగాను మోషేకి విరోధముగాను గొణిగినప్పుడు, వారు ఒకవైపుకు మరియు మరొక వైపునకు తిరుగులాడారు. సమస్యలు వచ్చాయి. ఖచ్చితంగా.

164 మనము వాక్యముతో నిలబడతాము, మరియు వాక్యము సూచనలను ఉత్పత్తి చేస్తుంది. యేసు ఇట్లు చెప్పాడు, "వాక్యమును నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి." చూడండి, అది వాక్యముతో-‐-మీరు వాక్యముతో నిలిచియుండండి, వాక్యమే సూచనలను ఉత్పత్తి చేస్తుంది. కానీ, మోషే, అతడు ఏమి చేశాడు?

165 వారు మార్గము తప్పి తిరుగులాడారు, మరియు వారేమి చేశారు? వారి దారిని విడిచి తిరుగులాడారు, మరియు వారి నీటి సరఫరాను వారు కోల్పోయారు.

166 ఈనాడు సంఘము చేసినది అదేనని నేను అనుకుంటున్నాను. అది లేఖనముల మార్గమును విడిచి తిరుగులాడుతున్నది. వారు ఇజములలోనికి దిగిపోయారు. వారు చేయకూడని చిన్న చిన్న కార్యాలలోనికి వారు దిగిపోయారు. వారు కొన్ని సంగతులను అలవరచుకున్నారు. వారు అపొస్తలుల మతసిద్ధాంతము వంటి సంగతులను అలవరచుకున్నారు. బైబిలులో మీరు దానిని ఎక్కడ కనుగొంటారు? వారు చదివే జపమాలలను వారు అలవరచుకున్నారు. ఒక

అనుభవానికి బదులు వారు సంఘశాఖలను అలవరచుకున్నారు. తిరిగి-జన్మించే అనుభవానికి బదులు వారు కరచాలనము చేయడాన్ని అలవరచుకున్నారు. నీటి బాప్తిస్మమునకు బదులు వారు చిలకరించడాన్ని అలవరచుకున్నారు. బైబిలులో అసలు అటువంటిది లేనే లేనప్పుడు, వారు "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ" అనే దుష్ట రూపాన్ని స్వీకరించారు. "యేసు క్రీస్తు నామములో!" అని బైబిలు చెప్పినది. అదే నీళ్ళు మీకు కావాలంటే మీరు చేయవలసిన ఒకే ఒక్క కార్యమున్నది, తిరిగి ఆ మార్గములోకి రావడమే. తిరిగి రండి...ఆయన విడిచివెళ్ళలేదు; ఆయన ఇంకను ఇక్కడ ఉన్నాడు. మీరు క్రీస్తుకు బదులు మతసిద్ధాంతములను తీసుకున్నారు. మొండి పట్టుపట్టి మీరు దూరంగా వెళ్ళిపోయారు.

167 ఒకడు, "మంచిది, నేను ఒక మెథడిస్టును" అని అన్నాడు.

ఇంకొకడు, "నేను ఒక బాప్టిస్టును" అని అంటాడు.

అప్పుడు, నీవు ఒక క్రైస్తవుడవు కాదని అది చూపిస్తుంది. మనము క్రీస్తువారమైయున్నాము! మనము ఆయనకు చెందియున్నాము.

మీరు ఇట్లంటారు, "మంచిది, నేను, ఒక బ్యాప్టిస్టునైనప్పటికి కూడానా?"

నీవు అయ్యున్నదంతా అది మాత్రమేయైతే, అప్పుడు నీవు క్రీస్తువాడవు కానేకాదు, నీవు ఒక బ్యాప్టిస్టువు.

మీరు ఇట్లంటారు, "మంచిది, నేను పెంతెకొస్తువాడను."

నీవు కేవలం సంఘశాఖపరముగా ఒక పెంతెకొస్తువైతే, నీవు అది మాత్రమేయైయున్నావు.

168 కానీ, నీవు పెంతెకొస్తు అనుభవమును కలిగియున్నట్లైతే! మరియు పెంతెకొస్తు వాక్యము ఒక పెంతెకొస్తు అనుభవమును తీసుకొనివస్తుంది! అప్పుడు ఆ శిష్యులు చేసిన అదే కార్యమును చేయండి, మీరు పరిశుద్ధాత్మతో నింపబడేవరకు పైన అక్కడ వేచియుండండి.

169 మరియు పిదప మీరు వాక్యమునకు విరుద్ధంగా మారితే, మీలో ఉన్న ఆ ఆత్మ వాక్యము చెప్తున్నదానికి వ్యతిరేకముగా వెళ్తున్నట్లైతే, అప్పుడది పరిశుద్ధాత్మ కాదు. అది పరిశుద్ధాత్మను అనుకరిస్తున్న దయ్యమైయున్నది. మనము దానితో ఏ స్థితికి వెళ్ళామో మీరు చూస్తున్నారా? ఓ, మనలో కొందరు భాషలలో మాట్లాడినారు, మనము బిగ్గరగా అరచి స్తుతించే సమయాలను మరియు మొదలగువాటిని కలిగియున్నాము, మరి ఈ మిగతా అన్నిటినీ నిరాకరించాము. మనము లేఖనములో లేని ప్రతిదానిని సంఘములోనికి రానిచ్చాము. ఈనాడు మనము ఏ స్థితికి వచ్చాము? మనము తిరిగి మరొక ఎడారికి, ఎండిపోయిన సంఘసంస్థకు వచ్చాము. మనము సంస్థాగతమైపోయి, మన నీళ్ళను కోల్పోయాము. పెంతెకొస్తు చేసినది సరిగ్గా అదేయైయున్నది. అది సంస్థగా మారడం మొదలుపెట్టినప్పుడు, అది సహవాసమును బ్రద్దలు చేసి, మరియు, "మంచిది, ఇప్పుడు ఈ వ్యక్తి దానిని నమ్ముచున్నట్లైతే, మేము సహవాసము చేయము," అని అన్నారు.

170 వెళ్ళండి, అతడు సత్యవాక్యమునొద్దకు, సత్యముయొక్క జ్ఞానమునకు వచ్చే వరకు, అతనితో నిలిచియుండండి. అది ఏమైనాగాని, ఎలాగైనా, దానిని వదిలేయండి. అలాగే కొనసాగండి, సహోదరులవలె ఉండండి.

171 కానీ, ఓ, మనము సంస్థాగతము చేయాల్సిందే, మరియు ఇట్లు చెప్పాల్సిందే, “మంచిది, మీరు ఏకత్వపువారు కాదు గనుక, మీరు ద్విత్వపువారు కాదు గనుక, లేదా త్రిత్వపువారు కాదు గనుక, లేదా ఇది కాదు గనుక, మేము మీతో సహవాసము చేయము.” పిదప మనము దానిని చేసినప్పుడు, మనము ఏమి చేస్తాము? మనల్ని మనము మరలా నేరుగా ఒక ఎడారిలోకి తెచ్చుకుంటాము. అది నిజము!

172 అయితే గుర్తుంచుకోండి, ఇశ్రాయేలీయులు దారిలో నుండి, వాగ్దాన దేశమునకైన మార్గము నుండి తొలగిపోయినప్పుడు, ఆ బండ ఎన్నడూ వారిని విడిపెట్టలేదు; అది సరిగ్గా అక్కడే ఉన్నది, నీళ్ళు అలాగే ఉన్నాయి. పరిశుద్ధాత్మ కూడా అలాగే, సరిగ్గా అక్కడే ఉంటున్నాడు. మనము ఎక్కడికో తిరగాల్సిన అవసరంలేదు.

173 ఇప్పుడు, దేవుడు ఇక్కడ మనకు ఒక గొప్ప విషయమును బోధిస్తాడు. దేవుడు ఇక్కడ మనకు ఒక పాఠమును నేర్పిస్తాడు. క్రీస్తు ఒక్కసారి కొట్టబడ్డాడు, మనకు ఒక పెంతెకొస్తు అనుభవమును ఇచ్చాడు, అందరి కొరకు, ఒక్కసారే కొట్టబడ్డాడు. ఇప్పుడు, ఆ బండ కొట్టబడినప్పుడు, అది మరలా కొట్టబడాల్సిన అవసరము లేదు. అది ఒక్కసారే కొట్టబడినది.

174 ప్రాయశ్చిత్తమునందు సన్నగిల్లిన విశ్వాసమును చూపిస్తూ, దానిని రెండవసారి కొట్టడం వలన మోషే ఒక పొరపాటు చేశాడు. కానీ క్రీస్తు ఒక్కసారి కొట్టబడినప్పుడు, ఆయన మరలా కొట్టబడాల్సిన అవసరము లేదని మనకు తెలుసు. మంచిది, మోషే ఏమి చేస్తున్నాడు? మోషే ఏదో క్రొత్తదానిని స్థాపిస్తున్నాడు, ఒక క్రొత్త విషయాన్ని చేయడానికి ప్రయత్నిస్తున్నాడు.

175 మరియు ఈనాడు మన మతపెద్దలు ఆ విధంగానే చేశారు. వారు ఏదో ఒక క్రొత్తదానిని తయారుచేయడానికి ప్రయత్నించారు. “మేము మా కొరకు అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ ను తయారుచేసుకుంటాము. మేము మా కొరకు పెంటికోస్టల్ చర్చ్ ఆఫ్ గాడ్ ను తయారుచేసుకుంటాము. మేము మా కొరకు జనరల్ కౌన్సిల్ ను తయారుచేసుకుంటాము. మేము మా కొరకు *దీనిని*, *దానిని*, లేదా ఆ మరొకదానిని తయారుచేసుకుంటాము.” దేవుడు చేసినది అది కాదు. అది ఆయన ఆలోచన కాదు.

176 క్రీస్తు ఒక్కసారే కొట్టబడ్డాడు. అది అసలైన అనుభవమైయున్నది. అది అసలైన మార్గమైయున్నది. పెంతెకొస్తు దినమున, పేతురు, “మీలో ప్రతివాడును, పశ్చాత్తాపపడి, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందండి,” అని అన్నాడు.

177 “మేము ‘తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలో’ చిలకరిస్తాము, దాని గురించి అన్ని విధములైన మతసిద్ధాంతములను మరియు ప్రతిదానిని ఇస్తాము.” మనము వాక్యము నుండి తొలగిపోయినప్పుడు, మనము ఎక్కడికీ వెళ్ళలేకపోవడంలో ఎటువంటి ఆశ్చర్యమూ లేదు. చూశారా?

178 దేవుడు మనకు ఒక పాఠమును నేర్పిస్తాడు. మోషే ఈ విధంగా చెప్పవలసినవాడు కాదు, “ఇప్పుడు మనము ఇక్కడ ఒక క్రొత్తదానిని ప్రారంభించుదాము, మరియు మనము సంస్థాగతము చేసి మరియు మనము క్యాథలిక్ సంఘమును తయారుచేద్దాము.” వారు తయారుచేసిన మొదటిది అదేయైయున్నది. అంతే కాదు, పిదప కొంతకాలం తర్వాత, “మంచిది, దీని

నుండి మనము ఒక క్రొత్తదానిని తయారుచేద్దాము, మనము లూథరన్ ను తయారుచేద్దాము." తర్వాత ఆంగ్లికన్లు వచ్చారు, మరియు ఆ తర్వాత బ్యాప్టిస్టులు, మరియు ఇంకా ఏమిటి, క్యాంప్బెల్లైట్లు, మరియు చర్చ్ ఆఫ్ క్రైస్ట్ వారు వచ్చారు, మరియు క్రీస్తు విరోధి, మరియు ఇంకా ఇతరమైనవన్నీ వచ్చాయి. చూడండి, వారంతా, ఒకరివెంబడి ఒకరు, ఒకరి వెంబడి ఒకరు, సంఘశాఖలను మరియు సంఘసంస్థలను తయారుచేసుకుంటూ వెళ్ళడం మొదలుపెట్టారు. విషయం అది కాదు. అక్కడ వారేమి చేస్తున్నారో చూస్తున్నారా? ఒక క్రొత్తదానిని ప్రారంభించడానికి, వారు బండను మరలా కొడుతున్నారు. మనకు ఒక క్రొత్త సిద్ధాంతము అవసరము లేదు.

179 బైబిలులో ప్రతి వ్యక్తికి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము ఇవ్వబడినది. బైబిలులో పరిశుద్ధాత్మను పొందుకున్న ప్రతీ వ్యక్తి, దేవుని మార్గములోనే వచ్చారు, అది ఏ విధంగా ఉండాలని దేవుడు ప్రదర్శించాడో సరిగ్గా ఆ విధంగానే వచ్చారు. వారు అదే కార్యమును చేశారు. వారు అదే అనుభవమును పొందుకున్నారు. వారిని అవే సూచనలు వెంబడించాయి. వారిని అవే క్రియలు వెంబడించాయి. ఎందుకు? వారు ఆ బండ ద్వారా జీవించారు. వారు అదే నీటిని పొందుకున్నారు.

180 మరియు, ఈనాడు, మనము ఇన్ని మతసిద్ధాంతములను మరియు సంఘశాఖలను కలిగియుండటానికి కారణమేమిటంటే, మనము ఏదో ఒక క్రొత్తదానిని ప్రారంభిస్తున్నాము గనుకనైయున్నది. మనకు ఏ క్రొత్తది అవసరము లేదు. వెనుకకు వెళ్ళండి!

181 మోషే ఆ బండను మరలా కొట్టాల్సినవాడు కాదు, ఏదో క్రొత్తదానిని ప్రారంభించాల్సినవాడు కాదు. అతడు వారితో, ఆ అసలైన బండ గురించి మాట్లాడవలసియున్నాడు. ఓ, మీరు దానిని గ్రహిస్తున్నారని నేను ఆశపడుతున్నాను! మోషే ఆ అసలైన, కొట్టబడిన బండ గురించి మాట్లాడవలసియున్నాడు; దానిని మరలా కొట్టడానికి ప్రయత్నించడం కాదు గానీ, ఒక క్రొత్తదానిని ప్రారంభించడానికి ప్రయత్నించడం కాదు గానీ, ఆ పాతదానితో మాట్లాడవలసియున్నాడు.

182 దేవా, నాకు సహాయము చేయుము! నేను ఒక పేదవాడిగా మరణించినా గానీ, పల్పిట్ మీద, నేను ఆ అసలైన బండ గురించే మాట్లాడుతాను! నేను ఆ అసలైన అనుభవము గురించే మాట్లాడుతాను. వారికి బాప్తిస్మమునిచ్చిన ఆ అసలైన లేఖనముల గురించే నేను మాట్లాడుతాను, "పాపక్షమాపణ నిమిత్తము, మీలో ప్రతివాడును, పశ్చాత్తాపపడి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందండి, మరియు పరిశుద్ధాత్మ అను వరమును పొందుకుంటారు." బండ నుండి ప్రవహిస్తున్న నీటియొక్క నిత్యమైన-సన్నిధి ఇంకను మనతో ఉన్నది. అది అదే కార్యమును తీసుకువస్తుంది. అది దర్శనములను తీసుకువస్తుంది. అది స్వస్థతలను తీసుకువస్తుంది. అది ప్రవచనములను తీసుకువస్తుంది. వారు చేసిన ప్రతీదానిని అది తీసుకువస్తుంది.

183 ఇశ్రాయేలు తిరిగి మరలా లేఖనములతో వరుసలోనికి వచ్చినప్పుడు, మరియు తిరిగి మార్గములోనికి వచ్చినప్పుడు, వారు వాగ్దాన దేశమునకు వెళ్ళిపోయారు. కానీ వారికి నలభై సంవత్సరాలు పట్టింది.

184 పెంతెకొస్తు దాదాపు నలభై లేదా యాభై సంవత్సరాల నుండి ఉన్నది, అరణ్యములో అటు ఇటు తిరుగుతూ ఉన్నది. బండ వద్దకు తిరిగిరండి! అది కనుచూపు మేరలో ఉన్నది. అది ఇక్కడే ఉన్నది, సరిగ్గా ఇక్కడ వాక్యములో వ్రాయబడియున్నది. ఆయన ఎల్లప్పుడూ చేసే అదే కార్యమును ప్రదర్శిస్తూ పరిశుద్ధాత్మ ఇక్కడ ఉన్నాడు, కావున ఆ నీటియొక్క నిత్యమైన-సన్నిధి ఇక్కడున్నది. కేవలం దాని దగ్గరకు తిరిగిరండి, మునుపటిదాని వద్దకు, అసలైనదాని వద్దకు తిరిగిరండి. అసలైనదానిలో అది ఎలాగున్నది?

185 "సరి, వారు బోధకునితో కరచాలనము చేశారా"? అటువంటిదేదీ లేదు. "వారు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో' బాప్తిస్మము పొందారా"? అటువంటిదేదీ లేదు. బైబిలులో, ఎక్కడైనా గానీ, లేదా బయటైనా గానీ, బైబిలుకు వెలుపల మూడువందల సంవత్సరాల వరకు కూడా, "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ," నామములో ఒక్క వ్యక్తికి కూడా బాప్తిస్మము ఇవ్వబడలేదు. అది ఒక క్యాథలిక్ సిద్ధాంతమే గానీ, ఒక బైబిలు బోధ కాదు. చూశారా?

186 వారు పరిశుద్ధాత్మను కలిగియున్నారు. నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడించాయి. ఈనాడు అది మరలా దానినే చేస్తుంది. ఆ బండ, ఆ కొట్టబడిన బండ ముందెప్పుడూ ఉన్నట్లే ఇప్పుడను ఎంతో సజీవమైనదై-యున్నది!

187 మనమిట్లు చెప్పకుండా ఉందాము, "మంచిది, మీరు వచ్చి మరియు మా పెంతెకొస్తు సంఘములో చేరండి, మా పెంతెకొస్తు పరిధులలోకి రండి." "లేదు, మీరు వచ్చి మా బ్యాప్టిస్టులో లేదా మెథడిస్టులో, లేదా ప్రెస్బిటేరియన్ లో, లేదా క్యాథలిక్కులో చేరండి." అది ఏమిటి? అది ఆ బండను మరలా కొట్టడమైయున్నది, ఏదో ఒక క్రొత్తదానిని ప్రారంభించడమైయున్నది.

188 వారి పాపక్షమాపణ కొరకు, "పశ్చాత్తాపపడి, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందండి" అని, "మరియు నమ్మినవారిని ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి" అని, వారితో చెప్పండి. ఇప్పుడు మీరు తిరిగి అదే దారిలో ఉన్నారు, తిరిగి అదే నీటి వద్దకు వెళ్తున్నారు. అదే నీరు అదే ఉత్తేజాలను ఇస్తుంది. అది శరీరమునకు అదే దిద్దుబాటును ఇస్తుంది. అది అదే శుద్ధీకరించే శక్తిని ఇస్తుంది. అది అదే స్వస్థతా శక్తిని ఇస్తుంది. మనము అదే ఆత్మ వద్దకు తిరిగివస్తే చాలు, అది అప్పుడు చేసిన అదే కార్యమును చేస్తుంది.

189 ద్రాక్షావల్లిలోని జీవము ద్రాక్షాపండ్లను ఉత్పత్తి చేస్తుంది. పోయిన సంవత్సరము అది ఉత్పత్తి చేస్తే, ఈ సంవత్సరము కూడా అది దానినే ఉత్పత్తి చేస్తుంది. అది దేవునియొక్క నియమమైయున్నది. దేవుని నియమమేమిటంటే, అది ఒక ద్రాక్షావల్లియైతే, దానిని అలాగే వదిలివేయండి, అది ద్రాక్షాలను ఉత్పత్తి చేస్తుంది. మీరు దానిని వేరే దేనితోనో సంకరము చేయగలరు, కానీ దానిని అలాగే వదిలేయండి మరియు అది మరలా అదే ద్రాక్షాలను తీసుకువస్తుంది.

190 కాబట్టి, మనము సంఘమును పెంటికోస్టలిజముతో, బ్యాప్టిస్టిజముతో, మెథడిస్టిజముతో, ప్రెస్బిటేరియనిజముతో, యాంగ్లికన్ ఇజముతో, మరియు ప్రతివిధమైన ఇజముతో సంకరము చేశాము. మీరెందుకని దానిని అలాగే వదిలేయకూడదు? ఆ తీగె వద్దకు తిరిగిరండి, అది అదే శక్తిని తిరిగి తీసుకువస్తుంది. ఆమేన్! ఆమేన్! నేను దానిని ఇష్టపడుతున్నాను.

191 “ఏదైనా క్రొత్తదానిని ప్రారంభించడం.” మనము దానినే చేశాము. మన అధికారమును చూపించుకోడానికి ప్రయత్నించడం కాదు. “డాక్టర్ ఫలానా-మరియు-ఫలానావారు ఆ ఫలానా-మరియు-ఫలానా-మరియు-ఫలానా యొక్క ఆ గొప్ప ఫలానా-మరియు-ఫలానా- సంఘమునకు వ్యవస్థాపకుడైయున్నాడు.” విషయం అది కాదు.

192 మోషే దానినే చెప్పాడు, “నేను ఏమి చేయగలనో నేను వారికి చూపిస్తాను. ఎలాగైనా, నేను దానిని రప్పిస్తాను!” అతడు దానిని కొట్టాడు, అవి రాలేదు. అతడు మరలా, “నేనేమి చేయగలనో చూపిస్తాను!” అని కేకవేశాడు. దాని నిమిత్తము దేవుడు అతనితో వ్యవహరించాడు.

193 మీరు “కేవలం ఏదో సంఘశాఖను పట్టుకొనియుంటే చాలు,” అని మీరు అనుకోకండి. దాని నిమిత్తము దేవుడు మీతో వ్యవహరిస్తాడు. అది ఖచ్చితంగా నిజము. మీరు ఆ అసలైనదాని వద్దకు తిరిగి రావలసియున్నారు. తిరిగి రండి.

194 కేవలం ప్రజలతో మాట్లాడండి. (“మీరు వచ్చి మా సంఘములో చేరండి. మీరు వచ్చి మా మతసిద్ధాంతమును వల్లించండి,” అని వారికి చెప్పకండి.) “మీరు తిరిగివచ్చి మరియు పశ్చాత్తాపపడండి, మరియు మీ పాపక్షమాపణ నిమిత్తము, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందండి; మరియు మీ హృదయము సరిగ్గా ఉన్నట్లైతే, మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుతారు. మరియు విశ్వాసులను ఈ సూచకక్రియలు వెంబడిస్తాయి. ఒక విశ్వాసుల గుంపు, వారితో ఈ సూచకక్రియలు వెళ్తాయి.” ఎందుకని? ఆ బండ, ఆ కొట్టబడిన బండ ఉన్నది మరియు ఆయనయొక్క జీవజలములు బయటకు వస్తున్నాయి, ఆయన ఆ వెనుక చేసిన అదే కార్యమును ఉత్పత్తి చేస్తున్నది. అది అట్లు చేయకుండా ఉండలేదు. ఓ, అవును.

195 మనము ఫోజులు కొడుతూ, మరియు, “మేము మెథడిస్టులము, మరియు బ్యాప్టిస్టులము,” అని చెప్పగోరుతాము.

196 కేవలం ఆ బండతో మాట్లాడండి, ఆయన నిత్యము-ఉన్నాడు. దానిలో చేరడానికి ప్రయత్నించకండి. నేను ఇక్కడ “చేర్చడం” అని వ్రాసుకున్నాను. దానిలో చేరడానికి ప్రయత్నించకండి. మీరు దీనిలో చేరలేరు, ఆ ఒక్కటి మాత్రం ఖచ్చితం. మీరు మెథడిస్టులో చేరగలరు, మీరు బ్యాప్టిస్టులో చేరగలరు, మీరు పెంతెకొస్తువారిలో చేరగలరు, మీరు ఆంగ్లికన్ వారిలో చేరగలరు, కానీ మీరు దీనిలో చేరలేరు. లేదు. మీరు దీనితో నింపబడవలసియున్నారు. దానిలో చేరకండి; కేవలం దానితో నింపబడండి. అంతే. దేనితో నింపబడాలి? శక్తితో నింపబడాలి, ఆత్మతో నింపబడాలి, జీవముతో నింపబడాలి, ఆనందముతో నింపబడాలి, మీ జీవితములో సమాధానముతో, దీర్ఘశాంతముతో, దయాళుత్వముతో, మంచితనముతో, పరిశుద్ధాత్మ శక్తితో నింపబడాలి, ఏలయనగా నిత్యమైన సన్నిధి అక్కడున్నది. గుర్తుంచుకోండి.

ఆలస్యమవుతున్నది గనుక నేను ముగించవలసియున్నది.

197 అయితే, గుర్తుంచుకోండి, ఆ బండ ఎన్నడూ వారిని విడిచిపెట్టలేదు. అది వారిని ఎన్నడూ విడిచిపెట్టలేదు. మరియు క్రీస్తు మనల్ని ఎన్నడూ విడిచిపెట్టడు; క్రీస్తు, “నేను యుగసమాప్తి వరకు, సదాకాలము మీతో కూడ ఉంటాను” అని

చెప్పాడు. అది సరియేనా? మరియు హోరేబు నుండి నెబో వరకు కూడా ఆ బండ వారితోనే ఉన్నది. అది ఉన్నది. దిగువున యోర్దాను వద్దకు వెళ్ళినా, అదింకను అక్కడ ఉన్నది. ఓ దేవా, నేను దానిని యోర్దాను వద్ద చూడగోరుతున్నాను!

198 మోషే, అతడు యోర్దాను వద్ద ఉన్నప్పుడు, ఆ దారియందంతటా ఆ బండ అతనితో కూడా ఉన్నది. మరియు అతడు పైన అక్కడ నిలబడియున్నాడు, భక్తివిడిచి మరియు దేవుని నుండి దూరమైపోయిన ఒక——ఒక ప్రజల గుంపును అతడు చూస్తున్నాడు. అతని గుండె వారి కొరకు పరితపిస్తూ ఉన్నది. మరియు అతడు యోర్దానును చూశాడు. అక్కడ అతడు యోర్దాను వద్ద ఉన్నాడు. నేను, ఆత్మసంబంధమైన యోర్దాను గురించి, మాట్లాడుతున్నాను. మరియు అదిగో అతడు అక్కడ నిలబడియున్నాడు, మరణము అతణ్ణి సమీపిస్తున్నది. అయితే అతడు చూశాడు, మరియు అదిగో అతని ప్రక్కన అక్కడ ఆ బండ ఉన్నది. అతడు ఆ బండను ఎక్కాడు, మరియు దూతలు వచ్చి, అతణ్ణి తీసుకొనివెళ్ళారు.

199 "నేను నిన్ను ఏ మాత్రమును విడువను ఎన్నడును ఎడబాయను." కాలము ఎంత కష్టముగా మారినా గానీ, మనము ఎంత వృద్ధులమైనా గానీ, మనము ఎటువంటి మరణముతో మరణించినా గానీ, గుర్తుంచుకోండి, ఆ బండ యోర్దాను వద్ద ఉంటుంది. అది ఎంతమాత్రమును విడువదు ఎన్నడూ ఎడబాయదు. కేవలం దానిని గుర్తుంచుకోండి. ఆ బండ నుండి ప్రవహించే నీటియొక్క నిత్యమైన-సన్నిధి జీవితమంతటి గుండా, మరియు యోర్డాను వద్ద కూడా మనతో ఉంటుంది.

200 మనం మన తలలు వంచుకుందాము. [ఒక సహోదరుడు ఒక హెచ్చరికను ఇస్తున్నాడు——సంపా.]

201 ఆ ఆత్మ మన మధ్య కదలాడుతుండగా, దేవుని ఆత్మ మన మధ్య కదలాడుతుండగా, ఈ ఉదయం క్రీస్తుని ఎరుగనివారు ఎవరైనా ఇక్కడ ఉన్నారా, మరి మీరు——మీరు ఆ బండకు సమీపముగా లేకుండా, ఈ ఉదయం దానితో సమాధానంలేని స్థితిలో ఉన్నారా? కానీ అది ఇక్కడ ఉన్నదని మీకు తెలుసు. అది అంతటా పనిచేయడాన్ని చూడండి, ఆయన కదలాడటాన్ని చూడండి, అది ప్రజలపై కదలాడుటను చూడండి. అది నిత్యము-ప్రవహించే నీరుయైయున్నది. అది రక్షణయైయున్నది. వారు ఇక ఎంతమాత్రము ఊరుకొనియుండలేక ఏదో బయటకు రావాల్సిందే అన్నంతగా, వారి గిన్నెలను నింపి పొంగిపొర్లేటట్లు చేసేది అదే ఆత్మయైయున్నది. మరియు మీకు ఆయన తెలియనట్లైతే, అటువంటి మీరు మీ చెయ్యిని పైకెత్తి, "సహోదరుడా బ్రెన్హామ్, నా కొరకు ప్రార్థించండి. ఇప్పుడు నేను ఆయనను తెలుసుకొనగోరుతున్నాను. మరియు నేను ఆయనతో మాట్లాడగోరుతున్నాను, మరియు నేను ఆయనను ఆయన ఆత్మయొక్క సంపూర్ణతలో తెలుసుకొనగోరుతున్నాను. అన్నివేళలా, ఆయన సరిగ్గా నా ప్రక్కనే ఉన్నాడని నేను తెలుసుకొనగోరుతున్నాను. ఆయన ఉన్నాడని నేను నమ్ముతున్నాను. అయితే నేను సమాధాన స్థితిలో ఉండాలని కోరుతున్నాను. మరియు నేను దేవుని కొరకు దాహముగొనుచున్నాను, మరియు ఆకలిగొనుచున్నాను. నేను ఆయనను ఇంకా ఎక్కువగా తెలుసుకొనగోరుచున్నాను" అని చెప్తారా?

202 అయ్యా, దేవుడు నిన్ను దీవించును గాక. మరియు అయ్యా, దేవుడు నిన్ను దీవించును గాక. మరియు సహోదరుడా, నిన్ను కూడా. నిన్ను, అవును, ఆ

వెనుకాల ఉన్న నిన్ను దీవించును గాక. దిగువున ఇక్కడ, అమ్మా. అవును, అమ్మా. నిన్ను దీవించును గాక. మేము మీ చేతులను చూస్తున్నాము, మరియు దేవుడు వాటిని చూస్తాడు. యవ్వనస్తుడా, దేవుడు నిన్ను దీవించును గాక. దేవుడు నిన్ను దీవించును గాక. మరియు అమ్మా, నిన్ను దీవించును గాక. ఆమేన్. దేవుడు నిన్ను దీవించును గాక. సహోదరి, నిన్ను దీవించును గాక. ఇప్పుడు ఈ నిశబ్దమైన క్షణములో, ఇంకెవరైనా ఉన్నారా. ఆ వెనుకాల, యవ్వనస్తుడా, దేవుడు నిన్ను దీవించును గాక.

203 దాని గురించి ఆలోచించండి. దాని గురించి ఆలోచించండి, బండనుండి ప్రవహించే నీటియొక్క నిత్యమైన-సన్నిధి, అదే ఆత్మ; మరి ఆయన మన తీర్పును తీసుకున్నప్పుడు, ఆయనకు తీర్పుతీర్చబడిన ఆ దినమున ఆయన కేకవేశాడు. మరియు దేవునియొక్క ఉగ్రత దండము ఆయనపై కొట్టబడినది, మరియు నీ పాపములు ఆ దండములో చుట్టబడి, ఆయనను కొట్టినవి, మరియు ఆయన రక్తము మరియు నీరు ఆయననుండి బయటికి చిమ్మాయి. "తండ్రి, నా ఆత్మను నీ చేతులకు అప్పజెప్పుచున్నాను," అని ఆయన అన్నాడు. మరియు పెంతెకొస్తు దినమున, ప్రయాణము గుండా మనతో కూడా వెళ్ళడానికి అది వచ్చినది. మరియు ఇప్పుడు అది ఎంతో సమీపముగా ఉన్నది.

204 "నేను ఇంటినుండి దూరముగా వెళ్ళిపోయాను, ప్రభువా, నేను ఇంటికి వస్తున్నాను," అని మీరు చెప్పగోరుతారా? మనము దీనిని పాడుతుండగా, మీరు బలిపీఠము వద్దకు నడిచివచ్చి మరియు క్రీస్తుకు, మీ ఆత్మను, మరలా ప్రతిష్ఠించుకోగోరుతున్నారా? ఆమేన్.

నేను దేవుని నుండి దూరంగా వెళ్ళిపోయాను, (మార్గములో
 నుండి వెళ్ళిపోయాను.)
ఇప్పుడు నేను ఇంటికి వస్తున్నాను;
ఆ మార్గములో (అవిశ్వాసపు మార్గములో, మీరు చూడండి.)
 నేను ఎంతోకాలం ప్రయాణించాను,
ప్రభువా, నేను ఇంటికి వస్తున్నాను.

ఇంటికి వస్తున్నాను, ఇంటికి వస్తున్నాను,
ఇకమీదట ఎన్నడూ ఎటూ తిరుగను;
నీ ప్రేమ హస్తాలను తెరువుము,
ఇప్పుడు, ప్రభువా, నేను ఇంటికి వస్తున్నాను.

205 [సహోదరుడు బ్రెన్హామ్ గారు, *ప్రభువా నేను ఇంటికి వస్తున్నాను* అనే పాటను రాగం తీస్తున్నారు—సంపా.]

206 ముగ్గురు చిన్న అబ్బాయిలు, చాలా త్వరగా నడుచుకుంటూ వచ్చారు, వారు కన్నీళ్ళు కారుస్తున్నారు, సరిగ్గా బలిపీఠము ప్రక్కన మోకరిస్తున్నారు. అవును, వారు క్షమించబడ్డారు. వారు తమ కుర్చీలలోనుండి లేవకముందే, వారి చిన్న నిర్ణయాలను తీసుకున్నప్పుడే వారు క్షమించబడ్డారు. ఈ ఉదయం, వారు ఎవరి పక్షమున ఉన్నారో, ప్రజలకు తెలియజేయడానికి మాత్రమే, వారు ముందుకు వచ్చి ఇక్కడ మోకరించారు.

207 దీనిని చేయగోరే పెద్దవారు కొందరు ఇక్కడ ఉంటారని నేను అనుకుంటున్నాను, కేవలం మోకరించి, మరియు ఇట్లు చెప్పగోరేవారు ఉన్నారనుకుంటున్నాను, "ప్రభువా, నేను—నేను మార్గములోనుండి ఎంతో దూరంగా వెళ్ళిపోయాను. నాకెంతో సందేహము ఉండేది, మరియు కొన్నిసార్లు నేను బయటకు వెళ్ళిపోయి మరియు పాపం చేశాను. ఎంతో ఆలస్యమైపోకముందే నేను—నేను తిరిగి రాగోరుతున్నాను. దేవా, నేను—నేను రావడానికి ఇష్టపడుతున్నాను. వచ్చి మోకరించడానికి నేను ఎంతో ఇష్టపడుతున్నాను." ఆమేన్.

208 ఇప్పుడు, ఆర్థర్ బీమ్ యొక్క ముగ్గురు చిన్న అమ్మాయిలు, దాదాపు ఒకే వయస్సుగలవారు, పైన ఇక్కడికి వచ్చి, మోకరించారు.

209 ఇంటివద్ద ఈ మధ్యనే ఒక నూతనమైన చిన్న తమ్ముడిని పొందుకున్న ఒక చిన్న పాప వస్తున్నది. ఈ మధ్యనే ఒక రోజు నేను అలా కూర్చొనియున్నాను; శ్రీమతి. ఉడ్ వచ్చి, ఈ సహోదరి కాన్పు కోసం ఆసుపత్రికి వెళ్తున్నదని నాతో చెప్పింది. "వెళ్ళి ఆ బిడ్డ మగపిల్లవాడని వారితో చెప్పుము," అని పరిశుద్ధాత్మ చెప్పాడు. మరి బిడ్డ పుట్టినప్పుడు, అతడు ఒక మగపిల్లవాడైయున్నాడు.

210 ఈ ఉదయం పిల్లలే వస్తున్నట్లుగా అనిపిస్తున్నది, ఆ చిన్న పిల్లలు సహోదరి ఆర్నాల్డ్ యొక్క చిన్న తరగతి నుండి వస్తున్నారు, తమ జీవితాలని ప్రతిష్ఠించుకుంటున్నారు. నా కుడివైపున బలిపీఠము వద్ద మొత్తం చిన్న పిల్లలే ఉన్నారు.

211 ఇతరులకు, పెద్దవారికి, బలిపీఠమునొద్దకు వచ్చే అవకాశమునివ్వడానికి, మనం ఒక గీతమును పాడితే బాగుంటుంది.

> ఇప్పుడు, ప్రభువా, నేను ఇంటికి వస్తున్నాను.
>
> ఇంటికి వస్తున్నాను.___(___?___)
>
> ఇకమీదట ఎన్నడూ ఎటూ తిరుగను;
> నీ ప్రేమ హస్తాలను తెరువుము,
> ఇప్పుడు, ప్రభువా, నేను ఇంటికి వస్తున్నాను.

212 ఈ చిన్నవారి కొరకు, ప్రార్థన నిమిత్తము, కేవలం ఒక్క క్షణం మనం మన తలలు వంచుదాము.

213 పరలోకపు తండ్రీ, ఒక రేపు అనేది ఉన్నట్లైతే, మరొక పది లేదా పదిహేను సంవత్సరాలవరకు యేసు ఆలస్యము చేస్తే, రానైయున్న ఇతర తరములకు ఈ వర్తమానమును తీసుకొనివెళ్ళే అబ్బాయిలు మరియు అమ్మాయిలు వీరే. ప్రభువా, వారు ఈ బలిపీఠము వద్దకు వచ్చిన ఈ సందర్భం వారికి జీవితాంతం గుర్తుంటుంది అనడంలో, నా మనస్సులో ఎటువంటి సందేహము లేదు. మరియు ప్రభువా, వారు చిన్న ముత్యములైయున్నారు. ఈ ఉదయం వారి చిరుప్రాయపు పసి హృదయాలు ఒప్పించబడినవి. వారు పూర్తి వర్తమానమునైనా వినలేదు; మా ఆర్నాల్డ్ సహోదరి మాట్లాడినదానిని విని, కేవలం ఇందాకే ఆ గది నుండి బయటకు వచ్చారు; ఇక్కడ బలిపీఠము వద్దకు వచ్చి, వారి చిన్న జీవితాలను నీకు అర్పిస్తున్నారు.

214 ఇప్పుడు, తండ్రీ, మాలో పరిశుద్ధాత్మ నివసిస్తాడని నేను ఇప్పుడే చెప్పాను. మరియు ఈ పరిశుద్ధాత్మ, ఈ ఆత్మతో కూడిన విశ్వాసము, సమస్త కార్యములను చేస్తుంది. మరియు సరిగ్గా ఈ ఘడియలోనే, వారు చేసిన ప్రతీ పాపమును నీవు క్షమిస్తావని నేను నమ్ముతున్నాను. మరియు నీవు వారి చిన్న జీవితాలను సరిగ్గా మార్గములోనే ఉంచుతావని, నా హృదయములో ఉన్న విశ్వాసమంతటితో, నేను నిన్ను కోరుతున్నాను. వారు ఆ మార్గములోనుండి ఎన్నడూ తొలగిపోకుండా ఉందురు గాక.

215 ఇది నిజముగా ఒక వింతైన కార్యమైయున్నది. మేము "ఏదో వింతను చూస్తామని," ఈ ఉదయం ఆత్మ చెప్పినది. దేవా, నీవు ఇతరులతో వ్యవహరించడం ఆపివేసినట్లైతే, ఈ చిన్న పిల్లలను తీసుకొనుము. ఈ ఉదయం, బలిపీఠపు పిలుపులో, పెద్దవారు ఒక్కరు కూడా లేరు గానీ, పిల్లలయొక్క ఒక పెద్ద గుంపు ఇక్కడికి రావడమనేది ఎలా జరిగిందో. మరైనను, ఇది పెద్దలకు సైతం, కష్టముగా అర్థమయ్యే ఒక వర్తమానమైయున్నది, అయితే పిల్లలు దానిలోని ఆత్మను పట్టుకున్నారు. తండ్రీ, వారిని బట్టి మేము నీకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నాము. నీ సేవకుడిగా, ఈ కూడికయొక్క విజయ చిహ్నాములుగా, నేను వారిని నీకు అప్పగిస్తున్నాను; ఏలయనగా, వారు జీవించినంతకాలం ఆ నిత్యము-ప్రవహించే జీవజలములు వారితోకూడా ప్రవహిస్తాయని జ్ఞాపకము చేసుకొనుచున్నాము. జరుగుతున్నదానియందు ఇప్పుడు వారు విశ్వాసము కలిగియుందురు గాక, వారిని ఆ కుర్చీలోనుండి లేపి మరియు వారిని ఇక్కడికి పంపించిన ఆ దేవుడు, అదే దేవునియందు వారి జీవిత దినములన్నిటను వారు విశ్వాసము కలిగియుందురు గాక. వారి మరణ దినమున వారి చిన్న ఆత్మలు నీ యొద్దకు తీసుకురాబడును గాక; పునరుత్థాన దినమున తిరిగి వారి శరీరములోనికి తీసుకురాబడును గాక. తండ్రీ, వారు నీవారు. యేసు నామము ద్వారా మేము వారిని నీకు అప్పగిస్తున్నాము.

216 మనము మన తలలు వంచియుండగా. యేసు మీ రక్షకుడని మరియు ఆ వెనుక జనసమూహములో కూర్చొని ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చి, ఈ బలిపీఠం చుట్టూ మోకరించమని మీకు చెప్పినవాడు ఆయనే అని నమ్ముతూ, బలిపీఠం వద్దనున్న ఈ చిన్న పిల్లలందరినీ నేను అడగబోతున్నాను. యేసు మిమ్మల్ని ప్రేమిస్తున్నాడని మరియు మీ పాపములను క్షమిస్తున్నాడని మీరు నమ్ముతున్నారా? మీరందరూ లేచి నిలబడి మరియు వెనుకనున్న జనసమూహము వైపు చూడాలని నేను కోరుతున్నాను. ఇది, యేసు మిమ్మల్ని రక్షిస్తాడని మీరు నమ్ముతున్నట్లు మీరు ఆ విధంగా ప్రజలకు తెలియజేయవచ్చును. ఇప్పుడు మీరు లేచి నిలబడండి, అవును అలాగే, మరియు నేరుగా జనసమూహమువైపు చూడండి. యేసును ప్రేమించే చిన్న అబ్బాయిలు మరియు చిన్న అమ్మాయిలైన మీరందరూ లేచి నిలబడి మరియు అక్కడున్న సంఘమువైపు తిరిగి చూడండి, మీలో ప్రతి ఒక్కరూ అలాగే చేయండి.

217 ఇక్కడ ముందున్న చిన్న అమ్మాయిలు మీ సంగతి ఏమిటి? మీరు నమ్ముతున్నారా? మీరు యేసును ప్రేమిస్తున్నారా? ఇక్కడున్న ఈ చిన్న అమ్మాయిలు, మీరు మీ హృదయమంతటితో యేసును ప్రేమిస్తున్నారా? మీరు ప్రేమిస్తున్నారా? మీరు ఆయనను ప్రేమిస్తున్నారా? ప్రియమైనదానా, నీవు ఆయనను ప్రేమిస్తున్నావా? మీరు యేసును ప్రేమిస్తున్నారని ప్రజలు

తెలుసుకునేటట్లు, ఇక్కడ నిలబడండి. దేవుడు నిన్ను దీవించును గాక.

218 ఇప్పుడు మనం ఈ వైపుకు తిరిగి, ఈ ప్రజల కొరకు ఒక పాట పాడుదాం, తద్వారా వారు..."యేసు నన్ను ప్రేమిస్తున్నాడు! ఇది నాకు తెలుసు, బైబిలు గ్రంథము నాకు అలా చెప్తున్నది." చూశారా? ఇప్పుడు మనము దానిని పాడుచుండగా మన చేతులను పైకెత్తుదాము. మంచిది, మనము దానిని పాడుదాము.

యేసు నన్ను ప్రేమిస్తున్నాడు! ఇది నాకు తెలుసు,
ఏలయనగా బైబిలు నాకు అలా చెప్తున్నది;
చిన్నబిడ్డలు ఆయనకు చెందియున్నారు,
వారు బలహీనులు...

219 ఇప్పుడు మీ చేతులను పైకెత్తండి...?...మనమందరము కలిసి:

అవును, యేసు నన్ను ప్రేమిస్తున్నాడు,
అవును, యేసు నన్ను ప్రేమిస్తున్నాడు,
అవును, యేసు నన్ను ప్రేమిస్తున్నాడు,
బైబిలు నాకు అలా చెప్తున్నది;

220 ఇప్పుడు మీరందరూ నావెంట చెప్పండి: యేసుక్రీస్తు దేవుని కుమారుడని నేను నమ్ముతున్నాను. ఈరోజు, నేను ఆయనను నా వ్యక్తిగత రక్షకునిగా అంగీకరిస్తున్నాను. ఈరోజు నుండి, ఇది మొదలుకొని, నేను ఆయనను ప్రేమిస్తూ మరియు ఆయనను సేవిస్తాను. ఆమేన్.

221 [సహోదరుడు బెన్ బయాంట్ ఇట్లు చెప్తున్నాడు, "బ్రెన్హామ్ సహోదరుడా, ఈ సమయంలో నా హృదయములో నలుగురు పిల్లలు ఉన్నారు. దయచేసి నీవు వారి కొరకు ప్రార్థన చేస్తావా?"—సంపా.] సహోదరుడా బెన్, నిశ్చయముగా ప్రార్థన చేస్తాను.

222 పరలోకపు తండ్రీ, ఈ మనిషి, ఆ ఇతర చిన్న పిల్లలు క్రీస్తునొద్దకు రావడాన్ని చూస్తుండగా, ఒక తండ్రిగా, తన స్వంత చిన్న పిల్లల కొరకు, అతడు మొరపెడుతున్నాడు. మరియు ఈ చిన్న పిల్లలను బలిపీఠమునొద్దకు నడిపించిన ఆ ఆత్మ, ప్రభువా, అదే ఆత్మ తన పిల్లల్ని రక్షించును గాక. దానిని అనుగ్రహించుము. తండ్రీ, యేసుక్రీస్తు నామములో, వారిని మేము నీకు అప్పగిస్తున్నాము.

223 ఇప్పుడు చిన్నపిల్లలైన మీరు మీ కుర్చీ వద్దకు తిరిగి వెళ్తుండగా, ఆ వరుసలో ఉన్న ప్రతీ ఒక్కరూ ఈ చిన్న పిల్లలతో కరచాలనము చేయాలని, లేదా వారు వెళ్తున్నప్పుడు ప్రశంసగా వారి భుజం తట్టాలని నేను కోరుతున్నాను. మీరందరూ ఈ దారిగుండా, మీ కుర్చీల వద్దకు వెళ్ళండి. మరియు అక్కడున్న ప్రతీ ఒక్కరు ఈ పిల్లలను ప్రశంసగా తట్టండి. మరియు మా హృదయమంతటితో మేము మిమ్మల్ని ప్రేమిస్తున్నాము. మిగతావారమంతా క్రీస్తు శరీరములో ఎంతగా అవయవములైయున్నామో, దానిలో మీరు కూడా అంతే ఖచ్చితంగా అవయవములైయున్నారు.

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
అందమైన, అందమైన సీయోను;
మనము సీయోనుకు సాగిపోతున్నాము,

దేవునియొక్క ఆ అందమైన పట్టణము.
ప్రభువు ప్రేమించేవారలారా, రండీ,
మరియు మన ఆనందాలను తెలియజేయబడనీయండి,
మధురమైన ఏకమనస్సుతో పాటలో చేరండి,
మధురమైన ఏకమనస్సుతో పాటలో చేరండి,
మరియు ఆ విధంగా సింహాసనమును చుటుముట్టండి,
మరియు ఆ విధంగా చుటుముట్టండి- - -

చాలా చక్కగా పాడుతున్నారు! ఇప్పుడు మనము మన చేతులను పైకెత్తుద్దాము.

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
అందమైన, అందమైన సీయోను;
మనము సీయోనుకు సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణము.

ఇప్పుడు మనం పాడుతుండగా ఒకరితోనొకరము కరచాలనము చేద్దాము.

మనము సీయోనుకు సాగిపోతున్నాము,
అందమైన, అందమైన సీయోను;
మనము సీయోనుకు సాగిపోతున్నాము,
దేవునియొక్క ఆ అందమైన పట్టణము.

224 ఇప్పుడు మనము మన తలలు వంచుకొని నిలబడియుందాము, మనము- - - సహోదరుడా టెడ్డీ దానిని వాయించును, కేవలం ఒక- - -

225 నేను ఇక్కడ కొన్ని విన్నపములను, చేతిరుమాళ్ళను మరియు మొదలగువాటిని కలిగియున్నాను. అవి విదేశాలనుండి వచ్చియుండవచ్చును. ఇంగ్లాండులో ఉన్న ఒక చిన్న బిడ్డకు చెందిన, ఆ మాత్రం పొడవు ఉన్న చిన్న బూట్లను పంపారని బిల్లీ నాతో చెప్తున్నాడు, ఆ చిన్న బిడ్డ పూర్తిగా అంగవైకల్యముతో ఉన్నది. మరి కావున మనము దాని గురించి కూడా, ప్రార్థించనైయున్నాము.

226 మరియు కావున- - -[సహోదరుడు బెన్ బ్రాయంట్ ఇట్లు చెప్తున్నాడు, "బ్రెన్హామ్ సహోదరుడా, మధ్యలో మాట్లాడుతున్నందుకు దయచేసి నన్ను మన్నించండి, కానీ నిన్న రాత్రి మా కారును, కుడివైపు ఫెండర్ భాగమును ఢీ కొట్టినది ఎవరో తెలిసేలా, అది బయలుపరచబడేలా ప్రార్థించండి. ప్రభువు దానిని బయలుపరచాలని ప్రార్థించండి."—సంపా.] ఆమేన్, సహోదరుడా బెన్, నేను నిశ్చయముగా దానిని చేస్తాను. [సహోదరుడు బ్రెన్హామ్ గారు మనము సీయోనుకు సాగిపోతున్నాము అనే గీతమును రాగం తీస్తున్నారు.]

227 ప్రభువా, మేము సాగిపోతుండగా, ఆ కొట్టబడిన బండ సరిగ్గా మాతోనే ఉన్నదని, ఆ బండనుండి ప్రవహించే నీటియొక్క నిత్యమైన-సన్నిధి సంఘముతో కూడా వెళ్తున్నదని మాకు తెలుసు. ఓ నిత్యుడవగు దేవా, మాతోనున్న ఈ దేవునియందు విశ్వాసమును, ఈ ఉదయం, మాకు విడుదల చేయము. దానిని ఇచ్చుటకు నీవు మమ్మల్ని నమ్మగలిగేంతగా, మేము నీ దృష్టిలో దయ పొందగలిగితే, నీవు దానిని చేస్తావని నేను ఎరిగియున్నాను. నీవు

దానిని మాకు అధికముగా ఇచ్చినట్లైతే, ప్రభువా, మేము దానిని తప్పుగా ఉపయోగించవచ్చునేమో. కానీ మేము నీ దృష్టిలో కృపను పొందుకోగలిగితే, దానిని జరుగనిమ్ము.

228 తన కారును ఎవరో ఢీ కొట్టారని మా సహోదరుడు చెప్పాడు. ఓ దేవా, వాటిని బాగుచేపించుకోడానికి అతని దగ్గర డబ్బులేదని మాకు తెలుసు. దీనిని చేసిన ఆ వ్యక్తికి నీవు అపరాధ భావమును కలుగజేస్తావని, లేదా అటువంటిదేదైనా చేస్తావని నేను ప్రార్థిస్తున్నాను, తద్వారా అతడు బహుశా దానిని చేసినందుకు పశ్చాత్తాపపడి, వచ్చి, "సహోదరుడా, నేనే దానిని చేశాను, నేను నీ కారును బాగుచేపిస్తాను," అని చెప్పును గాక. బెన్ సహోదరునికి మరియు అతని ప్రియమైనవారికి సహాయము చేయుము.

229 ఇక్కడ నా చేతిలో చేతిరుమాళ్ళు మరియు విన్నపములు ఉన్నాయి, నేను ఆ దేవునిలో విశ్వాసము కలిగియున్నాను. మోషే ఆ దేవునిలో విశ్వాసము కలిగియున్నాడు, మరియు అతడు సముద్రమును దాటాడు. దానియేలు ఆ దేవునిలో విశ్వాసము కలిగియున్నాడు, మరియు సింహపు బోనులోనుండి బయటకు తీయబడ్డాడు. షద్రకు, మేషాకు, అబేద్నెగో ఆయనలో విశ్వాసము కలిగియున్నారు, మరియు అగ్నిని ఆరిపోజేశారు.

230 పౌలు ఆయనయందు విశ్వాసము కలిగియున్నాడు, మరియు ఒక రోజు కూడికలు చాలా కష్టతరంగా మారినప్పుడు మరియు పౌలు అందరి దగ్గరకు వెళ్ళలేకయున్నప్పుడు, అతడు కేవలం ఒక చేతిరుమాలును తీసుకున్నాడు, అతడు, "దేవుడు నాతో ఉన్నాడని నేను నమ్ముతున్నాను," అని అన్నాడు. అతడు చేతిరుమాళ్ళ మీద మరియు నడికట్ల మీద తన చేతులనుంచాడు, మరియు ప్రజలలోనుండి దురాత్మలు వెళ్ళిపోయినవి, మరియు అనారోగ్యము మరియు వ్యాధులు వారిని విడిచిపోయినవి. దేవా, అదే దేవునిలో నేను విశ్వాసము కలిగియున్నాను. దురాత్మలు వదిలిపోవును గాక. అనారోగ్యము, వ్యాధులు, మరియు బాధలు, ప్రభువా, అవి విడిచిపోవును గాక.

231 నీవు ఆ దిగువున, ఆ నది వద్ద అగ్నిస్తంభములో నాతో మాట్లాడిన అదే దేవుడవైయున్నావు. నీవు, నాతోపాటు ఉన్న నీ ఫోటోను తీపించి ఆ గోడ మీద వ్రేలాడదీయబడేలా చేసిన అదే దేవుడవైయున్నావు. ప్రభువా, నీవు మాతో ఉన్నావు. నీవు ఎల్లప్పుడూ-ఉన్నావు, అదే అగ్నిస్తంభము. మరియు మేము ఆత్మలో ఐక్యమవ్వగా, ప్రతి రోజు ఆ బండనుండి ప్రవహించిన నీరును త్రాగి ఆనందించాము. అలాగైతే, నీవు ఇక్కడ ఉన్నావు. ప్రభువా, నీపై మాకు నమ్మకమున్నది. నీయందు మాకు విశ్వాసమున్నది. నీవు మమ్మల్ని అభిషేకించి మాకు సహాయము చేస్తావని మేము నమ్ముతున్నాము. ప్రభువా, మా మహిమ కొరకు కాదు; అలాగేయైతే, మోషే తప్పు చేసినప్పటిలాగానే, మేము ఉంటాము. ప్రభువా, నీకు సహాయము చేయడానికి మేము ఏదైనా చేయగోరుతున్నాము. మేము దానిని చేయగలిగితే, నీకు సహాయము చేయాలన్నదే, మా హృదయముయొక్క ఉద్దేశ్యమైయున్నది. తండ్రీ, మేము ఏమి చేయాలని నీవు కోరుతున్నావో, దానిని మాకు చూపించుము.

232 మరియు ఇప్పుడు, ఒక విశ్వాసపు క్రియ ద్వారా, ఈ చేతిరుమాళ్ళు, మరియు ఈ విన్నపములు సూచిస్తున్న వ్యాధులను నేను ఖండిస్తున్నాను. అవి ప్రజలను

విడిచివెళ్తాయి. ప్రభువా, నీవు దానిని చేస్తావని నాకు తెలుసు. నీవు దానిని చేస్తావని, నా హృదయములో, నేను దానిని నమ్ముతున్నాను. ఈ ఉదయం మా మధ్యనున్న ప్రతీ అనారోగ్యమును స్వస్థపరచుము.

233 నీటి కొరకు, బండ వద్దకు రాగోరుతున్నామని, తమ చేతులను పైకెత్తినవారిని రక్షించుము. దేవా, ఈ రోజు వారు ఎంతగానో దప్పిగొనెదరు గాక, ఇతరులలో క్రీస్తు కొరకు దాహము పుట్టించేంతగా, వారి చుట్టూ వారి జీవితము ఉప్పుసారము కలిగియుండును గాక. దానిని అనుగ్రహించుము.

234 తండ్రీ, ఈ రాత్రి మాతో ఉండుము. ఓ దేవా, ఈ విన్నపముల ద్వారా, ప్రజల హృదయాలలో ఏమున్నదో, నన్ను తెలుసుకోనిమ్ము. వారి హృదయాలలో ఏమీ లేనట్లైతే, అప్పుడు, ప్రభువా, వారి హృదయములకు బోధించడానికి నీవు నాకు దేనినైనా ఇవ్వుము.

235 మా నెవిల్ సహోదరుణ్ణి, అతని భార్యను, అతని కుటుంబమును దీవించుము; మా చిన్న సంఘమును, మా ధర్మకర్తలను, మా సంఘపెద్దలను, మా సభ్యులను దీవించుము. మరియు ప్రతిచోటనున్న నీ శరీరముతో, తండ్రీ, మాతో ఉండుము. యేసుక్రీస్తు నామములో, మేము దీనిని నీ చేతులకు అప్పజెప్తున్నాము.

> ...సీయోను;
> మనము సీయోనుకు సాగిపోతున్నాము,
> దేవునియొక్క ఆ అందమైన పట్టణము.

ఇప్పుడు మనము దానిని, నిజంగా, ఎంతో యధార్థముగా ఇప్పుడు ఆయనకు పాడుదాము. చూశారా?

> ప్రభువును ప్రేమించేవారలారా, రండీ,
> మరియు మన ఆనందాలను తెలియజేయబడనీయండి,
> మధురమైన ఏకమనస్సుతో పాటలో చేరండి,
> మధురమైన ఏకమనస్సుతో పాటలో చేరండి,
> మరియు ఆ విధంగా సింహాసనమును చుటుముట్టండి,
> మరియు ఆ విధంగా సింహాసనమును చుటుముట్టండి.

ఇప్పుడు మన హృదయములు వంచియుండగా పాడుదాము.

> మనము సీయోనుకు సాగిపోతున్నాము,
> అందమైన, అందమైన సీయోను;
> మనము సీయోనుకు సాగిపోతున్నాము,
> దేవునియొక్క ఆ అందమైన పట్టణము.

61-0723M బండ నుండి నిత్యము-ప్రవహించే నీరు
బ్రాన్‌హాం టెబర్నకల్
జఫర్‌సన్‌విల్, ఇండియానా అమెరికా

TELUGU

©2026 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org